RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

17 వ వసంతంలోకి దిగ్విజయంగా

అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను..

తెలంగాణ వ్యాప్తంగా వెలువడుతున్న "తెలంగాణపత్రిక" కు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలకు అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను. ఎలాంటి టార్గెట్స్ ఉండవు.ఆసక్తిగల వారి నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాం... వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 8106910774

కరీంనగర్ | సంపుటి : 16 | సంచిక : 310 | ఎడిటర్ : బి. వెంకటేశం | శుక్రవారం, ఫిబ్రవరి, 14, 2025 | పేజీలు : 12 | వెల : రూ. 5 /-

## పార్లమెంట్ ముందుకు

### నిరసనల మధ్యే ప్రవేశ పెట్టిన నిర్మలా సీతారామన్

### విపక్షాల వాకౌట్...లోక్‌సభ మార్చి 10కి వాయిదా

# కొత్త ఐటి చట్టం...



న్యూఢిల్లీ,ఫిబ్రవరి13 : ప్రస్తుతం అమలులో ఉన్న దశాబ్దాల నాటి ఆదాయపు పన్ను చట్టం స్థానంలో కేంద్రం కొత్త చట్టాన్ని తీసుకురానుంది. దీనిలో భాగంగా ఆదాయపు పన్ను (ఐటీ) నూతన బిల్లు పార్లమెంటు ముందుకు వచ్చింది. విపక్షాల నిరసనల మధ్యే కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఈ బిల్లును లోక్‌సభలో ప్రవేశపెట్టారు. బడ్జెట్‌లో ప్రకటించిన మేరకు బిల్లును తీసుకుని వచ్చారు. అయితే విపక్షాలు సభ నుంచి వాకౌట్ చేశాయి. బిల్లుకు నిరసనగా వాకౌట్ చేయడం గమనార్హం. అనంతరం కాసేపటికే లోక్‌సభ మార్చి 10కి వాయిదా పడింది. 1961లో రూపొందించిన ఆదాయపు పన్ను చట్టానికి, ఎన్నో సవరణలు జరిగాయి. దీంతో సంక్లిష్టంగా తయారైంది. పన్ను చెల్లింపుదార్లకు వ్యయాలూ పెరిగాయి. దీంతో ఈ చట్టాన్ని సమీక్షించి, సరళతరం చేస్తామని 2024 జులై బడ్జెట్‌లో ప్రభుత్వం పేర్కొంది. ఆ మేరకు ఇప్పుడు బిల్లును రూపొందించారు. ఈ చట్టాన్ని సమీక్షించడానికి కేంద్ర ప్రత్యక్ష పన్నుల మండలి ఒక అంతర్గత కమిటీని ఏర్పాటు చేసింది. చట్ట సమీక్షకు 22 ప్రత్యేక సబ్ కమిటీలనూ ఏర్పాటు చేశారు. మొత్తం మీద కొత్త చట్టం సమీక్ష నిమిత్తం 6500 సలహాలను ఆదాయ పన్ను విభాగం అందుకుంది.



## వాషింగ్టన్ కు చేరుకున్న

# ప్రధాని మోదీ...

వాషింగ్టన్: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అమెరికాలో రెండు రోజుల పర్యటన కోసం వాషింగ్టన్‌కు చేరుకున్నారు. అమెరికాలోని భారత రాయబారి వినయ్ మోహన్ క్వాత్రా, ఇతర అధికారులు ప్రధాని మోదీని విమానా శ్రయంలో స్వాగతించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రెండు రోజుల పర్యటన కోసం గురువారం అమెరికాకు చేరుకున్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆహ్వానం మేరకు ఆయన అమెరికా పర్యటన చేపట్టారు. ఈ క్రమంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఎక్స్ లో పోస్ట్ చేశారు.



## సాంకేతికరంగంలో...

# సత్తాచాటాలి

- హైదరాబాద్‌లో మైక్రోసాఫ్ట్ నూతన క్యాంపస్‌ను ప్రారంభించిన సీఎం రేవంత్
- మైక్రోసాఫ్ట్ ఫెసిలిటీని ప్రారంభించడం గర్వంగా ఉంది
- మైక్రోసాఫ్ట్ విస్తరణతో యువతకు మరిన్ని అవకాశాలు : సీఎం రేవంత్ రెడ్డి

(తెలంగాణ పత్రిక బ్యూరో) హైదరాబాద్ ఫిబ్రవరి13: హైదరాబాద్‌జర్నీలో మైక్రోసాఫ్ట్ నూతన క్యాంపస్ ప్రారంభం మరో మైలురాయి అని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.మైక్రోసాఫ్ట్, హైదరాబాద్ మధ్యసు దీర్ఘ భాగస్వామ్యం ఉందన్నారు. మైక్రోసాఫ్ట్ విస్తరణ తో యువతకు మరిన్ని ఉద్యోగాలు లభించనున్నాయ న్నారు. భవిష్యత్ అంతా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌దే అని,మైక్రోసాఫ్ట్ కృషితో 500 పాఠశాలల్లో కృత్రిమ మేధ (ఏఐ) బోధన ప్రవేశపెడతాం అని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. తెలంగాణపై నమ్మకం ఉంచిన మైక్రోసాఫ్ట్ లీడర్‌షిప్ టీమ్‌కు సీఎం రేవంత్ ధన్యవాదాలు తెలిపారు.మైక్రోసాఫ్ట్ నూతన భవనం ప్రారంభోత్సవంలో సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మైక్రోసాఫ్ట్‌నూతన భవనం ప్రారంభోత్సవంలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ,హైదరాబాద్‌లోమరోకొత్త మైక్రోసాఫ్ట్ ఫెసిలిటీని ప్రారంభించుకోవడం మనందరికీ గర్వకారణం.హైదరాబాద్ జర్నీలో ఇదొక మైలురాయి. మైక్రోసాఫ్ట్, హైదరాబాద్ మధ్య సుదీర్ఘ భాగస్వామ్యం ఉంది.మైక్రోసాఫ్ట్ ఇండియా ఇటీవలే 25 ఏళ్లు పూర్తి చేసుకుంది. మీరు హైదరాబాద్ నుంచిగ్లోబల్ ఇన్నోవేష న్, ఇంపాక్ట్ క్రియేట్ చేశారు. మైక్రోసాఫ్ట్ విస్తరణ తో యువతకు మరిన్ని ఉద్యోగాలు లభించనున్నాయి. ఇది యువతకు మరింత సాధికారత కల్పిస్తుందని చెప్పడానికి నేను సంతోషిస్తున్నాను' అని అన్నారు.




## తెలంగాణ కాంగ్రెస్‌లో షేకప్

# తెరపై డైనమిక్ లీడర్!



(తెలంగాణ పత్రిక బ్యూరో) ఫిబ్రవరి13: తెలంగాణలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీలో భారీ మార్పులు చేర్పులుచోటు చేసుకుంటోన్నాయా?కొత్త నియామకాలు తెర మీదికి రాబోతోన్నాయా?ఇవి-ఢిల్లీ స్థాయిలో ఉండబోతోన్నాయా?అనే ప్రశ్నలకు అవుననే సమాధాన మే వినిపిస్తోంది. ఈ మార్పులు,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జ్ స్థాయిలో ఉంటాయనీ తెలుస్తోంది.

ప్రస్తుతం అఖిల భారత కాంగ్రెస్ కమిటీకి తెలంగాణ రాష్ట్ర అదనపు వ్యవహారాల ఇన్‌ఛార్జిగా దీపా దాస్ మున్షీ పనిచేస్తోన్నారు. 2023 డిసెంబర్‌లో అప్పటి ఇన్‌ఛార్జ్ మాణిక్‌రావ్ థాక్రే నుంచి బాధ్యతలను స్వీకరించారు. ఇవి,ఆమెకు అదనపు బాధ్యతలు. కేరళతో పాటు లక్షద్వీప్ టెరిటోరియల్ కాంగ్రెస్ కమిటీకి ఆమె పూర్తిస్థాయి ఇన్‌ఛార్జిగా ఉంటున్నారు. ఇప్పుడు ఆమెను ఈ అదనపు బాధ్యతల నుంచి తప్పించాలని ఏఐసీసీ నిర్ణయించినట్లు తెలుస్తోంది. దీపాదాస్ మున్షి స్థానంలో రాజస్థాన్‌కు చెందిన యువ నేత సచిన్ పైలెట్‌ను పార్టీ తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జిగా నియమించే అవకాశం ఉన్నట్లు చెబుతున్నారు.దీనిపై త్వరలోనే అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉందని అంటు న్నారు. ఇటీవలే సచిన్ పైలెట్ తెలంగాణ పర్యటనకు వచ్చిన విషయం తెలిసిందే, శంషాబాద్ ఎయిర్ పోర్టుకు చేరుకున్న ఆయనకు కాంగ్రెస్ శ్రేణులు గజమాలతో స్వాగతం పలికారు.బాజా భజంత్రీలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన నేరుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాసానికి వెళ్లారు. మర్యాదపూరకంగా రేవంత్ రెడ్డిని కలిశారు.ఈ సందర్భంగా శాలువా కప్పి సత్కరించారు రేవంత్ రెడ్డి,సచిన్ పైలెట్ తెలంగాణ పర్యటన పూర్తిగా ప్రైవేట్ కార్యక్రమం.అబ్దుల్లాపూర్ మెట్‌లో శ్రీదేవ్ నారాయణ్ ఆలయంలో మూల విరాట్టు ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొనడానికి వచ్చారు. అందులో పాల్గొన్న అనంతరం మళ్లీ ఢిల్లీకి బయలుదేరి వెళ్లిపోయారు.ఈ పర్యటన అనంతరం సచిన్ పైలెట్‌కు రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌ఛార్జిగా నియమిస్తారనే ప్రచారం మొదలైంది.




## పిల్లల్ని వీడని...

# ఫీజుల పీడ..!?

- డీఈవో చెబితే ఫీజు చెల్లింపు కోసం వెసులుబాటా..!
- డీఈవో కు ప్రైవేట్ పాఠశాలలకు ఉన్న అంతర్గత ఒప్పందాలేంటీ..?
- సిద్దిపేటలో ఫీజు కోసం 4వ తరగతి విద్యార్థిని బయట నిలబెట్టడం ఏంటీ.?

12లో..

## కక్షపూరితంగా వ్యవహరిస్తున్న..

# కాంగ్రెస్ సర్కార్

## పింక్ బుక్ మెయింటైన్ చేస్తున్నాం..

# ఇంతకింత చెల్లిస్తాం: కవిత

హైదరాబాద్, ఫిబ్రవరి,13,తెలంగాణ పత్రిక : కాంగ్రెస్ ప్రభుత్వం)పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. గురువారం ఆమె మీడియాతో మాట్లాడుతూ.. బీఆర్ఎస్ కార్యకర్తలపై అక్రమ కేసుల గురించి తీవ్రంగా స్పందించారు. తాము కూడా పింక్ బుక్‌లో అన్నీ రాసుకుంటున్నామని.. అధికారంలోకి వచ్చాక ఎవరినీ వదలిపెట్టబోమని హెచ్చరించారు. లెక్కలు ఎలా రాయాలో మాకూ తెలుసు... మీలెక్కలు తీస్తామని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. రైతు డిక్లరేషన్‌పై ప్రజలు నిలదీస్తారనే భయంతోనే రాహుల్ గాంధీ వరంగల్‌కు రాకుండా పారిపోయా రని విమర్శించారు. సామాజిక మాధ్యమాల్లో చిన్న విమర్శ చేసినా సీఎం రేవంత్ భయపడుతున్నారని ఎద్దేవా చేశారు.పోస్టు చేసిన మరుసటి నాడే ఇంటికి పోలీసులు వచ్చివేధిస్తున్నారని అన్నారు. దేశవ్యాప్తంగా రాజ్యాంగాన్ని పట్టుకొని రాహుల్ గాంధీ తిరుగుతారు... కానీ తెలంగాణ రేవంత్ రెడ్డిమాత్రం రాజ్యాంగాన్ని ఖూనీ చేస్తారని ఆరోపించారు.





## బతుకు వేటలో..

# చిద్రమై..

## గల్ఫ్ ఏజెంట్ "మోసం"తో

# ఆశలు ఆవిరై...

- ఆదుకోవాలని గల్ఫ్ బాధితుడీ వేడుకోలు.
- రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండలంలో కంటతడి పెట్టిస్తున్న బాధితుడు..

12లో..

## బూరుగుపల్లి పైలెట్ గ్రామంలో లబ్ధిదారులుగా అనర్హులు

# అర్హులకు మొండి చేయి చూపిన అధికారులు



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి 13 రాజపేట మండలంలో బూరుగుపల్లి గ్రామాన్ని పైలట్ గ్రామముగా ఎంపిక చేసి గత నెల 26వ తేదీన నాలుగు పథకాల లబ్ధిదారుల ఎంపిక చేశారు.రైతు భరోసా 387,ఆత్మీయ భరోసా 17,రేషన్ కార్డులు 67,ఇందిరమ్మ ఇల్లు 47 మందికి ఎంపిక చేసి నియామక పత్రాలు అందజేశారు.కాగా కొందరు రైతులు తమను ఎంపిక చేయలేదన్నారు. ఆత్మీయ భరోసా విషయంలో కూడా అదే జరిగింది.రేషన్ కార్డులు కూడా అర్హులైన కొందరికి మంజూరు కాలేదన్నారు. ఇందిరమ్మ ఇల్లు తమను ఎంపిక చేయలేదని కొందరు తెలుపగా నాలుగు పథకాలపై మంజూరి కాని వారు దరఖాస్తులు చేసుకున్నారు. అంతేకాకుండా నాలుగు పథకాల లబ్ధిదారుల ఎంపికలో అనర్హులు ఉన్నారని విమర్శలు రావడంతో నాలుగు పథకాలలో లబ్ధిదారులలో ప్రక్షాళన మొదలుపెట్టారు.లబ్ధిదారులకు ధృవీకరణ పత్రాలు అందజేసే సమయంలో కూడా ప్రజల నుండి విమర్శలు రావడంతో కొందరికి ధ్రువీకరణ పత్రాలు కూడా ఇవ్వలేదు.ఇప్పటివరకు కొత్త రేషన్ కార్డులకు బియ్యం పంపిణీ జరగలేదు.రైతు భరోసా కోసం పలువురు రైతులు దరఖాస్తులు చేసుకున్నారు. ఆత్మీయ భరోసా విషయంలో కూడా అక్రమాలు చోటు చేసుకున్నాయని ప్రజలు తెలియజేశారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరి కోసం ధనవంతులు, బిల్డింగులు ఉన్నవారు గుడిసెల వద్ద ఫోటోలు దిగి దరఖాస్తు చేసుకొని పథకాన్ని మంజూరు చేసుకున్నారు. ఇలా నాలుగు పథకాలలో నిజమైన వారికి ప్రభుత్వ పథకాలు మంజూరి కాక అధికారుల నిర్లక్ష్యం వల్ల మొండి చేయి చూపినట్లయింది.బూరుగుపల్లి గ్రామంలో నాలుగు పథకాల విషయంలో పూర్తిస్థాయిలో ప్రత్యేక అధికారితో విచారణ జరిపితే అనేక పొరపాట్లు బయటపడతాయి. అర్హులకు పథకాలు దక్కుతాయి. లేకపోతే మండలంలో ఇతర గ్రామాలలో కూడా అనార్హులకు పథకాలు దక్కి అర్హులకు నష్టం జరుగుతుందని భయపడుతున్నారు.

## పారదర్శకంగా ఎన్నికలను

# నిర్వహణ బాధ్యతలను నిర్వర్తించాలి

### - డీపీఓ, నోడల్ అధికారి శేషాద్రి-రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులకు శిక్షణ




సిరిసిల్ల, ఫిబ్రవరి 13,(తెలంగాణ పత్రిక): గ్రామ పంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల నిర్వహణ బాధ్యతలను పారదర్శకంగా నిర్వర్తించాలని డీపీఓ, నోడల్ అధికారి శేషాద్రి సూచించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులు, ఎంపీడీవోలు, ఎంపీలకు పంచాయతీ ఎన్నికల నిర్వహణపై గురువారం శిక్షణ తరగతులు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డీపీఓ, నోడల్ అధికారి శేషాద్రి మాట్లాడారు.ఎన్నికల నియమ, నిబంధనల గురించి స్పష్టమైన అవగాహన ఉన్నప్పుడే పొరపాట్లకు ఆస్కారం ఉండదని స్పష్టం చేశారు. ఎన్నికల సంఘం ద్వారా అందించిన హ్యాండ్ బుక్ (కర దీపిక) ను చదువుకునిహొ సజావుగా ఎన్నికలు జరిగేలా కృషి చేయాలని ఆదేశించారు.ఏహొ సందేహాలు ఉన్నా, అధికారులను అడిగి నివృత్తి చేసుకోవాలన్నారు. నామినేషన్ల స్వీకరణ ప్రక్రియకు అనువుగా ఉండే గ్రామపంచాయతీ కార్యాలయాన్ని ముందుగానే ఎంపిక చేసుకుని, నామినేషన్ల స్వీకరణ, స్క్రూటినీ, ఉపసంహరణ ప్రక్రియలను ఈసీ మార్గదర్శకాలకు అనుగుణంగా రిటర్నింగ్ అధికారులు తమ స్వీయ పర్యవేక్షణలో నిర్వహించాలని సూచించారు. సమయ పాలనను పక్కాగా పాటిస్తూ, నామినేషన్ల స్వీకరణ కేంద్రం గదిలో తప్పనిసరిగా గోడ గడియారం అందుబాటులో ఉండేలా చూసుకోవాలన్నారు. అభ్యర్థులు ఎన్ని సెట్ల నామినేషన్లు సమర్పిస్తే, అన్ని నామపత్రాలను తప్పనిసరిగా పరిశీలించాలని, వాటిలో ఎన్ని ఆమోదించబడ్డాయి, ఎన్ని తిరస్కరణకు గురయ్యాయి, అందుకు గల కారణాలు ఏమిటీ అనే అంశాలను వెల్లడించాల్సి ఉంటుందన్నారు. ఎలాంటి ఆక్షేపణలు తావులేకుండా పూర్తి పారదర్శకంగా ఎన్నికలను నిర్వహణ బాధ్యతలను నిర్వర్తించాలని పేర్కొన్నారు. ఆర్ఓ లు 194, మంది ఏ ఆర్ఓలు 75 మంది , ఎంపీడీవోలు, ఎంపీఓలు శిక్షణకు హాజరయ్యారు. గ్రామపంచాయతీ ఎన్నికల కోసం జిల్లాలో మొత్తం 2268 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయనున్నారు. శిక్షణ తరగతుల్లో డీఎల్ పీఓ నరేష్, మాస్టర్ ట్రెయినర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలి..

### చర్ల కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను పరిశీలించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



కొత్తగూడెం టౌన్ ఫిబ్రవరి 13 ( తెలంగాణ పత్రిక)ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తూ, ప్రభుత్వ ఆస్పత్రులపై నమ్మకాన్ని పెంపొందించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. గురువారం చర్ల కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పరిశీలించారు. ఈ పరిశీలనలో భాగంగా కలెక్టర్ ఆసుపత్రిలో మందులు అందించే గది, రక్త పరీక్ష కేంద్రం, ఇన్ పేషెంట్ వార్డ్, గర్భిణీ స్త్రీల వార్డ్, స్టోర్ రూమ్ ను పరిశీలించారు. ఇన్ పేషెంట్ వార్డ్ లో ఉన్న రోగులతో మాట్లాడి వారికి అందుతున్న వైద్య సదుపాయాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో చేపడుతున్న డయాలసిస్ సెంటర్ పనులను ఎంతవరకు వచ్చిందని ఆరా తీశారు. 5 డయాలసిస్ యూనిట్ల ఏర్పాటు పనులను పురోగతిని అధికారులను అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్యులు మరియు సిబ్బంది 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉండాలని, ప్రజలకు మెరుగైన వైద్య సహాయం అందించాలని అధికారులను ఆదేశించారు. కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో త్రీఫేస్ విద్యుత్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని టీ ఎస్ ఎం ఐ డి సి డిఈ ను ఆదేశించారు. కలెక్టర్ స్థానికులతో మాట్లాడారు వారు గిరిజనులు అధికంగా నివసించే ఈ ప్రాంతంలో డయాలసిస్ సేవలను ప్రారంభించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. సందర్భంగా స్థానికులు కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో దంత వైద్యులు ఉన్నప్పటికీ మెరుగైన వైద్యం అందించడానికి తగిన పరికరాలు లేవని కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. చుట్టుపక్కల గ్రామాల్లో సికి సెల్ ఎనిమియా మరియు తల సేమియా వ్యాధిగ్రస్తులు ఉన్నారని, వారు రక్తం మార్పిడి చేయించుకొనుటకు భద్రాచలం వెళ్లవలసి వస్తుందని, కావున రోగులకు ఇబ్బంది కలగకుండా బ్లడ్ బ్యాంకును ఏర్పాటు చేయవలసిందిగా కలెక్టర్ ను కోరారు. కలెక్టర్ మాట్లాడుతూ ఆసుపత్రికి కావలసిన సామాగ్రి కి సంబంధించిన ప్రతిపాదనలు పంపవలసిందిగా అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం ఎమ్మెల్సీ ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉన్నందువలన ఎన్నికల అనంతరం ప్రతిపాదనలు పరిశీలించి ప్రభుత్వానికి నివేదికలు పంపుతామని తెలిపారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట డి సి హెచ్ ఓ డాక్టర్ రవిబాబు, ఆసుపత్రి సూపరిడెంట్ సాయి వర్ధన్, డాక్టర్లు కాంత్, జగన్, డయాలసిస్ ఆపరేషన్ మేనేజర్ భాస్కర్, టి ఎస్ ఎం ఐ టి సి ఇంజనీర్లు మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఇసుక రీచ్ లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.



కొత్తగూడెం టౌన్ ఫిబ్రవరి 13 ( తెలంగాణ పత్రిక): గురువారం చర్ల మండలం చింతకుంట, మొగళ్లపల్లి ఇసుక రీచ్ లను జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఇసుక రీచ్ లలో స్టాక్ రిజిస్టర్ను మరియు స్టాక్ పాయింట్ ను పరిశీలించారు. ఇసుక రీచ్ లో లోడింగ్ చేస్తున్న ట్రాక్టర్ మరియు లారీల లోడింగ్ వివరాలను అక్కడ పని చేస్తున్న వారిని అడిగి తెలుసుకున్నారు. ఇసుక రీచ్ లో రోజువారీ ఎన్ని లారీలు లోడింగ్ అవుతున్నాయి అని గ్రూప్ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. ఇసుక రిచ్ లో ఉన్న ఇసుక నిల్వలను పరిశీలించారు. సొసైటీ సభ్యుల పని వేళలు మరియు వే బిల్లుల తనిఖీ సంబంధించిన పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు.కలెక్టర్ మాట్లాడుతూ అనుమతుల్లేకుండా ఇక ఇసుక ఎవరైనా తీసుకువెళ్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనుమతుల్లేకుండా ఇసుక తీసుకువెళ్లకూడదన్నారు.ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట చర్ల తాసిల్దార్ ఎం శ్రీనివాస్ మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోండి -డాక్టర్ దుర్గాభవాని



పినపాక, ఫిబ్రవరి 13(తెలంగాణ పత్రిక )గ్రామాల్లో ఏర్పాటు చేసే వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పినపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యురాలు దుర్గా భవాని కోరారు. గురువారం పినపాక మండల పరిధిలో గల తోగూడెం ప్రాథమిక పాఠశాలలో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. నిక్షేయ్ శివిర్ వందరోజుల ప్రణాళికలో భాగంగా ఈ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. శిబిరంలో చెస్ట్ పరీక్షలు, ఎక్సరే, తెమడ పరీక్షలు నిర్వహించినట్లు గా తెలిపారు. క్షయ వ్యాధి లక్షణాలను వివరించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య సిబ్బంది, ఆశాలు పాల్గొన్నారు

# అశ్వాపురంలో జోరుగా లిక్కర్ దందా

### - అశ్వాపురం మొండికుంట వేదికగా సిండికేట్ వ్యాపారం -ఇష్ట రాజ్యాంగ వ్యవహరిస్తున్న వైన్స్ బినామి ఓనర్ - నెలసరి ముడుపులకు బానిసలైన ఎక్సైజ్ శాఖ-అశ్వాపురం మండలంలో చట్ట విరుద్ధంగా నిర్వహిస్తున్న అమ్మకాలపై చర్యలు తీసుకోవాలి





పినపాక, ఫిబ్రవరి 13,(తెలంగాణ పత్రిక )పినపాక నియోజకవర్గంలోని అశ్వాపురం మండలంలో వైన్‌షాప్ యజమానులు సిండికేట్ గా ఏర్పడి గుడి, బడి తేడాలేకుండా నిబంధనలకు విరుద్ధంగా కిరణ షాపుల మాటున బెల్ట్ షాపులు నిర్వహిస్తున్నారు. ఏజన్సీ ప్రాంతంలో దాబా హెటల్ కు అనుమతులు లేనప్పటికీ యదేచ్ఛగా రాత్రి, పగలు అని తేడా లేకుండా అధిక ధరలకు మద్యం విక్రయిస్తూ సామాన్యుడి జీవితాలతో చాలాఘటం ఆడుతూ సిండికేట్ నిర్వాహకులు కోట్లకు పడగలెత్తుతున్నారు. అన్ని రకాల డిపార్ట్ మెంట్ లను తమకున్న రాజకీయ, ఆర్థిక బలంతో మ్యనేజ్ చేస్తూ ఎమ్మార్పీ ధరల కంటే 20 రూపాయల నుండి 30 రూపాయలు వరకు మద్యాన్ని అధిక ధరలకు విక్రయిస్తున్నారు. అంతేకాకుండా కొన్ని రకాల బ్రాండ్ లను వైన్ షాప్ లలో విక్రయించకుండ సిండికేట్ ద్వారా బెల్ట్ షాపులకు తరలించి అధిక ధరలకు అమ్ముతున్నారు. మద్యం ప్రియుల డిమాండ్ ను ఆసరాగా చేసుకుని ఆ బ్రాండ్ లను లభించకుండా చేసి సమయపాలన పాటించకుండా బెల్ట్ షాపుల ద్వారా భారీ మొత్తంలో విక్రయాలు జరిగేలా చేస్తూ ఇటు సామాన్యుని నడ్డి విరుస్తూ అటు ప్రభుత్వానికి టాక్స్ కట్టకుండా మోసం చేస్తూ కోట్లాది రూపాయల అక్రమ వ్యాపారంతో ఏజెన్సీలో మద్యం సామ్రాజ్యాన్ని నడుపుతున్నారని పేర్కొన్నారు.

5 వ షెడ్యూల్ ఏజన్సీ చట్టాలను ఉల్లంఘిస్తూ ఆదివాసీలతో పాటు అన్ని వర్గాల ప్రజలను మద్యానికి బానిసలు చేస్తూ వారి ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న రని పేర్కొన్నారు. ఈ అక్రమ మద్యం వ్యాపారం చేసే సిండికేట్ దారులపై గ్రామాలలో అక్రమంగా వ్యాపారం నిర్వహిస్తున్న బెల్ట్ షాపులపై సిండికేట్ యాజమాన్యం పై ఎక్సైజ్ అధికారులపై తగు చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుకుంటున్నారు

# రాజ్యాంగంపై, ప్రజాస్వామ్యంపై గౌరవంలేని పాలకుల చేతిలో దేశం మగ్గుతోంది

### ప్రతిపక్ష పాలిత ప్రభుత్వాలను కూల్చేసే పనిలో కేంద్ర బీజేపి




కొత్తగూడెం ఆర్సీ ఫిబ్రవరి 13 (తెలంగాణ పత్రిక) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం నియోజకవర్గం పరిధిలోని మావోయిస్టులు 2026 మార్చ్ వరకు లేకుండా చేస్తాం అంటున్న అమిత్ షా మాటలకు అర్థం ఏంటి. ప్రజలకు ఏ కష్టమొచ్చినా గుర్తొచ్చేది ఎర్ర జెండానే. సమ సమాజ స్థాపన-సోసిలిస్టు రాజ్యమే సీపీఐ లక్ష్యం. స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ఎదుర్కొనేందుకు సిపిఐ సిద్ధం. సీపీఐ శత వసంతోత్సవాలు పార్టీ, ప్రజా సంఘాల నిర్మాణంకోసం నాంది కావాలి. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు. పాల్వంచలో జరిగిన సీపీఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సమితి సభ్యులు సమావేశంకు ముఖ్య అతిథిగా హాజరైన కూనంనేని. ఈ సమావేశంలో,సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె ,సాబీర్ పాషా, రాజకీయ, కార్యక్రమాల నివేదిక ప్రవేశపెట్టగా, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి అయోధ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం, సర్ రెడ్డి పుల్లారెడ్డి, ఎస్ డి, సలీం, కే సారయ్య, కల్లూరి వెంకటేశ్వరరావు, కమటం వెంకటేశ్వర్లు, మున్నా లక్ష్మి కుమారి, నారాటి ప్రసాద్, సలిగంటి శ్రీనివాస్, రేసు ఎల్లయ్య, దేవరకొండ శంకర్, పట్టణ మండల కార్యదర్శులు, జిల్లా సమితి సభ్యులు, ప్రజాసంఘాల బాధ్యులు పాల్గొన్నారు.

# దాడిచేసిన వారి పై కఠిన చర్యలు తీసుకోవాలి



కొండపాక, ఫిబ్రవరి 13,(తెలంగాణ పత్రిక): కొంతమంది దాడిలో గాయపడ్డ కొండపాక గ్రామ పంచాయతీ కార్మికుడు నర్సింలునీ గురువారం గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బర్మ కొమురయ్య, తునికి మహేష్ పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ పంచాయతీ సిబ్బందిపై దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దాడి జరిగి మూడు రోజులు గడుస్తున్నా ఇప్పటికి మండల అధికారులు స్పందించకపోవడం, చాలా దారుణమన్నారు. గ్రామాల్లో పని చేస్తున్న సిబ్బంది దళితులు కావున చిన్న చూపు చూస్తున్నారని, ఇప్పటికైనా ప్రభుత్వ ఉన్నతాధికారులు స్పందించి నర్సింలు కు వైద్య పరీక్షలు చేయించాలని డిమాండ్ చేశారు. గ్రామాల్లో చాలీ చాలని వేతనాలతో పని చేస్తున్న చిన్న పాటి కార్మికకులపై అధికారుల సూచనలను పాటించే క్రమంలో గ్రామాల్లో ఉన్న వివిధ రాజకీయ పార్టీల హోర్డింగులు తొలగిస్తున్న సందర్భంగా ఒక రాజకీయ పార్టీకి చెందిన ఇద్దరు వ్యక్తులు దాడి చేసి గాయపరచడం హేయమని చర్య అన్నారు. నర్సింలుపై దాడి చేసిన దుండగులను కఠినంగా శిక్షించే విధంగాజిల్లా పంచాయతీ అధికారులు స్పందించి నిందితులపై కఠిన చర్యలు తీసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో జిల్లా వ్యాప్తంగా కార్మికులను ఐక్యంచేసి ఆందోళన ఉదృతం చేస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో జిల్లా నాయకులు తునికి శ్రీకాంత్, జాలిగామ ప్రభాకర్, కార్మికులు నర్సింలు, సుధాకర్, చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మినీ మేడారం జాతరలో ప్రజల కోసం డ్యూటీ చేస్తున్న పోలీస్ సిబ్బందికి ఉచిత వాటర్ బాటిల్ మరియు కూల్ డ్రింక్స్ పంపిణి.



ఏటూరునాగారం(మేడారం) ఫిబ్రవరి13 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:తాడ్వాయి మండలం కేంద్రంలో గల మినీ మేడారం లో భూక్య జంపన్న బి ఆర్ ఎస్ ములుగు జిల్లా నాయకులు విషయాన్నీ గ్రహించిన భూక్య జంపన్న గత రెండు రోజులనుండి 800 వాటర్ బాటిల్ లు దాహంతో వున్నా ప్రజలకు అందచేశారు అలాగే సిబ్బందికి కూల్డ్రింగ్ కూడా అందచేశారు అలాగే మానవత్వం చాటుకున్న మన భూక్య జంపన్న సేవ చేయటంలో ప్రతి చోట ఉండి తనకు కుదిరినంత సహాయం చేస్తున్నారు అదేవిధంగా వివిధ కార్మికుల దాహన్ని తీర్చారు కార్యక్రమంలో బీ.ఆర్.ఎస్. మండల పార్టీ అధ్యక్షులు దండుగుల మల్లయ్య, నార్లాపూర్ సర్పంచ్ సిద్ధబోయిన చిన్నక్క, శివరాజ్, ఉప సర్పంచ్ అజ్మీర రతన్సింగ్, రైతు కమిటీ అధ్యక్షులు నల్ల మొక్క లక్ష్మి సమ్మయ్య,సామాన్య కమిటీ సభ్యులు ఎడవల్లి మధుసూదన్ రెడ్డి,మరియు బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సింగరేణి కాంట్రాక్టర్ కార్మికుల పట్ల నిర్లక్ష్యం విడనాడాలి

### ఏఐటీయూసీ

### రీజియన్ కార్యదర్శి యర్రగాని కృష్ణయ్య.

కొత్తగూడెం టౌన్ ఫిబ్రవరి 13 ( తెలంగాణ పత్రిక) సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలను పెంచకుండా,18 రోజుల సమ్మె సందర్భంగా ఒప్పందంలోని అంశాలను అమలు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం మరియు సింగరేణి యాజమాన్యం నిర్లక్ష్యం విడనాడాలని తక్షణమే సమస్యలను పరిష్కరించాలని సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్- ఏఐటీయూసీ కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి యర్రగాని కృష్ణయ్య డిమాండ్ చేశారు.గురువారం నాడు కార్పొరేట్ లోని సివిల్ డిపార్ట్మెంట్,బర్మా క్యాంపు పని ప్రదేశాలలో కాంట్రాక్ట్ కార్మికుల జనరల్ బాడీ సమావేశాలను ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా యర్రగాని కృష్ణయ్య మాట్లాడుతూ రాష్ట్రములో ప్రభుత్వం మారి సంవత్సరం దాటిపోయినప్పటికీ కనీస వేతనాలను జీవోలను రివైజ్ చేయ లేదని దీనివల్ల కాంట్రాక్ట్ కార్మికులు అరకొర వేతనాలతో ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే కనీస వేతనాలు జీవోలను రివైజ్ చేయాలని, జీవో నెంబర్ 22 ప్రకారం సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. గతంలో 18 రోజుల సమ్మె సందర్భంగా చట్టబద్ధంగా అయిన ఒప్పందంలోని పెండింగ్ అంశాలను సింగరేణి యాజమాన్యం పరిష్కారానికి చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. తక్షణమే ఇఎస్ఐ ఖాతాలలో డబ్బులను చెల్లించి కాంట్రాక్ట్ కార్మికులందరికీ ఈఎస్ఐ కార్డులను ఇవ్వాలని, సీఎం పీఫ్ పాస్బుక్కులను అప్డేట్ చేసి కాంట్రాక్ట్ కార్మికులందరికీ అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు విజయ్ కృష్ణ, సుజాత, నరసింహ, వినోద, అనసూర్య, శంకర్, లక్ష్మి ,వినోద్, వెంకటస్వామి, నాగమణి పాల్గొన్నారు.

**Public Notice**

M/s Sandiya International Granites Village, Nagulamalial Mandal,Kothapally,Karimnagar District,Telangana State for the continuation of 1 hectares ,2 hectares, 2 hectares,2.57 hectares and 5.30 hectares of metal mining is to inform that environmental clearance have been obtained from the state environmental impact assessment Authority,Telangana state survey number 156. A copy of this order can be obtained from ministry of Environment Website www.parivesh.nic.in or from Telangana pollution control Board.

Sri J.Lingarao
Sandiya International Granites.

# సంపాదకీయం

## విస్తరణ కోసం సామ్రాజ్యవాదం పాట్లు

తన ప్రభావాన్ని, తన పెత్తనం కింద ఉండే భూభాగాన్ని సైతం విస్తరించుకోడానికి ద్రవ్య పెట్టుబడి అనివార్యంగా తీవ్రంగా పాటు పడుతుంది" అని లెనిన్ తన ప్రసిద్ధ గ్రంథం "సామ్రాజ్యవాదం- పెట్టుబడిదారీ విధానపు అత్యున్నత దశ"లో పేర్కొన్నారు. సామ్రాజ్య వాద దేశాలు వాటిలో అవి తీవ్ర శత్రుత్వంతో తలపడుతున్న కాలంలో లెనిన్ ఈ గ్రంథాన్ని రాశారు. ఆ కాలంలో ప్రత్యర్థులుగా ఉన్న ఆ యా దేశాల ద్రవ్య పెట్టుబడులు అప్పటికే ప్రపంచాన్ని తమ నడుమ పంచుకుని వున్నందున ఇక విస్తరించడానికి అదనంగా మిగిలిన జాగా అంటూ ఏదీ లేకపోయింది. అందుచేత తమ తమ పెత్తనాల కింద ఉన్న ప్రాంతాలను మళ్ళీ మరోసారి పునర్విభజన చేసుకోవడం మినహా వారికి వేరే దారి లేకపోయింది. అందుకు పరస్పరం యుద్ధాలలో తలపడడం తప్ప వేరే పద్ధతి లేకుండా పోయిం ది. ఐతే ఆ యుద్ధాలు సామ్రాజ్యవాదం మొత్తంగా బలహీన పడడానికే దారి తీశాయి. అంతేకాక, సామ్రాజ్యవాద పెత్తనం నుండి విడిపోయి విప్లవాల ద్వారా సోషలిస్టు దేశాలు ఏర్పడడానికి, ఆ సోషలిస్టు దేశాల మద్దతుతో అనేక వలస దేశాలు సామ్రాజ్యవాదుల ఆధిపత్యం నుంచి బైట పడడానికి కూడా ఆ పరిస్థితులు దారి తీశాయి. అనంతర కాలంలో పెట్టుబడి కేంద్రీకరణ కొనసాగింది. అంతేగాక అది బలపడింది. ఆ శక్తితోనే ద్రవ్య పెట్టుబడి ఇప్పుడు సామ్రాజ్యవాదుల నడుమ ఉండే వైరుధ్యాన్ని అదుపు చేయగలుగుతోంది. అక్కడితో ఆగకుండా ఇప్పుడు యావత్తు ప్రపంచమూ తన స్వైర విహారానికి దాసోహం అనాలనే వైఖరి తీసుకుంది. ఈ నేపథ్యంలో ఐక్యంగా వ్యవహరిస్తున్న సామ్రాజ్యవాద శిబిరం ఒకప్పుడు తన పెత్తనం కింద ఉన్న భూభాగాల్లో మళ్ళీ పెత్తనం చెలాయించడానికి తయారౌతోంది. అంతర్జాతీయ ద్రవ్య పెట్టుబడి, సామ్రాజ్యవాదం తమ లక్ష్యాలను నెరవేర్చుకోడానికి రెండు మార్గాలను అనుసరిస్తున్నాయి. మొదటిది: ప్రపంచం మొత్తం మీద నయా ఉదారవాద ఆర్థిక వ్యవస్థను బలవంతంగా రుద్దడం. ఈ విధానాలు వలస విముక్తి అనంతరం ఆ యా దేశాలు సాధించిన పురోగతిని దెబ్బ తీస్తాయి. రెండవది: ఈ మొదటి ప్రయత్నం పని చేయని చోట్ల యుద్ధాలను పురికొల్పడం. నయా ఉదారవాద వ్యవస్థ ప్రపంచ వ్యాప్తంగా కార్మిక వర్గాన్ని బలహీన పరచింది. తన ఉత్పత్తి కార్యకలాపాలనన్నింటినీ తక్కువ వేతనాలకే పని చేసే కార్మికులుండే మూడవ ప్రపంచ దేశాలకు తరలించుకు పోతానని బెదిరిస్తూ అది అభివృద్ధి చెందిన దేశాల కార్మిక వర్గాన్ని బెదిరిస్తోంది. ఆవిధంగా అక్కడ వేతనాలను పెరగనివ్వకుండా స్తంభింపజేసింది. ఉత్పత్తి కార్యకలాపాలు తరలివచ్చిన మూడవ ప్రపంచ దేశాలలో సైతం కార్మికుల నిజ వేతనాలలో పెరుగుదల ఏమీ లేదు. అక్కడ నిరుద్యోగం ఏ మాత్రమూ తగ్గకపోవడమే దీనికి కారణం. వేతనాలలో ప్రపంచం మొత్తం మీద ఎక్కడా పెరుగుదల లేకపోవడంతో బాటు శ్రామిక ఉత్పాదకత బాగా పెరిగింది. దాని ఫలితంగా ఆర్థిక సంపదలో పెట్టుబడిదారుల వాటా బాగా పెరిగింది. ముఖ్యంగా సంపన్న దేశాల వాటా బాగా పెరిగింది. ఆర్థిక అసమానతలు వేగంగా పెరిగిపోయాయి. దానితో బాటు శ్రామికుల వేతనాలలో పెరుగుదల లేని కారణంగా వారిలో అత్యధికులు, ముఖ్యంగా మూడవ ప్రపంచ దేశాల శ్రామికులు పోషకాహార లేమితో బాధ పడుతున్నారు. మరోపక్క సంపన్నుల వద్ద పోగుబడే సంపద ఎంత పెరిగినా, వారి వినిమయం ఆ మేరకు పెరగదు. కనుక సమాజంలో అధికోత్పత్తి సమస్య ముందుకొచ్చింది (అధికోత్పత్తి అంటే ఉత్పత్తి అయ్యే సరుకుల పరిమాణం పెరగడం అని మాత్రమే అనుకోరాదు. ప్రజల కొనుగోలు శక్తికి మించి ఉత్పత్తి ఉంటే అది అధికోత్పత్తి అవుతుంది. ప్రజల కొనుగోలు శక్తి తగ్గిపోయి, ఉత్పత్తి అయ్యే సంపద ఇదివరకటి స్థాయిలోనే ఉన్నా అది అధికోత్పత్తి అవుతుంది. ఈ అధికోత్పత్తి సమస్యను పరిష్కరించడానికి కీన్స్ సూచించిన మార్గం ప్రభుత్వ వ్యయాన్ని పెంచడం. ఆమార్గం ప్రస్తుత నయా ఉదారవాద వ్యవస్థలో అమలు చేయడం ప్రభుత్వాలకి సాధ్యం కాదు. ప్రభుత్వ వ్యయాన్ని పెంచి దేశంలో డిమాండ్‌ను బలపరచడానికి రెండు మార్గాలు ఉన్నాయి. మొదటిది ద్రవ్య లోటును బాగా పెంచి రుణాలు తెచ్చి దానిని ఖర్చు చేయడం. రెండవది సంపన్నుల మీద అధికంగా పన్నులు వేసి ఆ ధనం ఖర్చు చేయడం. ఈ రెండు మార్గాలూ నయా ఉదారవాదానికి అంగీకారం కాదు. దానిని కాదని ఏ దేశమైనా ముందుడుగు వేస్తే వెంటనే ఆ దేశం నుండి అంతర్జాతీయ ద్రవ్య పెట్టుబడి ఒక్కపాటున తరలిపోతుంది. ఆ దేశ ఆర్థిక వ్యవస్థ ఇబ్బందుల్లో పడుతుంది. అందుచేత ప్రతీ దేశమూ దాని నిబంధనలకు తలొగ్గి వ్యవహరిస్తున్నది. నయాఉదారవాద పెట్టుబడిదారీ వ్యవస్థలో అనివార్యంగా తలెత్తిన ఈ అధికోత్పత్తి ప్రపంచ ఆర్థిక వ్యవస్థను ఆర్థిక మాంద్యంలోకి నెడుతోంది. ఇదే సమయంలో నయా ఫాసిజం ఉవ్వెత్తున ముందుకొస్తోంది. ఈ నయా ఫాసిస్టు శక్తులతో కార్పొరేట్లు జత కట్టడానికి అనుకూలంగా ఉంటాయి. ఎందుకంటే నయా ఫాసిజం ప్రజానీకపు దృష్టిని ప్రస్తుతఆర్థిక దోపిడీ నుంచి పక్కకు మళ్ళించగలిగే శక్తి కలిగివుంది. నయా ఫాసిస్టులు ప్రజల ముందు వారి నిత్య జీవితపు భౌతిక పరిస్థితుల గురించి కాక, ఆ ప్రజల్లోని ఏవో కొన్ని మైనారిటీ సమూహాలపై (అవి మత పరంగా కాని, జాతి పరంగా గాని మైనారిటీలు కావచ్చు) విద్వేషాన్ని రెచ్చగొట్టి వారిని పరాయివారిగా చిత్రిస్తుంది. కొన్ని దేశాలలో నయా ఫాసిస్టు శక్తులు అధికారాన్ని చేజిక్కించుకున్నాయి. మరికొన్ని దేశాలలో అధికారం కోసం అర్రులు చాస్తున్నాయి. ఉదారవాద ప్రజాస్వామ్య వ్యవస్థల్లో నయా ఫాసిస్టు శక్తులు అధికారాన్ని పూర్తిగా చేజిక్కించుకోడానికి సాపేక్షంగా కొంత సమయం పట్టవచ్చు. ఈ నయా ఫాసిస్టు శక్తులు అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా ఆ యా దేశాలలో అధికోత్పత్తి సమస్య పరిష్కారం కాదు. ఆ దేశ ఆర్థిక వ్యవస్థ నయా ఉదారవాద చట్రం లోపలే నడుస్తూ వుంటుంది. అందుచేత అక్కడ ప్రభుత్వ వ్యయం పెంచి అధికోత్పత్తి సమస్యను పరిష్కరించడం ఆ నయా ఫాసిస్టు ప్రభుత్వాలకి కూడా సాధ్యం కాదు. ఆ యా దేశాల ప్రభుత్వాలు ఆర్థిక మాంద్యం సమస్యని పరిష్కరించడంలో విఫలం అయినందువల్ల అక్కడ నయా ఫాసిస్టు శక్తులు బలపడితే దానికి సామ్రాజ్యవాదాన్ని ఎలా బాధ్యుల్ని చేస్తారు మీరు? అని కొందరు అడగవచ్చు. సమాధానం ఒక్కటే. ఆర్థిక మాంద్యం నుండిబైట పడాలంటే ఏ దేశమైనా నయా ఉదారవాద చట్రం పట్టునుండి బైట పడాలి. అలా బైట పడేందుకు ఏదేశమైనా ప్రయత్నిస్తే వెంటనే సామ్రాజ్యవాద దేశాలు,మరీ ముఖ్యంగా అమెరికా ఆ దేశం మీద ఆంక్షలు విధిస్తాయి. ఆ విధంగా సామ్రాజ్యవాదం తనగతకాలపు పెత్తనాన్ని తిరిగి సాధించడానికి చేస్తున్న ప్రయత్నాలు ప్రపంచమంతటా ప్రజానీకాన్ని తీవ్ర దారిద్ర్యంలోకి, కడగండ్లలోకి నెట్టడమే కాకుండా నయా ఫాసిస్టు శక్తులు బలపడడానికి సైతం ఊతం ఇస్తున్నాయి. ఇక సామ్రాజ్యవాదం అనుసరించే రెండో మార్గం యుద్ధాలను పురికొల్పడం. ప్రస్తుతం నడుస్తున్న రెండు యుద్ధాలూ ప్రపంచాన్ని వినాశనం అంచుకు నెడుతున్నాయి. ఈ రెండు యుద్ధాలూ ఇలా కొనసాగడానికి వాటి వెనుక సామ్రాజ్యవాదం పోషిస్తున్న పాత్రే ప్రధాన కారణం. అంతే కాదు, ఈ రెండు యుద్ధాలూ అణు యుద్ధా లుగా మారిపోయే ప్రమాదం కూడా ఉంది. ఉక్రెయిన్ యుద్ధాన్నే తీసుకోండి. సోవియట్ యూనియన్ పతనం అయిన తర్వాత ఇక ముందు నాటో ను తూర్పు దిశగా విస్తరించబోము అని సామ్రాజ్యవాద దేశాలు మిఖాయిల్ గోర్బచేవ్ కు హామీ ఇచ్చాయి.

# జిప్లస్ త్రీ నిర్మాణాలపై చర్యలేవి

**నోటీసులు ఇచ్చామంటూ కాలయాపన. చోద్యం చూస్తున్న పంచాయతీ సెక్రెటరీ.**

**మండల అధికారులు-ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న దళారులు.**





చుంచుపల్లి రిపోర్టర్ ఫిబ్రవరి 13 (తెలంగాణ పత్రిక): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండల కేంద్రంలోని. అక్రమ నిర్మాణాలు జరుగుతుంటే చోద్యం చూస్తున్న విద్యానగర్ గ్రామ సెక్రెటరీ, మరియు మండల అధికారులు. ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న దళారులు పైన చర్యలు ఏవి అని గ్రామ పంచాయతీల నివసిస్తున్న ప్రజలు నెత్తి మీద నోరు వేసుకొని చెబుతున్న అధికారులుకి చలనం లేదు,ఆ దళారులను అడ్డుకునే నాధుడే లేడు జి ప్లస్ త్రీ బౌల అంతస్థుల నిర్మాణం జరుగుతుంటే ఏ ఒక్క అధికారి కూడా జరిమానా విధించిన పాపన లేదు, గత నెల రోజుల బట్టి మీడియాలో వచ్చిన వార్తలకు స్పందించలేదు, ఇకనైనా దళారు లకు అడ్డుకట్ట వేసి బౌల అంతస్థల నిర్మాణాన్ని జరిమానా విధించాలని, పక్కాగా నోటీసు బోర్డులు ఏర్పాటు చేయాలని, ఈ ప్రాంత ప్రజల కోరుకుంటున్నారు, నోటీసులు ఇచ్చినట్టు ఇచ్చి మరుసటి రోజు ఆఫీస్ కి పిలిపించుకొని, ముడుపులు తీసుకొని, నిమ్మకు నీరు ఎత్తినట్టుగా వ్యవహరిస్తున్నారు, ఇకనన్న కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్ళి ఈ బౌల అంతస్థుల నిర్మాణాలను ఆపాలని, ఈ మధ్యకాలంలో నిన్నగాక మొన్న కలెక్టర్ ఆదేశాలతో సారయ్య కాలనీలో రెండు నిర్మాణ ఇల్లులను కూల గొట్టడం జరిగింది, ఈ బౌల నిర్మాణాలకు పైన కూడా కలెక్టర్ దృష్టి సారించి, ఈ నిర్మాణాలకు అడ్డుకట్ట వేయాలని, ఈ ప్రాంత ప్రజలు కోరుకుంటున్నారు, ఈ అక్రమ నిర్మాణం దారులను ప్రోత్సహిస్తున్న విద్యానగర్ గ్రామ సెక్రెటరీ, విధుల నుంచి తొలగించాలని, ఈ ప్రాంత ప్రజలు కోరుకుంటున్నారు.

## లక్షలాది డప్పులు వేలాది గొంతులు

# సాంస్కృతిక కార్యక్రమాన్ని చేద్దాం

**ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంచార్జ్ ఏపూరి వెంకటేశ్వరరావు. కొత్తగూడెం ఆర్ సీ**


ఫిబ్రవరి 13 (తెలంగాణ పత్రిక) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బస్టాండ్ ప్రాంతంలో నందు ఎమ్మార్పీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం లో మాట్లాడుతూ ఎస్‌సి వర్గీకరణను రాష్ట్ర ప్రభుత్వం ఎ బి సి గా వర్గీకరించడాన్ని. పద్మశ్రీ గౌరవ మందకృష్ణ మాదిగ గారు తప్పు పట్టారు వర్గీకరణను ఏ బి సి డి లుగా విభజించి మరికొన్ని కులాల్ని కలుపుతూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని కలిశారు ఈ విషయంలో ఎలాంటి యుద్ధానికైనా సిద్ధం కావాలని అన్నగారు ఏ పిలుపు ఎప్పుడు ఇచ్చిన జిల్లాలో ఉన్నటువంటి మాదిగలు డప్పు సంకన వేసుకుని లక్షలాదిగా తరలి పిలుపునిచ్చారు జిల్లాగౌరవ అధ్యక్షులు కొత్తపల్లి సోమయ్య మాదిగ నల్లగట్ల వెంకన్న మాదిగ. వంగూరి రామ్మూర్తి మాదిగ. సుజాతనగర్ చెంగల గురునాథం మాదిగ ఎం ఎస్ ఎఫ్ జిల్లా నాయకులు దాసరి సారథి మాదిగ. మండల అధ్యక్షులుగంగపురి శ్రీను మాదిగ.



దెబ్బెందుల సాయికుమార్ మాదిగ. సీనియర్ నాయకులు కాకటి బాబు మాదిగ వేల్పుల భాస్కర్ మాదిగ. కనకం సూరిబాబు మాదిగ. ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు కొప్పుల రమేష్ మాదిగ. తదితరులు పాల్గొన్నారు.

## కొండ్రు వారి వివాహ మహోత్సవానికి హాజరు అయ్యి, వధు,వరులను ఆశీర్వదించిన మాదిగ జే.ఏ.సి.రాష్ట్ర నాయకులు

సుజాతనగర్()పిబ్రవరి 13:: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని,పూర్వ సుజాతనగర్ నియోజకవర్గంలోని,సీతంపేట చెంది ఉన్నత ఉద్యను చదివి,మాదిగ జే.ఏ.సి.లో యస్.సి.వర్గీకరణలో మాది గలకు 12% రిజర్వేషన్ సాధించాటానికివంతుగా మాదిగ జే.ఏ .సి.లో విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులుగా విశేషంగా కృషి చేసి, ఇప్పుడు మాదిగలకు యస్.సి.వర్గీకరణలో 9% సాధించిన తీరు సంతోషం వ్యక్తం చేస్తూ.., అప్పుడు,ఇప్పుడు జే.ఏ.సి.లోనే ఉంటూ,విదే శీలో ఉద్యోగం సంపాదించి, ప్రస్తుతం హైదరాబాద్ లో సాఫ్ట్ వేర్ ఉద్యోగిగా పనిచేస్తున్న శ్రీ హరి తమ్ముడు చెల్లలు వివాహ మహోత్సవానికి హాజరు అయ్యి వధు,వరులను ఆశీర్వదించిన మాదిగ జే.ఏ.సి.రాష్ట్ర నాయకులు మోదుగు ప్రభాకర్



రావు,వేల్పుల నరసింహ రావు,మోదుగు ఆదాం,మోదుగు జోగారావు,సిద్దెల తిరుమల రావు,బహుజనల కొత్త గూడెం యుద్ధ నౌక సిద్దెల రవి,ప్రెస్ మిత్రులు సిద్దక్ భయ్ పాలుగోన్నారు.

# మాల మహానాడు జిల్లా స్థాయి కమిటీ ఏర్పాటు



నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి13:- గురువారం రోజున, జాతీయ మాల మహానాడు, జాతీయ అధ్యక్షులు తాళ్లపల్లి రవి ఆదేశానుసారం, నిజామాబాద్ నగరంలోని, సుభాష్ నగర్ లో గల, జాతీయ మాల మహానాడు కార్యాలయంలో, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నీరడి లక్ష్మణ్ ఆధ్వర్యంలో, జిల్లా అధ్యక్షుడు సక్కీ విజయ్ అధ్యక్షతన, నిజామాబాద్ జిల్లా స్థాయి జాతీయ మాల మహానాడు జిల్లా కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. వివిధ మండలాలకు, అధ్యక్షులను ఎన్నుకోవడం జరిగింది. జిల్లా ప్రధాన కార్యదర్శిగా ప్రభంజన్ ను, జిల్లా అధికార ప్రతినిధిగా, మీడియా ఇన్చార్జిగా, నీరడి రమేష్ ను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా జాతీయ మాల మహానాడు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ లక్ష్మణ్ మాట్లాడుతూ, మాలలంత ఒకతాటిపైకి రావలసిన అవసరం ఉందన్నారు. కొందరు స్వార్ధపరులు రాజకీయ పబ్బం గడుపుకునేందుకు, అన్నదమ్ముల లాంటి మాల మాదిగల మధ్య అగ్గి రాజేసి, రాజకీయ పబ్బం గడుపుకునేందుకు, చిచ్చు పెడుతున్నారని ఆయన మండిపడ్డారు. మాల సమాజ అభివృద్ధి కొరకై ప్రతి ఒక్కరూ పాటుపడాలని ఆయన మాల జాతికి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జాతీయ మాల మహానాడు నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు సఖి విజయ్ మాట్లాడుతూ, విభజించు పాలించు అనే ధోరణిలో ప్రభుత్వాలు పనిచేస్తున్నాయని, మాలలకు తీవ్ర అన్యాయం జరుగుతుంది అని ఆయన ఫైర్ అయ్యారు. మాల సమాజం ఏకతాటి పైకి వచ్చి వ్యక్తిగత ప్రయోజనాలను పక్కనపెట్టి, అందరూ సంయమానంతో ముందుకెళ్లాలా నీ విజయ్ అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ లక్ష్మణ్, నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు విజయ్, ఇరువురు నూతనంగా పదవులు పొందిన వారికి అక్నాలెడ్జ్మెంట్ పత్రాలను అందజేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో, జిల్లా ప్రధాన కార్యదర్శి సఖి ప్రభంజన్, జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులు రెంజర్ల సునీల్ కుమార్, ఉపాధ్యక్షులు తాటి రాజు, కోశాధికారి సంతోష్, న్యాయ సలహాదారులు సఖి గంగా కిషన్, జిల్లా అధికార ప్రతినిధి అండ్ మీడియా ఇంచార్జీరడి రమేష్, గౌరవ సలహాదారులు నల్ల బాల్రాజ్, మండల అధ్యక్షులు బేగరి శోభన్ నిజామాబాద్, రవీందర్ డిచ్పల్లి, ప్రసాద్ ఆలూరు, రాజేశ్వర్ డొంకేశ్వర్, రొడ్డ రవి జక్రంపల్లి, తలారి సతీష్, గోపాల్, దండు భూమయ్య కోటగిరి, సీమోన్ ధర్పల్లి, జిల్లా యువజన అధ్యక్షులు మగిడి దేవరాజ్, జిల్లా మహిళా అధ్యక్షురాలు సుంకర విజయ, జిల్లా ప్రధాన కార్యదర్శి ఇందూరు సునీత, నగర ప్రధాన కార్యదర్శి గైనీ విద్యాసాగర్, పట్టణ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# టాటా ఏఐఏ లైఫ్ ఇన్సూరెన్స్ నూతన కార్యాలయం ప్రారంభం

కరీంనగర్ ఫిబ్రవరి 13 (తెలంగాణ పత్రిక):టాటా ఏఐఏ లైఫ్ ఇన్సూరెన్స్ నూతన కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని పురస్కరించుకొని గురువారం సంస్థ హెడ్ ఆఫ్ ఏజెన్సీ సితాకాంత మహాపాత్ర, సీనియర్ డైరెక్టర్ ఆఫ్ ఏజెన్సీ భరణి యారాడ, డైరెక్టర్ ఆఫ్ ఏజెన్సీ దాత్రిక సాయినాథ్, డైరెక్టర్ ఆఫ్ ట్రైనింగ్ శ్యామ్ ప్రసాద్, కరీంనగర్ సీనియర్ బ్రాంచ్ మేనేజర్ రాము సూర, మేనేజింగ్ బిజినెస్ అసోసియేట్ కె.జి. నరేందర్ రావు ప్రారంభోత్సవం చేశారు. దీన్ని పురస్కరించుకుని 600 అడ్వైజర్స్ పట్టణంలోని కమాన్ సర్కిల్ ఫార్చ్యూన్ మాల్ నుండి ఆర్టీసీ వర్క్ షాప్ వరకు ఇన్సూరెన్స్ అవగాహనపై బైక్ ర్యాలీ ఘనంగా నిర్వహించడం జరిగింది. సంస్థ హెడ్ ఆఫ్ ఏజెన్సీ సితాకాంత మహాపాత్ర మాట్లాడుతూ టాటా ఏఐఏ లైఫ్ ఇన్సూరెన్స్ వారి యొక్క లక్ష్యం జనవరి, ఫిబ్రవరి , మార్చ్ నెలలో లక్ష భారతీయులకు భీమా కల్పిస్తామని సంకల్పం చేశారు ఈ సందర్భంగా




గత సంవత్సరం 2024 సంవత్సరంలో కరీంనగర్ బ్రాంచ్ నుండి ఎం.డి. ఆర్.టీఘనత సాధించిన 14 మందిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్లు వీరస్వామి, ఆదర్శ్ కుమార్, చంద్రశేఖర్, వెంకటేష్ వర్మ , మహేందర్, అడ్వైజర్లు , లీడర్లు తదితరులు పాల్గొన్నారు.

# తుంకి ఖాల్సాలో నూతన యూనియన్ బ్యాంక్ సేవలు



వర్గల్, ఫిబ్రవరి 13, (తెలంగాణ పత్రిక):యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని యూనియన్ బ్యాంక్ హైదరాబాద్ జోన్ చీఫ్ జనరల్ మేనేజర్ కర్రే భాస్కర్ రావు అన్నారు. గురువారం మండలంలోని తుంకిఖాల్సా గ్రామంలో యూనియన్ బ్యాంక్ నూతన శాఖను ఆయన ప్రారంభించి మాట్లాడారు. వినియోగదారులకు మెరుగైన సేవలు అందించడానికి అన్ని రకాల సౌకర్యాలతో నూతన కార్యాలయాన్ని ఏర్పాటు చేశామన్నారు. దేశ వ్యాప్తంగా యూనియన్ భ్యాంక్ సేవలు అందుబాటులో ఉన్నాయన్నారు. అతి తక్కువ వడ్డీకి రుణాలు అందుబాటులో ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో రీజినల్ మేనేజర్ వికాస్, బ్యాంక్ మేనేజర్ సందీప్ హెచ్ నార్భాగ్, బ్యాంక్ సిబ్బంది, వినియోగదారులు తదితరులు పాల్గొన్నారు.

## డ్రంకన్ డ్రైవ్ కేసులో ఇద్దరికి ఒకరోజు జైలు



నిజామాబాద్ తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి13:- డ్రంకన్ డ్రైవ్ కేసు ఇద్దరికి జైలు శిక్ష విధిస్తూ బోధన్ కోర్టు సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ తీర్పు వెల్లడించారు. మద్యం తాగి వాహనాలు నడుపుతున్న ఇద్దరిని ఎడపల్లి పోలీసులు పట్టుకున్నారు. గురువారం వారిని కోర్టులో ప్రవేశపెట్టగా న్యాయస్థానం ఒక్క రోజు జైలు శిక్ష విధించిందని ఎడపల్లి ఎస్సై వంశీ కృష్ణారెడ్డి తెలిపారు.

## ఇసుక అక్రమనకు పాల్పడితే సహించేది లేదు

**ములుగు ఎస్పీ డాక్టర్ శబరిష్**



మంగపేట,ఫిబ్రవరి,13 (తెలంగాణ పత్రిక)ఇసుక అక్రమ రవాణా నియంత్రణకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ డా. శబరీష్ ఆదేశించారు. ములుగు జిల్లాలోని మంగపేట పరిధిలో గల రాజుపేట, కత్తిగూడెం ఇసుక క్వారీలపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా క్వారీలో గల ఇసుక నిల్వలపై ఆరా తీసి, క్వారీ ఆఫీసులో ఉన్న రికార్డు పుస్తకాలను పరిశీలించినారు క్వారీలో పనిచేసే సిబ్బంది ఎవరైనా ఎటువంటి అక్రమాలకు పాల్పడిన జీరో బిల్లులు డబుల్ ట్రిప్ అదనపు లోడ్, నకిలీ బిల్లులు తప్పుడు వాహనంలో రవాణా తప్పుడు గమ్యం స్థానం లాంటి ఉల్లంఘన లకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లా పరిధిలోని అన్ని క్వారీలలో అలాగే ఇసుక తవ్వకం జరిపే అవకాశం ఉన్న నదులు, వాగుల వంకల వద్ద ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని, ఎవరైనా అక్రమ ఇసుక రవాణాకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారుఈ కార్యక్రమంలో ఏటూరు నాగారం సీఐ అనుముల శ్రీనివాస్, మంగపేట ఎస్సై టివిఆర్ సూరి పోలీస్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## పాల్వంచలో మంత్రి పొంగులేటి పర్యటన

కొత్తగూడెం ఆర్ సి ఫిబ్రవరి 13 తెలంగాణ పత్రిక)భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాలవంచ మండల కేంద్రంలోని.తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి,పాల్వంచ పట్టణంలో గురువారం పర్యటించారు. పర్యటనలో భాగంగా స్థానికంగా ఉన్న పెద్దమ్మతల్లి ఆలయాన్ని , శివాలయాన్ని సందర్శించారు. ప్రత్యేక పూజలు జరిపారు. ఆలయ నిర్వాహకులు ఆలయ మర్యాదలతో సత్కరించారు. అదేవిధంగా స్థానిక ఫంక్షన్ హాల్లో జరిగిన బత్తుల అంజి సోదరుని కుమారుని వివాహానికి హాజరయ్యారు. పట్టు వస్త్రాలను కానుకగా సమర్పించారు. నిండు నూరేళ్ళ చల్లగా ఉండాలని నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం ఇటీవల వివాహం జరిగిన నవీన్ దంపతులను కేశవాపురంలోని వారి ఇంటి వద్ద ఆశీర్వదించి పట్టు వస్త్రాలను కానుకగా అందజేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎన్నికైన చీకటి కార్తీక్ గాంధీ భవన్ లో శుక్రవారం ప్రమాణ స్వీకారం చేసేందుకు వెళ్తూ మంత్రిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఆయన టీం ఆధ్వర్యంలో మంత్రిని గజమాలతో ఘనంగా సత్కరించారు. డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరు బ్రహ్మయ్య జన్మదిన వేడుకల్లో పాల్గొన్నారు. పలు ప్రైవేట్ కార్యక్రమాల్లోనూ పొంగులేటి పాల్గొన్నారు. ఈ పర్యటనలో మంత్రి వెంట ఎమ్మెల్యేలు తెల్లం వెంకట్రావ్, జారే ఆదినారాయణ తదితరులు ఉన్నారు.



## చిన్న ముప్పారంలో లింగమంతుల జాతర

### పండుగలు సాంప్రదాయాలకు ప్రతీకలు.ఎమ్మెల్యే మురళీ నాయక్.



(తెలంగాణ పత్రిక) ఇనుగుర్తి ఫిబ్రవరి 13: పండుగలు,జాతరలు మన సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకలని ఎమ్మెల్యే డా.భూక్య మురళి నాయక్ అన్నారు.మండలంలోని చిన్న ముప్పారం యాదవులు గురువారం అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకున్న లింగమంతుల జాతరలో ఎమ్మెల్యే ఆయన సతీమణి ఉమ పాల్గొని స్వామివారికి పూజలు చేశారు.అనంతరం మాట్లాడుతూ.. పండుగలతోనే బంధువులు,మిత్రులు ఒకే చోట చేరి తమ అనుభూతులు,ఆప్యాయానురాగాలనుపంచుకుంటారన్నారు.ఆ డబిడ్డలు,బంధు, మిత్రులతో గ్రామాలు సందడిగా కళకళలాడుతాయన్నారు. కార్యక్రమంలో గ్రామ యాదవ కులస్తులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## దశ దిన కర్మలో పాల్గొన్న కొత్తగూడెం డివిజన్ ఆత్మ కమిటీ చైర్మన్.బత్తులు వీరయ్య



కొత్తగూడెం ఆర్ సి ఫిబ్రవరి 13 (తెలంగాణ పత్రిక) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ మండల కేంద్రంలో కోమటిపల్లి గ్రామపంచాయతీ నందు ఈ మధ్యకాలంలో యువరైతు పొలానికి నీళ్లు పెట్టడానికి వెళ్లి కరెంట్ షాక్ గుర్రై ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ తో మరణించిన కొర్ర రమేష్ ఈరోజు జరిగిన పెద్దకర్మ కార్యక్రమంలో పాల్గొని చిత్రపటానికి పూలు చల్లి నివాళులు అర్పించడం జరిగినది రాష్ట్ర ప్రభుత్వం ప్రమాదం లో చనిపోయిన రైతు కుటుంబం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కొత్తగూడెం డివిజన్ ఆత్మ కమిటీ చైర్మన్ బత్తుల వీరయ్య. కార్యక్రమంలో పాల్గొన్న బిఆర్ఎస్ మండల నాయకులు చల్ది రవి, మామిడాల సాంబశివరావు,కత్తి బాలకృష్ణ,,చిట్లూరి సుధీర్ కుమార్, కొర్ర శ్రీను,ఉప సర్పంచ్, కొర్ర నగేష్, తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎంపీడీఓ నీ సన్మానించిన గ్రామపంచాయతీ వర్కర్స్



కుకునూరుపల్లి, ఫిబ్రవరి 13,(తెలంగాణ పత్రిక): గజ్వేల్ నియోజకవర్గం కుకునూరుపల్లి మండల నూతన ఎంపీడీఓ రాంప్రసాద్ ను గురువారం గ్రామ పంచాయతీ వర్కర్స్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా పంచాయతీ వర్కర్స్ మాట్లాడుతూ తమకు ఎల్లప్పుడు సహకారం అందిస్తానని ఆయన హామీ ఇచ్చారని తెలిపారన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బోగి సాయికుమార్ తో పాటు నవీన్, రవి, సురేందర్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## రేవంత్ రెడ్డికి అపాయింట్ మెంట్ ఇవ్వని రాహుల్ గాంధీ



నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి13:– కాంగ్రెస్ అగ్రనేత రాహుల్గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి మధ్య గ్యాప్ వచ్చిందని బీఆర్ ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్రెడ్డి ఆరోపించారు. సీఎం 30 సార్లు ఢిల్లీకి వెళ్లినా రాహుల్ గాంధీ అపాయింట్మెంట్ దొరకలేదన్నారు. రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి ఇద్దరు ఐరన్ లెగ్ అన్నారు. ప్రభుత్వం రీసర్వేలు చేయడం కాదు, ప్రజలు రీఎలక్షన్ కోరుకుంటున్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఏ ఎన్నికలు జరిగినా ప్రజలు బీఆర్ఎస్ పార్టీని గెలిపిస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఆరు గ్యారెంటీలు నెర వేర్చిన స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని వ్యాఖ్యానించారు.

## ఆపదలో ఉన్నవారికి ఆపన్న హస్తం అందించిన ముత్తూట్ ఫైనాన్స్

తెలంగాణ పత్రిక హుజూర్ నగర్ నియోజక ఇన్చార్జి ఫిబ్రవరి 13అనారోగ్యంతో బాధపడుతున్న బాధితుడికి ముత్తూట్ ఫైనాన్స్ వారు ఆర్థిక సహాయం అందజేశారు. హుజూర్ నగర్ మండల పరిధిలోని వేపల సింగారం గ్రామానికి చెందిన ఉల్లెందుల రాజేష్ అనారోగ్యంతో బాధపడుతుండగా హుజూర్ నగర్ కు చెందిన ముత్తూట్ ఫైనాన్స్ వారి ఎం జార్జి ఫౌండేషన్ ద్వారా రూ 30000/–ఆర్థిక సహాయం బ్రాంచ్ మేనేజర్ పి నరేష్ అందజేశారు.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ మాజీ చైర్మన్ కుందూర్ శ్రీనివాస్ రెడ్డి, మౌలాలి ,మలోతు శంకర్, వడ్లానపు సత్యనారాయణ, వెంకన్న, లక్ష్మీనారాయణ, ఫరీద్, చక్కర రామిరెడ్డి, ఉల్లెందుల అంకమ్మ పాల్గొన్నారు.

## మైనారిటీ సోదరుల షాబ్ ఏ భారత్ పండుగకు అన్ని ఏర్పాట్లు చేస్తాం : కార్పొరేటర్ బన్నాల

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఫిబ్రవరి 13 ( తెలంగాణ పత్రిక) చిల్కానగర్ డివిజన్లోని మైనారిటీ ఖబరస్థాన్ లో కబరస్థాన్ కమిటీ అధ్యక్షులు అబ్బో భాయ్ వారి కమిటీ సభ్యులు ఎండీ హనీఫ్ (బిల్డర్),ఎండీ మొహమ్మద్, ఎండీ మహమూద్, ఎండీ పెద్ద కాసిం చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ ను షాబ్ ఏ భారత్ పండుగకు కబ్రిస్తాన్ లో గడ్డి పిచ్చి మొక్కలతో నిండిపోయిందని కబ్రిస్తాన్ని జిహెచ్ఎంసి సిబ్బందితో క్లీన్ చేయించాల్సిందిగా, అదేవిధంగా ఎలక్ట్రికల్ లైట్స్ ఏర్పాటు చేయాల్సిందిగా కోరడం జరిగిందికార్పొరేటర్ గీతా ప్రవీణ్ వెంటనే స్పందిస్తూ జిహెచ్ఎంసి శానిటేషన్ సూపర్వైజర్ జగన్ , మరియు ఎలక్ట్రికల్ డి ఈ రవీందర్ తో మాట్లాడి కబరస్థాన్లో శానిటేషన్ గ్యాంగ్ వర్క్ ఏర్పాటు చేసి కబరస్థాన్ని క్లీన్ చేయాల్సిందిగా ఆదేశాలు ఇవ్వడం జరిగింది , అదేవిధంగా కబ్రిస్తాన్లో అన్ని మూలల ఎలక్ట్రికల్ లైట్స్ ఏర్పాటు చేయాల్సిందిగా కోరడం జరిగింది. అనంతరం కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ షాబ్ ఏ భారత్ పండుగకు ముస్లిం మైనారిటీ సోదరులు



నమాజ్ తో పాటు వారి పెద్దలకు కబర్ల వద్ద పూలతో చాదర్లు ఏర్పాటు చేస్తారని, రాత్రి అంతా జాగారం చేస్తారని తెలిపారు ,సానిటేషన్ సిబ్బంది మరియు జిహెచ్ఎంసి ఎలక్ట్రికల్ సిబ్బంది కబ్రిస్తాన్లో కావలసిన అన్ని ఏర్పాటు చేయాల్సిందిగా ఆదేశించడం జరిగింది , అనంతరం వారు స్వయంగా కబ్రిస్తాన్లో పనులను పర్యవేక్షించారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, ఎద్దుల కొండల్ రెడ్డి, కోకుండా జగన్,ఎండీ షఫీ, ఎండీ గౌస్ శానిటేషన్ సూపర్వైజర్ జగన్,ఎస్ ఎఫ్ ఏ లు ప్రఖ్యాత్, శ్రీరామ్ శానిటేషన్ సిబ్బంది ఉన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఉప్పల్ లో అర్థశాస్త్ర సదస్సు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ ఫిబ్రవరి 13 ( తెలంగాణ పత్రిక )ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఉప్పల్లో అర్థశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో సంతులిత అభివృద్ధి పై సదస్సు జరిగింది. ఆర్థిక శాస్త్ర సహాఆచార్యులు డా.ఎన్ రాజశ్రీ సమన్వయంలో ప్రిన్సిపాల్ డా.కె.విజయ్ కుమార్ సభాధ్యక్షతన కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథిగా ఆర్థిక సామాజిక శాస్త్రాల అధ్యయన కేంద్రం నుండి ఆచార్య ఎస్. ఇంద్రకాంత్ విచ్చేసి సంతులిత – అసంతులిత అభివృద్ధి : సంఘర్షణలు – సయోధ్యలులి అనే అంశం విస్తృత ఉపన్యాసం చేశారు. ముఖ్య అతిథి ఆచార్య ఎస్ ఇంద్రకాంత్ మాట్లాడుతూ.. అన్ని రంగాలలో స్థిరమైన వృద్ధి రేటు, సుస్థిర, సమ్మిళిత వృద్ధి, ఆర్థిక స్థితిస్థాపకతను సాధించి తగిన జీవనోపాధిని కల్పించి, మెరుగైన వనరుల కేటాయింపు చేయగలిగితే సంతులిత అభివృద్ధి




సాధ్యమని పేర్కొన్నారు.కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా.ఎ.రవిప్రసాద్, కె.గీత, పి.విజయ్ కుమార్, జె.విశ్వనాథ్ కుమార్ , పి.వెంకటేశ్వర్లు, పి.ధనలక్ష్మి, జి.శ్రీదేవి, మమత , భాగ్యలత తదితరులు పాల్గొన్నారు.

## మంచినీరు మెయిన్ పైప్ లైన్ లీకేజ్ అధికారులతో కలిసి మరమ్మత్తు పనులను చేపట్టిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి





మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ ఫిబ్రవరి 13 ( తెలంగాణ పత్రిక)మీర్పేట్ హెచ్ బీ కాలనీ డివిజన్ పరిధిలోని కృష్ణానగర్ మెయిన్ రోడ్డులో మంచినీరు సరఫరా రిజర్వాయర్ మెయిన్ పైప్ లైన్ లీకేజీ కావడంతో వెంటనే అధికారులతో కలిసి సందర్శించి దగ్గరుండి మరమ్మత్తు పనులను చేపట్టిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, స్థానిక కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్. ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ చీఫ్ జనరల్ మేనేజర్ నాగేందర్, డిప్యూటీ జనరల్ మేనేజర్ సతీష్, ఏఈ వేణుగోపాల్ నాయకులు పి.ప్రభాకర్ రెడ్డి, దండెం నరేందర్, నిసార్ అహ్మద్ గోరి పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమమే లక్ష్యంగా రాజకీయాలకు అతీతంగా సేవలు అందించాం

### కేడిసిసిబి చైర్మన్ కొండూరి రవీందర్ రావు

గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 13 రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోనీ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో గురువారం ఏర్పాటు చేసుకున్న పాలకవర్గ సమావేశానికి కేడిసిసిబి చైర్మన్ కొండూరి రవీందర్ రావు హాజరై మాట్లాడుతూ సహకార సంఘం సభ్యులు రైతుల సంక్షేమమే లక్ష్యంగా రాజకీయాలకు అతీతంగా గత ఐదు సంవత్సరాలుగా సేవలు అందించామన్నారు ప్రజలు మాపై ఉంచిన నమ్మకం విశ్వాసం బాధ్యతలను దృష్టిలో ఉంచుకొని గత ఐదేళ్లలో వారికి మెరుగైన సేవలు అందించామని కొండూరి అన్నారు ప్రమాణ స్వీకారం చేసిన నెల రోజుల్లోనే కరోనా వ్యాధి వ్యాపించిందని దానిని అధిగమించి రైతులకు సహకార సంఘాలు నిరంతర సేవలు అందించాయన్నారు గ్రామాలలో రైతులకు విత్తనాలు ఎరువులు అందుబాటులో ఉంచాలన్న ఉద్దేశంతో సంఘ పరిధిలో గోదాముల నిర్మాణాలు చేసుకున్నామన్నారు నానో యూరియా డిఏపి ను మన గ్రామాలలో అందుబాటులోకి తీసుకొచ్చామని సంఘం ద్వారా రెండు డ్రోన్ లు కొనుగోలు చేసి ఎకరాకు 350 రూపాయల చొప్పున పిచికారి



చేస్తున్నామని కొండూరు తెలిపారు ఆరోగ్యకరమైన సమాజమే సంఘ లక్ష్యంగా సంఘ పరిధిలో యం స్వస్ట్ ద్వారా రైతుల ఆరోగ్య పరీక్షలకు గాను క్లినికు ను ఏర్పాటు చేసుకున్నామన్నారు గత ఐదేళ్లలో రైతులకు సేవలు అందిస్తూ సంఘ ప్రయోజనాలు పెంచుకున్నామన్నారు సంఘ డైరెక్టర్లు చైర్మన్లు పదవులు చేపట్టి అధికారికంగా ఐదేళ్లు పూర్తయిన సందర్భంగా వారిని కొండూరి శాలువాలతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ రామాంజ గౌడ్ బ్యాంక్ మేనేజర్ శ్రీనివాస్ రెడ్డి సీఈఓ రాజిరెడ్డి సలహాదారు సత్యం రావు డైరెక్టర్ కృష్ణారెడ్డి రాజిరెడ్డి భీమ్లా రాజిరెడ్డి దేవరెడ్డి మురళి రాజ్ వీర్ రైతులు సురేందర్ రెడ్డి దయాకర్ రావు మోతే రాజిరెడ్డి రాజు సిబ్బంది తదితరు ఉన్నారు

## జనసేన పార్టీకి గాజు గ్లాసు గుర్తుని శాశ్వతంగా కేటాయించిన ఎలక్షన్ కమిషన్



నేరేడుచర్ల (సూర్యపేట జిల్లా) తెలంగాణ పత్రిక ప్రతినిధి:– ఫిబ్రవరి 13: తెలంగాణ రాష్ట్రంలో జనసేన పార్టీకి గుర్తింపు పొందిన సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘానికి ముందుగా శుభాకాంక్షలు తెలియచేసిన ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షులు, హుజుర్నగర్ ఇంచార్జ్ సరికొప్పుల నాగేశ్వరరావు.. తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ శంకరగౌడ్ ఆదేశాల మేరకు,ఉమ్మడి నల్గొండ జిల్లా ఇంచార్జ్ సతీష్ రెడ్డి సూచనల తో,పత్రికా సమావేశం నిర్వహించిన ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షులు సరికొప్పుల నాగేశ్వర రావు పవన్ కళ్యాణ్ దశాబ్ద కాలనికి పైగా ఎంతో కష్టపడ్తూ ప్రజల కి చేరువఅయ్యారని తెలియజేశారు. జనసేన పార్టీ కి ఎలక్షన్ కమిషన్ గాజు గ్లాసు గుర్తు ను శాశ్వతంగా కేటాయించడం పట్ల జనసేన నాయకులు, కార్యకర్తలు,వీరమహి ళలు ఆనందం తో ఉన్నారు. ఈరోజు ప్రజలు పవన్ కళ్యాణ్ కి ఉన్నతమైన స్థానాన్ని కేటాయించారాని పవన్ కళ్యాణ్ డిప్యూటీ సిఎం గా ఆంధ్రప్రదేశ్ మార్పు కు కష్టపడుతున్నారని తెలియజేశారు.అలానే తెలంగాణ లో జనసేన పార్టీ రానున్న అన్ని స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకి సిద్ధంగా ఉందని, పవన్ కళ్యాణ్ కూడా రానున్న రోజుల్లో తెలంగాణ కి వచ్చి ఎన్నికలకు దిశానిర్దేశం చేస్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షులు హుజూర్నగర్ ఇంచార్జ్ సరికొప్పుల నాగేశ్వరరావు ఉమ్మడి నల్గొండ జిల్లా యువజన విభాగ అధ్యక్షుడు రామగిరి శివ సాయి ఉమ్మడి నల్గొండ జిల్లా సోషల్ మీడియా ఇన్చార్జ్ గోవర్ధన్ కొమ్మ శీను కీసరి నరేష్ పెల్లుట్ల రమేష్ హరీష్ నాయక్ రాము సాయి వెంకటేష్ చందు అంజి యశ్వంత్ పాల్గొన్నారు.

## వేసవి కార్యాచరణ పునర్నిర్మాణ పనుల కారణంగా విద్యుత్ సరఫరా లో అంతరాయం



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ ఫిబ్రవరి 13( తెలంగాణ పత్రిక): 1) 11 కెవి గ్రీన్ హిల్స్ 33/11 కెవి వీధి నం. 8 ఎస్ఎస్ నుండి మధ్యాహ్నం 10:30 నుండి 13:30 వరకు వసంత్ విహార్ కాలనీ –లేన్ నం. 1 నుండి 9 వరకు. 2) హబ్సిగూడ ఫీడర్ 33/11 కెవి ఎన్జీఆర్ఐ ఎస్ ఎస్ నుండి మధ్యాహ్నం 10.30 నుండి 12.00 వరకు స్టేడియం మెట్రో స్టేషన్ నుండి వీధి నం. 7&హబ్సిగూడ ప్రధాన రహదారి నుండి ఎన్ జి ఆర్ ఐ మెట్రో స్టేషన్ వరకు. 3)ISI ఫీడర్ 33/11 kv వీధి నం. 8 SS నుండి మధ్యాహ్నం 3.30 నుండి 4.15 వరకు బృందావన్ కాలనీ, స్నేహ నగర్ & ఎదురుగా: ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లేన్ లో విద్యుత్ అంతరాయం ఉంటుందని వి,గణేష్ ఏ ఈ /ఓపెన్ /హబ్సిగూడ .టీజీఎస్పీడీసీఎల్ తెలిపారు

## లింగం ధన గ్రామంలో మాజీ వార్డ్ మెంబర్ వడ్డే లక్ష్మమ్మ మృతి



తెలంగాణ పత్రిక /రంగారెడ్డి జిల్లా బ్యూరోకేశంపేట మండలం, ఫిబ్రవరి 13లింగం ధన గ్రామపంచాయతీ మాజీ వార్డ్ మెంబర్ వడ్డే లక్ష్మమ్మ, అనారోగ్యంతో మృతి చెందడం తీవ్ర దురదృష్టకరం.ఆమె మృతిపట్ల మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వర్కాల లక్ష్మీనారాయణ గౌడ్ కుటుంబాన్ని పరామర్శించి 5000రూపాయలు,ఆర్థిక సహాయం అందించారు.అలాగే, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గుబ్బ సుదర్శన్ గుప్తా 2000, రూపాయలు,గ్రామ శాఖ అధ్యక్షులు బండెల తిరుపతి రెడ్డి,2000, రూపాయలు అందజేశారు.ఈ విషాద సమయంలో స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు ఆమె కుటుంబానికి పరామర్శిస్తూ అండగా నిలిచారు.వడ్డే లక్ష్మమ్మ ఆత్మకు శాంతి కలగాలని ఆకాంక్షిస్తూ, వారి కుటుంబ సభ్యులకు ధైర్యం ప్రసాదించాలని ప్రార్థిస్తున్నాం.ఈ కార్యకరంలో పాల్గొన మధు సుధన్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## వాహనాల వేలం-పభుత్వం నకు నాలుగు లక్షల ఆదాయం



పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:– ఫిబ్రవరి 13. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):– మహబూబాబాద్ జిల్లా, గురువారం రోజున ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ గూడూరులో, మహబూబాబాద్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి, బి. కిరణ్ ఆధ్వర్యంలో వాహనాలకు బహిరంగ వేలం నిర్వహించారు. ఈ వాహనాల బహిరంగ వేలంలో ప్రభుత్వానికి అమ్మకం ద్వారా, 3,63,800 రూపాయలకు, దీనికిగాను జి ఎస్ టి. రూపంలో 59,304లు, మొత్తంగా 4,23,104 రూపాయలు ప్రభుత్వానికి రాబడి వచ్చింది. ఈ బహిరంగ వేలం కార్యక్రమంలో గూడూరు, చెన్నారావుపేట, నర్సంపేట, వర్ధన్నపేట, మహబూబాబాద్ కి చెందిన సుమారు 80 మంది వ్యక్తులు పాల్గొని, బహిరంగ వేలం కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా పత్రిక మిత్రులకు, ప్రజలకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాము. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ ఎక్సైజ్ సూపరింటెండెంట్, బి. కిరణ్, గూడూరు సిఐ ఎన్. బిక్షపతి, ఎస్సై ఎస్. రాజేశ్వరి, స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## పోలింగ్ స్టేషన్ల జాబితాపై అఖిలపక్ష నాయకులతో సమావేశం

తుర్కపల్లి, ఫిబ్రవరి 13( తెలంగాణ పత్రిక)తుర్కపల్లి మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో పి ఝాన్సీ లక్ష్మీబాయి అధ్యక్షతన మండల స్థాయి రాజకీయ పార్టీ ప్రతినిధులతో మండల ప్రాదేశిక నియోజకవర్గం సభ్యులు, జిల్లా ప్రాదేశిక నియోజకవర్గం సభ్యుల పోలింగ్ స్టేషన్లో జాబితా పై సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అన్ని పార్టీల నాయకులతో చర్చించారు .ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పిన్నపురెడ్డి నరేందర్ రెడ్డి, బిజెపి మండల పార్టీ ప్రధాన కార్యదర్శి జక్కుల వెంకటేష్, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు కొక్కొండ లక్ష్మీనారాయణ గౌడ్, సిపిఎం మండల పార్టీ కార్యదర్శి పోతరాజు జహంగీర్, కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు వల్లపు రమేష్, ఎంపీ ఓ వెంకటేశ్వర్లు ,సూపరిండెంట్ జే వినోద్ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ ప్రవీణ్ కుమార్, జూనియర్ అసిస్టెంట్ ,కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు



## ఎమ్మెల్సీ ఎన్నికల్లో

# కాంగ్రెస్ జెండాను ఎగురవేయాలి

### స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలి:ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



గంగాధర తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 13: గంగాధర మండలం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ మంగపేట గ్రామపంచాయతీ పరిధిలోని జివిఆర్ ఫంక్షన్ హాల్ లో ఎమ్మెల్సీ ఎన్నికల, స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా సన్నాహక సమావేశం నిర్వహించారు సమావేశంలో భాగంగా మండలం కురిక్యాల నుండి జివిఆర్ ఫంక్షన్ హాల్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారుమండలంలోని వివిధ గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, పట్టభద్రులు వందలాదిగా బైకు ర్యాలీలో పాల్గొన్నారు అనంతరం నిర్వహించిన సన్నాహక సమావేశంలో మాట్లాడారు ఈనెల 27వ తేదీన జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా పట్టభద్రులు మొదటి ప్రాధాన్యత ఓటును కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డి కి వేసి గెలిపించాలని కోరారు. కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానం కాంగ్రెస్ పార్టీ సిట్టింగ్ స్థానమని, రాజకీయ కురువృద్ధుడు, పట్టభద్రుల సమస్యలపై అవగాహన ఉన్న జీవన్ రెడ్డిని గెలిపించిన విధంగానే పట్టభద్రులు, నిరుద్యోగుల సమస్యలపై సంపూర్ణ అవగాహన వుట్కూరి నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. గత పదేళ్లలో పట్టభద్రులు నిరుద్యోగులు, ఉద్యోగులను బిఆర్ఎస్ ప్రభుత్వం ఎలా మోసం చేసిందో ప్రజలందరికీ తెలుసు అన్నారు. పోటీ పరీక్షలను నిర్వహించిన క్రమంలో పేపర్లు లీక్ చేసిన చరిత్ర బిఆర్ఎస్ పార్టీదని, పాన్ షాపులు, జిరాక్స్ సెంటర్లలో పోటీ పరీక్షల పేపర్లు అమ్మిన చరిత్ర బిఆర్ఎస్ పాలనలో జరిగిందని గుర్తు చేశారు. బిజెపి పార్టీతో బిఆర్ఎస్ లోపాయికారి ఒప్పందం కుదుర్చుకొని పార్లమెంట్ ఎన్నికల్లో అమ్ముడుపోయినట్లు మరోసారి అమ్ముడు పోవడానికి సిద్ధమైందన్నారు. పదేళ్లలో ఉపాధ్యాయులకు ప్రమోషన్లు లేవని దుయ్యబట్టారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత జాబ్ క్యాలెండర్ ఏర్పాటు చేసి, గ్రామం తప్పకుండా ఉద్యోగాలను భర్తీ చేసే ప్రక్రియ సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో జరుగుతుందన్నారు. చొప్పదండి నియోజకవర్గం లోని ప్రతి కాంగ్రెస్ కార్యకర్త ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకొని కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. పార్టీ కోసం పనిచేసిన ప్రతి కార్యకర్తను గుర్తుంచుకుంటామని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రాధాన్యత కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్సీ ఎన్నికలను మొదలుకొని స్థానిక సంస్థల ఎన్నికల వరకు రాష్ట్రంలో ఎగిరేది కాంగ్రెస్ పార్టీ జెండానే కానీ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ జాగిరపు రజిత శ్రీనివాస్ రెడ్డి, కురిక్యాల సింగిల్ విండో చైర్మన్ వెలిచాల తిర్మల్ రావు, పుల్కం నరసయ్య, మాజీ వైస్ ఎంపీపీ రాజగోపాల్ రెడ్డి, వేముల భాస్కర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ముత్యం శంకర్, చొప్పదండి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు వొడ్నాల యగ్నేష్, తోట సంధ్యా కరుణాకర్, దుబ్బాసి బుచ్చయ్య, బుర్గు గంగన్న, కర్ర విద్యాసాగర్ రెడ్డి,దోర్నాల శ్రీనివాసరెడ్డి, సత్తు కనుకయ్య, పద్నాల రాజన్న, చక్రపాణి,అట్ల శేఖర్ రెడ్డి, రోహిత్ రెడ్డి, మల్లేశం చందు, మధు, శంకరయ్య, మ్యాక వినోద్,తదితరులు పాల్గొన్నారు

## క్రిమినల్ చట్టలున్నా అమలులో తాత్సారం

# ప్రభుత్వాల వైఫల్యం వల్లే ప్రజలకు అన్యాయం

### - సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి



ఉమ్మడి మెదక్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 13, (తెలంగాణ పత్రిక): దేశంలో పరిపాలకులు సగానికి పైగా ప్రజల ఓట్లతో గెలిచాక ప్రజల గోడు పట్టని వాళ్ళు ఉండటం వల్ల ప్రజలు నష్ట పోతున్నారని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి అన్నారు. గురువారం హుస్నాబాద్ పట్టణంలోని అనభేరి సింగిరెడ్డి అమరుల భవన్ లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ప్రకారం ప్రభుత్వ అధికారులను పాలకులు పని చేయనివ్వడం లేదని అనేక క్రిమినల్ చట్టాలు ఉన్నప్పటికి పాలకుల పనితీరు వల్ల చట్టాలు అమలులో నిర్లక్ష్యం చేయడంతో ప్రజలకు అన్యాయం జరుగుతోందని చాడ వెంకటరెడ్డి ఆవేదన వ్యక్తంచేశారు. పార్లమెంటులో ఉన్న ప్రజా ప్రతినిధులు సగానికిపైగా నేరచరిత్ర ఉన్న వాళ్లే ఉన్నారని వారి మూలంగానే ప్రభుత్వ అధికారులు చట్టాలను అమలు చేయకుండా సరిగ్గా పని చేయడం లేదని, అందువల్లే ప్రజలకు అన్యాయం జరుగుతుందని చాడ వెంకటరెడ్డి అభిప్రాయం వ్యక్తం చేశారు. దేశంలో నరేంద్ర మోడీ కొత్త చట్టాలు తీసుకోచ్చి ప్రజలకు మేలు చేస్తారని ప్రజలకు ఏమాత్రం నమ్మకం లేదని ఆయన అన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలో మధ్యా హ్న భోజనం చేస్తున్న వంట మనుషులైన పేదలకు నెల నెలా బిల్లులు అందకుండా కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల వేతనాలు పెండింగ్ లో ఉన్నాయని భారత రాజ్యాంగం ప్రకారం కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు ఎందుకని వివిధ రంగాల్లో పనిచేస్తున్న కార్మికులను ప్రభుత్వ ఉద్యోగాలుగా గుర్తించి ఎందుకు న్యాయం చేయడం లేదని ప్రభు త్వాన్ని ప్రశ్నించారు. సంక్షేమ పథకాల ఎర చూపి ప్రజలను ఆకర్షిం చడానికి అనేక వాగ్దానాలు చేసి అమలులో పాలకులు వైఫల్యం చెందడం వల్ల ప్రజలు నష్ట పోతున్నారని పాలకులను చాడ వెంకటరెడ్డి ప్రశ్నించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎక్కువ సీట్లు గెలిపించు కునేందుకు ప్రతి కార్యకర్త నాయకులు నిర్విరామంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి మంద పవన్, తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు బోయిని అశోక్, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గడిపె మల్లేశ్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు జాగీర్ సత్య నారాయణ, యెడల వనేష్, అక్కన్నపేట కోహెడ మండలాల సిపిఐ కార్యదర్శులు కొమ్ముల భాస్కర్, ముంజ గోపి, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు అయిలేని సంజీవరెడ్డి, ఎగ్గోజు సుదర్శన్, బొజ్జపురి రాజు, భారత జాతీయ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు గూడ పద్మ, ఎఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి జెరిపోతుల జనార్ధన్, రైతుసంఘం నాయకులు జంగ విజయ, కాల్వల ఎల్లయ్య, సిపిఐ మండల నాయకులు అయిలేని మల్లారెడ్డి, పొదిల కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## నల్లగొండ శ్రీలక్ష్మినృసింహ స్వామి రథోత్సవం





కొడిమ్యాల ఫిబ్రవరి 13. తెలంగాణ పత్రిక..జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం నల్లగొండ గ్రామంలో వెలసిన లక్ష్మీ నరసింహస్వామి కళ్యాణం (జాతర)బ్రహ్మోత్సవాలలో భాగంగా మాఘ పూర్ణిమ బుధవారం రోజు స్వామివారిని లక్షల సంఖ్యలో భక్తులు పాల్గొని దర్శనం చేసుకుని మొక్కులు చెల్లించుకున్నారు రథోత్సవం అంగరంగ వైభవంగా,జరిగింది. ఇరువైపుల భక్తులు రతాన్ని తాళ్లతో లాగగా ప్రజలు కోళ్లను రథం పైకి విసిరి వేస్తూ వారు మొక్కులు చెల్లించుకున్నారు. రథం తిరుగుట పూర్ణాహుతి చక్రతీర్థం పుష్పయాగం ఎదురుకోళ్ల దేవతోధ్యాసన తదితర కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు.స్వామి వారి బ్రహ్మోత్సవాలకు చుట్టుపక్క గ్రామాల ప్రజలు వేలాదిగా తరలివచ్చి ఈ ఉత్సవంలో పాల్గొన్నారు. ప్రతీ సంవత్సరం లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు ఐదు రోజులపాటు అంగరంగ వైభవంగా జరుగుతాయని.ఈ బ్రహ్మోత్సవాలకు ఇతర వివిధ జిల్లాల నుండి వేలాది మంది భక్తులు తరలివచ్చి స్వామివారికి మొక్కులు చెల్లించుకుంటారని ఆలయ ఈ.వో.ఉదుతల వెంకన్న అన్నారు. పోలీసులు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి బందోబస్తు నిర్వహించారు.శ్రీ లక్ష్మి నర్సిమ్మ స్వామి దేవస్థానం నల్లగొండ శ్రీ స్వామి వారి రాథోస్తం సందర్భంగా టెక్కట్లు ద్వారా ఆదాయం 224472=00 వచ్చినది.ఈ కార్యక్రమంలో ఆలయ ఈ.ఓ.ఉదుతల వెంకన్న, ఆలయ సిబ్బంది, ఆలయ ప్రధాన అర్చకులు కంజర్ల శ్రీనివాసచార్యులు, అర్చక సిబ్బంది, బందోబస్తు నిమిత్తము మల్యాల సీఐ నీలం రవి, స్థానిక ఎస్సై సందీప్, పోలీస్ సిబ్బంది, పెద్ద సంఖ్యలో భక్తులు, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## ఫీజు రీయింబర్స్‌మెంట్

# బకాయిలు వెంటనే చెల్లించాలి

### - టీఎస్ఎస్ఓ రాష్ట్ర అధ్యక్షుడు ఎం. లక్ష్మీ నివాస్



షాద్‌నగర్ జూనియర్ కళాశాల విద్యార్థులతో టీఎస్ఎస్ఓ నేతల సమావేశం తెలంగాణ పత్రిక /షాద్‌నగర్, రాష్ట్రంలోని విద్యార్థుల సమస్యలను ప్రభుత్వం పూర్తిగా పట్టించుకోకుండా కాలయాపన చేస్తోందని, తెలంగాణ సామాజిక స్టూడెంట్ ఆర్గనైజేషన్ (టీఎస్ఎస్ఓ) రాష్ట్ర అధ్యక్షుడు ఎం. లక్ష్మీ నివాస్ విమర్శించారు.షాద్‌నగర్ జూనియర్ కళాశాలలో విద్యార్థులతో మాట్లాడిన ఆయన, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు తక్షణమే విడుదల చేయాలని, లేకుంటే టీఎస్ఎస్ఓ రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడుతుందని హెచ్చరించారు.విద్యార్థులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయడం లేదు. స్కాలర్‌షిప్‌లు విడుదల చేయడంలో జాప్యం,మెస్ %ు% కాస్మొటిక్ చార్జీలు మంజూరు చేయడం లేదూ,గురుకులాల్లో నాణ్యమైన భోజనంఅందడం లేదు, ఫుడ్ పాయిజనింగ్ ఘటనలు పెరుగుతున్నాయి.యూనివర్సిటీలకుప్రత్యేకబడ్జెట్ కేటాయించకపోవడం. సెల్ఫ్-ఫైనాన్స్ కోర్సులను రెగ్యులర్ చేయకపోవడం వల్ల విద్యార్థులపై అదనపు భారం. కార్పొరేట్ కళాశాలల్లో ఫీజుల దోపిడీని అరికట్టడంలో ప్రభుత్వం విఫలం.ప్రభుత్వ పాఠశాలల్లో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయకపోవడం విద్యా శాఖకు మంత్రి లేకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని చూపిస్తోంది "కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విద్యార్థుల సంక్షేమం కోసం ఎన్నుకున్నాం. కానీ, వారి సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం చూపుతోంది," అని లక్ష్మీ నివాస్ ఆరోపించారు. విద్యా రంగ సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే, టీఎస్ఎస్ఓ పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలను చేపడుతుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో టీఎస్ఎస్ఓ మండల కమిటీ సభ్యుడు సంపత్, విద్యార్థులు, ఇతర నేతలు పాల్గొన్నారు.

## పెద్దమ్మ గుడి నందు మంత్రి పొంగులేటికి స్వాగతం

### స్వాగతం పలికిన.రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల.



కొత్తగూడెం ఆర్సి ఫిబ్రవరి 13 (తెలంగాణ పత్రిక)భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం పరిధిలోని జగన్నాధపురంలో ఓ ప్రైవేట్ ఫంక్షన్ కు హాజరైన,రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి,కి,రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు స్వాగతం పలికారు.ములకలపల్లి మండల మాజీ జెడ్ పి టి సి, బత్తుల అంజి సోదరులు బత్తుల దుర్గారావు, కుమార్తె వివాహం స్థానిక కనకదుర్గ ఫంక్షన్ హాల్-1 లో జరిగిన సందర్భంగా పొంగులేటి, హాజరయ్యారు. ఈ సందర్భంగా,కొత్వాల,తోపాటు పాల్వంచ కాంగ్రెస్ నాయకులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో,పాల్వంచ మాజీ జడ్పిటిసి యర్రంశెట్టి ముత్తయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న, కాంగ్రెస్ నాయకులు వై, వెంకటేశ్వర్లు, మహీపతి రామలింగం, దారా చిరంజీవి, వాసుమల్ల సుందర్ రావు, సందు ప్రభాకర్, కాపర్తి వెంకటాచారి, తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థినీ విద్యార్థులకు ఉచిత పెన్నుల పంపిణీ

### సోల్జర్‌కి గన్ను ఎంత ముఖ్యమో స్టూడెంట్ కి పెన్ను అంతే ముఖ్యం



కొడిమ్యాల ఫిబ్రవరి 13:తెలంగాణ పత్రిక.సోల్జర్ కి గన్ను ఎంత ముఖ్యమో స్టూడెంట్ కి పెన్ను అంతే ముఖ్యం అనే నినాదంతో చిలుకూరి బాలాజీ ఆలయ ప్రధాన అర్చకులు సురేష్ ఆత్మారాం మహరాజ్ సహకారంతో తేదీ 13/02/2025 గురువారం రోజున ఉదయం ఎనిమిది గంటలకు శ్రీరామ దేవాలయం శ్రీరాం నగర్ కాలనీ, శాతవాహన యూనివర్సిటీ పక్కన ఉన్న దేవాలయంలో వేద పండితుల ఆశిర్వాదాలతో పెన్నుల కార్యక్రమం ప్రారంభం. మొదట కారా?నాగడ్డ ప్రభుత్వ పాఠశాలలలో ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ చారి సహకారంతో నంది శ్రీనివాస్ అధ్యక్షతన పదవ తరగతి చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసం, పరీక్షలకు సూచనలు సలహాలు ఇచ్చి అనంతరం ఉచితంగా పెన్నుల పంపిణీ చేయడం జరిగింది. అనంతరం సుభాష్ నగర్ ప్రభుత్వ పాఠశాలలో పెన్నుల పంపిణీ చేయడం జరిగింది.తెలంగాణ శ్రీనివాసుల సేవా సంస్థ వ్యవస్థాపక చైర్మన్ వూట్కూరి శ్రీనివాస్ రెడ్డి, సభ్యులు ఇజ్జగిరి శ్రీనివాస్, దూస శ్రీనివాస్, నంది శ్రీనివాస్, గట్టు శ్రీనివాస్, పైడ శ్రీనివాస్, పెద్ది శ్రీనివాస్, చొక్కారపు శ్రీనివాస్, నార్ల శ్రీనివాస్ మొదలగు వారు పాల్గొన్నారు.

## మహిళా శిశు సంక్షేమ శాఖకు భాగ్య భార్గవిలు



వట్టి పల్లి తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 13వట్ పల్లి మండలం,లో లోని కేరూర్ గ్రామం లోఇద్దరు అనాధ బాలికలను 1) భాగ్య 2) భార్గవి..లను జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ, జిల్లా పరిరక్షణ విభాగం సంగారెడ్డి నుండి సందర్శించి ఇద్దరు బాలికలను మిషన్ వాత్సల్య పథకం ద్వారా నెలకు రూ"4000/- లు అందిస్తామని చెప్పడం జరిగింది. ఈనెల 06 తేదీన కెరూర్ గ్రామానికి చెందిన బురగళ్ళ బూదెమ్మ అనారోగ్యంతో మరణించగా. ఆమెఇద్దరు కుమార్తెలు అనాధలుగా అయ్యారు. ఆ బాలికలకు చేయూతనివ్వడానికి జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ సిబ్బంది కేరుర్ గ్రామాన్ని సందర్శించి బాలికల పెద్దమ్మ బంధువులు మరియు గ్రామ మాజీ సర్పంచ్ తో మాట్లాడి ఇద్దరు బాలికలకు సంగారెడ్డిలోని బాలసాధనంలో ఆశ్రమం కల్పిస్తామని తెలుపడం జరిగింది. ఆ బాలికల పెద్దమ్మ పెంటమ్మ ఒక వారం రోజుల తర్వాత ఇద్దరు పిల్లలను సంగారెడ్డిలోని బాలసధనం కు పంపిస్తామని తెలపడం జరిగింది.

## సంక్షేమాలకు ఆకర్షితులై 19 మంది

# మావోయిస్టులు ఎస్పి ఎదుట లొంగుబాటు



భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి ఫిబ్రవరి 13 (తెలంగాణ పత్రిక)భద్రాద్రి జిల్లా పోలీసులు ఎదుట 19 మంది మావోయిస్టు సభ్యులు గురువారం నాడు లొంగిపోయారు.దీనికి సంబంధించిన వివరాలను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు భద్రాచలం ఏ ఎస్ పి కార్యాలయంలో విలేకరుల సమావేశంలో వివరించారు.జిల్లా పోలీసులు సిఆర్పిఎఫ్ బెటాలియన్లు 81,141, ఆదివాసి గిరిజనుల కోసం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమం తదితర కార్యక్రమాలకు ఆకర్షితులై జనజీవన స్రవంతిలో కలవాలని నిర్ణయించుకొని 19 మంది లొంగిపోయినట్టు ఎస్పీ వెల్లడించారు.చత్తీస్గడ్ కాంకేర్ జిల్లా చెందిన నరోటి మనీష్,బీజాపూర్ జిల్లాకు చెందిన మడవి నంద,మడవి హడమ,పోడియం సమ్మయ్య, పోడియం నగేష్,పోడియం అడుమా,సోడి హరిజన్,మడకం ఉంగ,కుంజం మాస,మీరుగం సుక్కయ్య,మడవి ఇడుమయ్యా, సల్వం వెంకట్,సెల్వం శంకర్, సుఖమా జిల్లాకు చెందిన మడవి కొస,శూల,సోడి ఇడుమా,మడకం దేవి,కలుమ అయిత, దంతే వాడకు చెందిన మడవి హండా లు పోలీసుల ఎదుట లొంగిపోయారు.జనవరి లో జిల్లా పోలీసులు చర్ల లో లొంగిపోయిన మావోయిస్టు కుటుంబ సభ్యులతో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనం లో లొంగుబాటు వల్ల కలిగే ప్రయోజనాలు తెలుసుకుని, ప్రభుత్వం అందించే పథకాల వల్ల లబ్ది పొందాలని నిర్ణయించుకుని వీరు లొంగిపోయినట్లు ఎస్పీ వెల్లడించారు. జనవరి లో 22మంది లొంగిపోయారు. సామావేశం లో అదనపు ఎస్పీ ఆపరేషన్స్ పరితోష్ పంకజ్,ఏ ఎస్పీ విం్రకాంత్ కుమార్ సింగ్, ప్రీత్, 141బెటాలియన్ సెకండ్ ఇన్ కామండెంట్, రాజేష్ ధోగ్ర 81బెటాలియన్ డిప్యూటీ కమాండెంట్, మణుగూరు డి ఎస్పీ రవీందర్ రెడ్డి, దుమ్ముగూడెం సీఐ అశోక్, చర్ల సీఐ రాజువర్మ, అశ్వాపురం సీఐ అశోక్ రెడ్డి పాల్గొన్నారు.

## సమ్మక్క సారలమ్మను

### దర్శించుకున్న మంత్రి సీతక్క, ఎమ్మెల్యే పాయం





పినపాక, పిబ్రవరి 13,(తెలంగాణ పత్రిక )భద్రాది కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండలం చిరుమల్ల గ్రామంలో సమ్మక్క సారలమ్మ జాతర అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు.ఈజాతర మహోత్సవంలో మంత్రి ధనసరి సీతక్క, ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు గురువారం పాల్గొన్నారు. వారు సమ్మక్క సారలమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో వస్తారని అంచనా వేసిన ఆలయ కమిటీ వారికి ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చూస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలోహా నిర్వాహకులు చందా లింగయ్య దొర, కరకగూడెం మండల అధ్యక్షుడు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్, పినపాక నియోజకవర్గం టిపిసిసి అధ్యక్షులు డా చందా సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు..

## బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించండి




నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి13:- బీజేపీ టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్కా కొమరయ్యను గెలిపించాలని మాజీ ఎమ్మెల్యే ఎన్ వీఎస్ఎస్ ప్రభాకర్, మహిళా మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యులు విజయ కోరారు. గురువారం పార్టీ జిల్లా కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పార్టీ గెలుపు కోసం కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలన్నారు. ప్రతి ఒక్కరిని వ్యక్తిగతంగా కలిసి ప్రచారం చేయాలన్నారు. సమావేశంలో జిల్లా అధ్యక్షుడు దినేష్ కులాచారి, కొండ ఆశన్న తదితరులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్ ను అపహరించిన గుర్తు తెలియని వ్యక్తులు



కొండపాక, ఫిబ్రవరి 13,(తెలంగాణ పత్రిక):సిద్దిపేట జిల్లా కొండపాక మండల పరిధిలోని రాంపల్లి గ్రామంలో నివాసం ఉంటున్న వ్యక్తి బొమ్మ నర్సింహులు కు చెందిన ట్రాక్టర్ టిఎస్36జె 4052 రిజిస్ట్రేషన్ నంబర్ గల ట్రాక్టర్ ను గుర్తుతెలియని వ్యక్తులు బుధవారం రాత్రి చోరీ చేశారు. గురువారం రోజు మాదిరిగానే తన వ్యవసాయ బావి దగ్గరికి వెళ్లి చూడగా ట్రాక్టర్, ట్రాలీతో సహా అపహరించడం జరిగిందని బాధితుడు గుర్తించారు. స్థానికుల సహాయంతో ఎంత వెతికిన ప్రయోజనం లేకుండా పోయింది. వెంటనే త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ కి వెళ్లి కేసు నమోదు చేశారు. ఇట్టి ట్రాక్టర్ ఎవరికైనా కనిపిస్తే 8897926272.. 9959656095 నెంబర్లకు సమాచారం ఇవ్వగలరని బాధితుడు కోరుతున్నాడు.

## అదృశ్యమైన వ్యక్తి శవమై తేలాడు



కథలపూర్ తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 13ఐదు రోజులు క్రితం కనపడకుండా పోయిన వ్యక్తి వ్యవసాయ బావిలో శవమై తేలాడు స్థానికుల ద్వారా సమాచారం అందుకున్న కథలాపూర్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతుడు జక్కుల సాయికుమార్ (30 )గా గుర్తించారు మృతుడు బంధువులు తెలిపిన వివరాల ప్రకారం నిర్మల్ జిల్లా ఖానాపూర్ కు చెందిన సాయికుమార్ కథలాపూర్ మండలం పోసానిపేట గ్రామానికి చెందిన యువతని పెళ్లి చేసుకున్నాడు ఇటీవల పోసానిపేట గ్రామానికి వచ్చిన సాయికుమార్ ఐదు రోజుల క్రితం నుండి కనపడకుండా పోయాడు దీంతో అతని మామ మొగుల్ల రాజమల్లయ్య స్థానిక పోలీస్ స్టేషన్లో మా అల్లుడు మిస్సింగ్ అయినట్లు ఫిర్యాదు చేశారు ఈ క్రమంలో గురువారం ఉదయం సాయికుమార్ డెడ్ బాడీ గ్రామంలోని ఓ వ్యవసాయ బావిలో లభించింది కాగా మృతుడి బంధువులు సాయికుమార్ మృతి పట్ల అనుమా నాలు వ్యక్తం చేస్తున్నారు కాగా వి మృతి పై పూర్తి వివరాలు తెలల్సి ఉంది

## కేజీబీవీ విద్యార్థినిలకు బ్యాగ్స్ వితరణ



కోటగిరి తెలంగాణ పత్రిక పిబ్రవరి 13.కోటగిరి మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాల విద్యార్థినిలకు, నోట్ బుక్స్ ,బ్యాగ్స్, పెన్స్ , పరీక్ష ప్యాడ్స్, వాటర్ బాటిల్స్ ను హెల్పింగ్ హాండ్స్ బృందం వారి ఆధ్వర్యంలో, గురువారం విద్యార్థినిలకు అందజేశారు.పోతంగల్ ఎంఈఓ శంకర్, కేజీబీవీ పాఠశాల ఇంచార్జ్ రూప విఠలేశ్వర్,నరేష్ రెడ్డి , స్వరాజ్, సుభాష్, షిండే శివ, గంగప్రసాద్, షిండే మహేష్, పాఠశాల విద్యార్థినిలు పాఠశాల ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## మదర్ తెరిసా స్కూల్లో బస్సు డ్రైవర్ల తో కూలి పని చేపిస్తున్న మదర్ తెరిసా యజమాన్యం

తెలంగాణ పత్రిక ఫిబ్రవరి13 దండేపల్లి దండేపల్లి మండలంలోని కన్నెపల్లి గ్రామంలో మదర్ తెరిసా పాఠశాలలో డ్రైవర్లను కూడా కూలీగా పని చేపిస్తున్న మదర్ తెరిసా యజమాన్యం స్కూల్ పిల్లలను ఎంత జాగ్రత్తగా వహిస్తూ డ్రైవర్వ్యక్తి ప్రొద్దున నుండి సాయంత్రం వరకు అమ్మ నాన్నలకు అప్పచెప్పే వరకు బాధ్యత వహిస్తున్న డ్రైవర్ అన్న రేపు రాబోయే రోజుల్లో పిల్లలకు ఎలాంటి ప్రమాదాలు జరిగిన స్కూల్ యజమాన్యం బాధ్యత వహిస్తూ ఉండాలని కోరుకుంటున్న డ్రైవర్లు పై అధికారులు చర్యలు తీసుకోవాలంటున్న మదర్ తెరిసా డ్రైవర్లు,,

## మహాదేవుని బ్రహ్మోత్సవాల గోడ పత్రికను ఆవిష్కరించిన మాజీ మంత్రి.....

నంగునూరు, ఫిబ్రవరి 13 (తెలంగాణ పత్రిక):మహా శివరాత్రి ఉత్సవాలలో భాగంగా నిర్వహించే సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం ఖాతా మహాదేవ స్వామి బ్రహ్మోత్సవాల గోడ పత్రికను మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు గురువారం ఆవిష్కరించారు. శివరాత్రి రోజున జరిగే ఉత్సవాలకు రావాలని ఆలయ కమిటీ చైర్మన్ కాచం సూర్య ప్రకాష్ ఆధ్వర్యంలో ఆలయ కమిటీ సభ్యులు హరీశ్ రావు ఇంటికి వెళ్లి ఆహ్వాన పత్రిక అందించారు. ఈ సందర్భంగా ఉత్సవాలకు సంబంధించిన గోడ పత్రికను హరీశ్ రావు చేతుల మీదుగా ఆవిష్కరిం చారు. హరీశ్ రావు మాట్లాడుతూ తెలంగాణలో బీ ఆర్ ఎస్ ప్రభుత్వ హాయంలోనే దేవాలయాలు అభివృద్ధి చెందాయని తెలిపారు. తెలంగాణ ఉద్యమ నేత మాజీ సీఎం కేసీఆర్ ప్రత్యేక కృషి మేరకు గ్రామంలోని విశాలమైన బండపై వెలసిన మహాదేవుని ఆలయ అభివృద్ధికి ఎంతో కృషి చేశామని తెలిపారు. ఖాత గ్రామంలోని ఆలయ పునర్నిర్మాణం తర్వాత ప్రతి ప్రతి ఏడాది ఉత్సవాల్లో పాల్గొంటున్న



తాను ఈసారి కూడా తప్పకుండా హాజరవుతానని హరీష్ రావు ఆలయ కమిటీ సభ్యులకు హామీ ఇచ్చారు. మంత్రిని కలిసిన వారిలో మాజీ సర్పంచ్ లు దశమంత రెడ్డి, అరేపల్లి రాములు, నాయకులు భగవాన్ రెడ్డి, రాజయ్య, పరమేశ్వర్, గణేష్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# అసత్య ప్రచారాలు చేయడం తగదు

### -టిఆర్ఎస్ నాయకులకు టిపిసిసి సంయుక్త కార్యదర్శి సూచన



నంగునూరు, ఫిబ్రవరి 13 (తెలంగాణ పత్రిక):బీఆర్ఎస్ పార్టీ ప్రజల్లో ఉనికి కొల్పోంతుందనే భయంతో ఆ పార్టీ నాయకులు అసత్య ప్రచారాలకు పాల్పడుతున్నారని టిపిసిసి సంయుక్త కార్యదర్శి దేవులపల్లి యాదగిరి ఆరోపించారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం నాగరాజుపల్లిలో గురువారం కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. పైలెట్ ప్రాజెక్ట్ గా ఎంపిక చేసిన గ్రామాలలో అర్హులైన ప్రతి ఒక్కరికీ రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల మంజూరు పథకాలను పూర్తి స్థాయిలో అమలు చేయడం జరిగిందని అన్నారు. గ్రామాల్లో బీఆర్ఎస్ కార్యకర్తలు చేస్తున్న తప్పుడు ప్రచారాలను ఎవరు నమ్మవద్దని దేవులపల్లి యాదగిరి కోరారు.

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడాన్ని బిఆర్ఎస్ నాయకులు జీర్ణించుకోవడం లేదన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఉనికిని కొల్పోంతుందనే భయంతో తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం నాగరాజుపల్లి గ్రామంలో అధికారులచే అర్హులను గుర్తించి నాలుగు పథకాలను జనవరి 26న ప్రారంభించిందన్నారు. అర్హులైన వారికి నాలుగు పథకాలకు చెందిన ప్రొసీడింగ్స్ ను అధికారుల చేతుల మీదుగా పంపిణీ చేసి, పథకాలను 100 శాతం అమలు పర్చడం జరిగిందని పేర్కొన్నారు.

అయినప్పటికీ కొందరు కావాలని బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అసత్య ప్రచారాలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు చేస్తున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్ కార్యకర్తలు కావాలని సోషల్ మీడియా ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వంపై అసత్య ప్రచారాలు చేయడం సరైన విధానం కాదన్నారు. ప్రజలకు కాంగ్రెస్ పథకాలను పూర్తి స్థాయిలో అందించే విధంగా బీఆర్ఎస్ నాయకులు చూడాలే తప్ప ఇలాంటి తప్పుడు ప్రచారాలకు పాల్పడవద్దని సూచించారు. ఇప్పటికైనా బీఆర్ఎస్ నాయకులు తప్పుడు ప్రచారాలను మానుకోవాలని హెచ్చరించారు. బీఆర్ఎస్ చేస్తున్న తప్పుడు ప్రచారాలను ప్రజలు తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు ఎనగందుల యాదగిరి, చెలికాని యాదగిరి, నాగరాజు, శ్రీనివాస్, మహిపాల్ రెడ్డి, చేర్యాల బాలయ్య, లింగం, శ్రీనివాస్, రాజు, బాలయ్య, సాయిలు, భాస్కర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## మల్లీడి నర్సయ్యకు ఘన నివాళులు అర్పించిన మాజీ ఎంపీ నామ

(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా ఫిబ్రవరి 13): ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ నాయకులు, కూసుమంచి మండలం చేగొమ్మ గ్రామ వాస్తవ్యులు మల్లీడి వెంకటేశ్వరరావు (వెంకన్న) తండ్రి నర్సయ్య ఇటీవల మరణించిన విషయం విధితమే కాగా ఆయన దశ దిన కర్మ గురువారం నాడు చేగొమ్మ గ్రామంలోని వారి స్వగృహం నందు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు తో పాటు పలువురు బిఆర్ఎస్ నాయకులు, వివిధ పార్టీలకు చెందిన నాయకులు, మల్లీడి కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులు పాల్గొని నర్సయ్య చిత్ర పటానికి పూలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం మల్లీడి వెంకన్న కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో నామ క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్, బిఆర్ఎస్ నాయకులు కనకమేడల సత్యనారాయణ, కూసుమంచి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు వేముల వీరయ్య, ఆసిఫ్ పాషా, ఖమ్మం రూరల్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బెల్లం వేణు గోపాల్, ఖమ్మం రూరల్ మాజీ జడ్పీటీసీ వరప్రసాద్, ముదిగొండ మాజీ ఎంపీపీ సామినేని హరిప్రసాద్, మాజీ డీసీసీబీ డైరెక్టర్ ఇంటూరి శేఖర్, కూసుమంచి మండల మాజీ సర్పంచ్ లు కొండపల్లి వెంకటేశ్వర్లు,



బిక్యా నాయక్, కిషన్ నాయక్, శ్రీను నాయక్ ల తో పాటు బానోతు బాలకృష్ణ, తంగెళ్ల బుచ్చిబాబు, వైరా రూరల్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వర్లు, గోడ్డేటి మాధవరావు, మోరంపూడి ప్రసాద్ రావు, కోటేశ్వర రావు, మహిళా నాయకురాలు అలివేలమ్మ, నామ సేవ సమితి సభ్యులు తాళ్లూరి హరీష్, రేగళ్ళ కృష్ణ ప్రసాద్ (కేపి), కంచర్ల నాగేశ్వరరావు, సింగవరపు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 20 న హైదరాబాద్ ఇందిరాపార్క్ ధర్నాను జయప్రదం చేయండి



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి 13కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చే ముందు తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన ఆరు హామీలను అమలు చేయాలని కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ 2025 ఫిబ్రవరి 20 న సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో సుందరయ్య పార్క్ నుంచి ఇందిరాపార్క్ వరకు ప్రదర్శన,ఇందిరాపార్క్ వద్ద మహా ధర్నాను నిర్వహిస్తున్నామని అఖిల భారత రైతు.కూలీ సంఘం (ఏ ఐ కే ఎం ఎస్) రాష్ట్ర అద్యక్షులు మామిడాల బిక్ష పతి ప్రజలను,రైతు.కూలీలను కోరారు.ఆలేరు లో ధర్నాకు సంబంధించిన గోడ ప్రతులను ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా బిక్ష పతి మాట్లాడుతూ,కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పద్నాలుగు నెలలు అవుతోన్నప్పటికి ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలం చెందుతుందని ఆరోపించారు.రైతులు పండించిన అన్ని రకాల వరి ధాన్యానికి అయిదు వందలు బోనస్ ఇవ్వకుండా సన్నాలకు మాత్రమే ఇవ్వడం సరైంది కాదని అన్నారు.గత బీ ఆర్ ఎస్ ప్రభుత్వం మాదిరిగానే నేటికీ రేషన్ కార్డులు ఇవ్వకుండా కాలయాపన చేస్తుందని,ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం నేటికీ కలగానే మిగిలిపోయిందని విమర్శించారు.ఈ కార్యక్రమంలో సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆర్.జనార్ధన్,డివిజన్ కార్యదర్శి ఇక్కిరి సహదేవ్, ఏ ఏ ఐ కే ఎం ఎస్ జిల్లా అధ్యక్షులు కల్లెపు అడవయ్య,ఉపాధ్యక్షులు చిర బోయిన రాజయ్య,ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి పద్మ సుదర్శన్, గడ్డం నాగరాజు, పీ వై ఎల్ జిల్లా అధ్యక్షులు మారుజోడు సిద్దేశ్వర్,నాయకులు చిర బోయిన కొమురయ్య,చింతకింది సత్యనారాయణ,వంగాల మధుసూదన్ రెడ్డి,బుడిగె లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు

## నిర్మలమ్మ నోట.. ఇందూరు మాట



నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి13:- కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ నిజామాబాద్(ఇందూరు) పేరును ప్రస్తావించారు. బడ్జెట్ సమావేశాల్లో భాగంగా గురువారం ఆమె రాజ్యసభలో మాట్లాడారు. తెలంగాణకు కేటాయించిన నిధుల గురించి వివరించారు. ఇందులో భాగంగా పసుపు బోర్డు అంశాన్ని గుర్తు చేశారు. నిజామాబాద్ లో పసుపు బోర్డు ఏర్పాటు చేసిన ఘనత మోదీ ప్రభుత్వానిదేనని పేర్కొన్నారు. అలాగే ఇందిరా గాంధీ గెలిచిన మెదక్ నియోజకవర్గంలో రైల్వే స్టేషన్ను ఏర్పాటుచేసింది కూడా తమ ప్రభుత్వమేననితెలిపారు. విభజన సమయంలో మిగులు బడ్జెట్తో ఉన్న తెలంగాణ ఇప్పుడుఅప్పులకుప్పగా మారిందన్నారు.

## ఎస్సారెస్పీ నీటితో చెరువులు నింపాలి. సిపిఎం మండల కార్యదర్శి సైదులు.



(తెలంగాణ పత్రిక): నెల్లికుదురు ఫిబ్రవరి 13: ఎస్సారెస్పీ నీటితో చెరువులు కుంటలు నింపాలని సిపిఎం మండల కార్యదర్శి ఇసంపల్లి సైదులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మండలంలోని శ్రీరాంసాగర్ కాల్వలను ఆయన గురువారం సందర్శించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.. వేసవి ఆరంభమైన దృష్ట్యా పంటలకు సాగునీరు, ప్రజలకు తాగునీటి కోసం సాగర్ జలాలను చెరువుల్లోకి విడుదల చేసినట్లయితే భూగర్భ జలాలు పెరుగుతాయన్నారు. చెరువు ద్వారా పంటలకు, బోర్ల బావుల ద్వారా సాగు,త్రాగునీరు లభిస్తుందన్నారు. కార్యక్రమంలో యాకయ్య, బిచ్చ,నర్సయ్య జనార్ధన్ పాల్గొన్నారు.

## ప్రమాణ స్వీకారానికి భారీ ర్యాలీతో బయలుదేరిన చీకటి కార్తీక్



భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి ఫిబ్రవరి 13 (తెలంగాణ పత్రిక)పాల్వంచ : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా గెలిచిన చీకటి కార్తీక్ హైదరాబాద్ గాంధీభవన్ లో ప్రమాణ స్వీకారం చేయనున్న సందర్భంగా పాల్వంచ కేశవాపురం పెద్దమ్మతల్లి గుడి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆశీస్సులు అందుకుని దాదాపు 150 కార్లతో భారీ ర్యాలీగా బయలుదేరి వెళ్ళారు. ప్రమాణ స్వీకారోత్సవానికి భారీ ర్యాలీతో బయలుదేరిన చీకటి కార్తీక్ బృందానికి మంత్రి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రవాణా శాఖ అధికారుల తనిఖీలు



నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి13:- ఆర్మూర్: పట్టణంలోనిఅంబేద్కర్ చౌరస్తాతో పాటు మామిడిపల్లిలో గురువారం రవాణా శాఖ జిల్లా అధికారి ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వాహనదారుల డ్రైవింగ్ లైసెన్స్, వాహన పత్రాలు, ఫిట్నెస్, ఇన్సూరెన్స్ పత్రాలను పరిశీలించారు. సరైన పత్రాలు లేని సుమారు 20 వాహనాలను సీజ్ చేశారు. తనిఖీల్లో ఆర్మూర్, నిజామాబాద్ ఎంవీఐలు వివేకానంద రెడ్డి, కిరణ్, సిబ్బంది పాల్గొన్నారు.

## ఇసుక డంపులు సీజ్.

పోతంగల్ తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 13 పోతంగల్ మండలంలోని కోడిచర్ల గ్రామ శివారులో 40 ట్రాక్టర్ల అక్రమ ఇసుక డంపులను తహసిల్దార్ గంగాధర్ సీజ్ చేశారు ఏలాంటి అనుమతులు లేకుండా ఇసుక తరలించి డంపులు నిలువ చేసినచో చట్ట రీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ ఇసుకను డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణ కొరకు పర్మిషన్లు ఇవ్వబడతాయని తహసిల్దార్ గంగాధర్ తెలిపారు.



## కరాటే వేణు కు మంత్రి పొంగులేటి అభినందన



(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా ఫిబ్రవరి 13): ఖమ్మం : ఇటీవల హైదరాబాద్ లో జరిగిన అంతర్జాతీయ కరాటే పోటీల్లో విజేతగా నిలిచిన ఖమ్మం నగరానికి చెందిన ప్రముఖ కరాటే మాస్టర్ వేణు ను తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అభినందించారు. ఆయన క్యాంప్ కార్యాలయంలో గురువారం కరాటే వేణుని శాలువతో ఘనంగా సత్కరించారు. లి

## కేసీఆర్ ట్రోఫీ వాలీబాల్ క్రీడలో రామఅంచ టీం విజయం



చిన్నకోడూరు, ఫిబ్రవరి 13, (తెలంగాణ పత్రిక):తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదినం సందర్భంగా చిన్నకోడూరు మండలంలో గురువారం కేసీఆర్ ట్రోఫీ నిర్వహించారు. అందులో భాగంగా వాలీబాల్ క్రీడలో రామంచ టీం విజయం సాధించింది.

## వి. ఎన్.ఆర్ సభను విజయవంతం చేయండి టీం వి. ఎన్. ఆర్. సభ్యుడు నీలం శ్రీనివాస్



వెల్గటూర్ ఫిబ్రవరి 13(తెలంగాణ పత్రిక )ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్, కరీంనగర్ పట్టభద్రుల ఎం. ఎల్. సి. కాంగ్రెస్ అభ్యర్థి వి. నరేందర్ రెడ్డి సభను ధర్మపురి లో స్థానిక బ్రాహ్మణ సంఘం లో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సభను నియోజకవర్గంలోని పట్టాబద్రులు హాజరై విజవంతం చేయాలనీ వి. ఎన్. ఆర్. టీం సభ్యులు నీలం కోరారు.అదే విదంగా వి ఎన్ ఆర్ ని అధిక మెజారిటీ తో గెలిపించాలని కోరడం జరిగింది.

## కూన శ్రీశైలం గౌడ్ ని కలిసిన కొంపల్లి మున్సిపల్ నూతన కమిషనర్ క్రిష్ణారెడ్డి



కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 13 (తెలంగాణ పత్రిక ప్రతినిధి):కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో తన నివాసం వద్ద మాజీ ఎమ్మెల్యే,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ని కొంపల్లి మున్సిపల్ నూతన కమిషనర్ క్రిష్ణారెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారుఅనంతరం కూన శ్రీశైలం గౌడ్ నూతన కమిషనర్ కి శుభాకాంక్షలు తెలియజేసి విధి నిర్వహణలో ప్రజలకు మరియు కొంపల్లి అభివృద్ధికి కృషి చేయాలని కోరారు ఈ సమావేశంలో కొంపల్లి మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ప్రశాంత్ గౌడ్,కొంపల్లి మాజీ సర్పంచ్ జిమ్మి దేవేందర్ పాల్గొన్నారు

## జహీరాబాద్ లో సేవా సమితి ఆదివారంలో అన్నదాన కార్యక్రమం

తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 13 జహీరాబాద్ నియోజకవర్గం లో గురువారం రోజు ఉదయం నుండి సాయంత్రం వరకు అన్నదాన సేవా సమితి జయరాబాద్ వారు అనాధలకు దిక్కులేని వారికి ఆకలితో ఉన్నవారికి సుమారు 70 మందికి అన్నదాన సేవా సమితి రెండు పూటలకు సరిపోయే స్వచ్ఛమైన వేడి వేడి అన్నం రొట్టెలు కూర పెరుగు ఇవ్వడం జరిగినది కార్యక్రమంలో పులిగడ్డ సంగప్ప కౌలాస్ విజయ్ కుమార్ గారూ పాండయ్య సార్ పాల్గొనడం జరిగినది









## గత 4 సంవత్సరాల నుంచి పని చేస్తున్న కార్మికులను తక్షణమే పర్మనెంట్ చేయాలి

- కార్మికులను పర్మనెంట్ చేయకుండా యజమాన్యం కార్మికుల శ్రమను దోచుకుంటున్న ఎంఆర్ఎఫ్ యజమాన్యం-కార్మికుల పట్ల యాజమాన్యం మొండి వైఖరి నశించాలి-పరిశ్రమ గేటు ముందు ఉదయం నుండి కార్మికుల ఆందోళన-ఆందోళనకు మద్దతు పలికిన సీఐటీయూ నాయకత్వం



(తెలంగాణ పత్రిక ప్రతినిధి సదాశివపేట ఫిబ్రవరి13)సదాశివపేట పారిశ్రామిక ప్రాంతంలో ఉన్న ఎంఆర్ఎఫ్ అంకినపల్లి పరిశ్రమ లో గత నాలుగు సంవత్సరాల నుంచి పనిచేస్తున్న కార్మికులను పర్మనెంట్ చేయాలని ఈరోజు ఉదయం నుండి పరిశ్రమ లో పరిశ్రమల గేటు ముందు ఆందోళన నిర్వహించడం కార్మికుల యొక్క న్యాయమైన డిమాండ్స్ ను సమస్యను పరిష్కరించాలని తక్షణమే కార్మికులను వెంటనే పర్మినెంట్ చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు వి ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు. ఈరోజు పరిశ్రమ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఆందోళన చేస్తున్న కార్మికులకు సిఐటియు సంపూర్ణ మద్దతు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ఎంఆర్ఎఫ్ (%ూ్రూూ%) పరిశ్రమలో గత నాలుగు సంవత్సరాల నుంచి పనిచేస్తున్న కార్మికులను తక్షణమే పెర్మనెంట్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు కార్మికులను తీసుకునేటప్పుడు 3 సంవత్సరాల తర్వాత పర్మనెంట్ చేస్తానని యజమాన్యం చెప్పి కార్మికులను తీసుకుంటుంది . నెలకు పదివేల రూపాయలు ఇచ్చి కార్మికులతో వెట్టి చాకిరి చేయించుకుంటుందన్నారు . ఈ కార్మికులు ఇప్పటికీ పని చేయపట్టి నాలుగు సంవత్సరాలు అయిన ఇంతవరకు పర్మినెంట్ చేయకపోవడం దుర్మార్గమన్నారు. దాదాపు 350 మంది ఈ విధంగా శ్రమదోపికి గురవుతున్న పరిస్థితి ఎంఆర్ఎఫ్ పరిశ్రమలో ఉంది అన్నారు ఈ కార్మికుల యొక్క వయసు 25 సంవత్సరాల లోపు ఉన్నారు యజమాన్యం వీరితో తీవ్రమైన పని చేయించుకుంటుంది అన్నారు వీరికి కనీసం కనీస వేతనం కూడా అమలు చేయకుండా తక్కువ జీతాలు ఇచ్చి పని చేయించుకుంటున్న ఎంఆర్ఎఫ్ యాజమాన్యంపై లేబర్ అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ పరిశ్రమలో ఎవరైనా కార్మికులు ఏదైనా సమస్య అడిగితే వెంటనే వారిని డ్యూటీ నుంచి తీసివేయడం యజమానురానికి అలవాటైపోయింది అన్నారు కార్మికుల యొక్క శ్రమతోనే యజమానియం విపరీతంగా లాభాలు అర్జిస్తుంది అన్నారు కార్మికుల సమస్యలు అడుగుతే మరుసటి రోజే గేటు దగ్గర ఆపేస్తున్నారు అన్నారు ఈ పరిశ్రమలో పనిచేస్తున్న కార్మికులకు సరైన సౌకర్యాలు చట్టపరమైన హక్కులు లేవు అన్నారు తక్షణమే ఎంఆర్ఎఫ్ యజమాన్యం గత నాలుగు సంవత్సరాల నుంచి పని చేస్తున్న కార్మికులను పర్మనెంట్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు ఈరోజు ఆందోళనలో పాల్గొన్న కార్మికులు రేపు ఎవరిని కూడా




డ్యూటీ ఆపకూడదని అన్నారు యధావిధిగా డ్యూటీకి వచ్చేటట్లు యజమాన్యం ప్రయత్నం చేయాలని ఆయన కోరారు యజమాన్యం కార్మికుల పట్ల కక్ష సాధింపు చర్యలను ఆపాలని ఆయన అన్నారు కార్మికులు చేస్తున్న పోరాటానికి సిఐటి సంఘం సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని రాబోయే కాలంలో వారి సమస్యల పరిష్కారం కోసం సిఐటియు ఎల్లవేళలా ముందంజలో ఉంటుందని ఆయన అన్నారు

## దశదినకర్మకు హాజరై చిత్రపటానికి నివాళులర్పించి మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి



నర్సంపేట ఫిబ్రవరి 13 (తెలంగాణ పత్రిక) దశదినకర్మకు హాజరై చిత్రపటానికి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే రేకంపల్లి గ్రామంలో నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి పర్య టించడం జరిగినది ఇటీవల మాజీ వార్డ్ మెంబర్ కానుగుల రాంబాబు తండ్రి కానుగుల నరసయ్య అనారోగ్యంతో మృతి చెందడం జరిగినది వారి కుటుంబాన్ని పరామర్శించి సంతాపం తెలియజేయడం జరిగినది. అలాగే ఈ మధ్యకాలంలో వివిధ యాక్సిడెంట్లో కాలు విరిగిన ఇసంపల్లి శీను, జన్ను అరుణ, పొన్నం వెంకన్న, సోమిడియా అరుణ్ వారిని పరామర్శించి వారి యొక్క యోగక్షేమాలు తెలుసుకొని కార్యకర్తలకు నేనున్నానని భరోసా నిచ్చిన మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి వారి ని పరామర్శించడం జరిగినది ఇట్టి కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సుకిన రాజేశ్వరరావు , జెడ్పి వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్ , నర్సంపేట మార్కెట్ మాజీ చైర్మన్ పొన్నం మొగిలి , ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మంద శ్రీనివాస్ , గ్రామ పార్టీ అధ్యక్షులు నీరటి మురళి , మాజీ ఎంపిటిసి రతన్ సోని , సీనియర్ నాయకులు కానుగుల రమేష్, తౌటు రవి, మాదారపు రమేష్ శానబోయిన నరసింహ స్వామి, వంశీ, వెంకటేష్ జాన్ను మనోజ్, సుధాకర్ మధుకర్ కన్ని యూత్ కార్యకర్తలు పాల్గొనడం జరిగినది

## వర్గల్ మండల కేంద్రాన్ని సందర్శించిన ఎస్ఐ కరుణాకర్ రెడ్డి



వర్గల్ ఫిబ్రవరి 13, (తెలంగాణ పత్రిక):రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా ప్రజలందరూ కలిసిమెలిసి ఉండాలని ఎన్నికలు వస్తుంటాయి పోతుంటాయి వాటిని అడ్డం పెట్టుకొని గొడవలకు దిగవద్దని శాంతియుత వాతావరణంలో ఎన్నికల నిర్వహించడానికి గ్రామస్తులు సహకరించాలని గౌరారం ఎస్సై కర్ణాకర్ రెడ్డి సూచించారు. ప్రజల రక్షణ సెన్సాఫ్ సెక్యూరిటీ గురించి సీసీ కెమెరాలు చాలా ముఖ్యమని, సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని, గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల జోలికి వెళ్ళవద్దని, ఆన్లైన్ మోసాల బారిన ఎవరు కూడా పడవద్దని తెలిపారు. ఎవరైనా సైబర్ నేరాల బారిన పడితే వెంటనే 1930 సైబర్ సెల్ జాతీయ హెల్ప్లైన్ నెంబర్ కు ఫోన్ చేసి ఫిర్యాదు నమోదు చేయాలని సూచించారు. గ్రామంలో ఎవరు కూడా బెల్ట్ షాప్ నడపవద్దని సూచించారు. గ్రామంలో ఎవరైనా చట్ట వ్యతిరేకమైన నిర్వహించినట్లయితే, ఎవరన్నా అనుమానాస్పదంగా కనిపించిన వెంటనే డయల్ 100 కు కాల్ చేయాలని సూచించారు.

## సద్గురు సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి ఉత్సవాలు

### ప్రభుత్వ ఉన్నత అధికారులకు ఆహ్వాన పత్రాలను అందజేత

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- ఫిబ్రవరి 13. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):- మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల కేంద్రంలో, శుక్రవారం రోజున జరిగే, సద్గురు సేవాలాల్ మహారాజ్ 286వ, జయంతి ఉత్సావాలలో పాల్గొనాలని, జిల్లా ఎక్సైజ్ అధికారి బాధవత్ కిరణ్ నాయక్, ఎక్సైజ్ సిఐ ఎన్. బిక్షపతి, గూడూరు సర్కిల్ ఇన్ స్ట్రక్చర్ జీడి. సూర్య ప్రకాష్, ఎస్ఐ బి. గిరిధర్ రెడ్డి, ఎంపీడీఓ. ఎర్ర వీరస్వామి, ఎంపీవో సత్యనారాయణ, అరవింద స్కూల్ కరస్పాండెంట్ పింగిలి శ్రీనివాస్ లకు ఆహ్వాన పత్రాన్ని అందజేసిన ఎన్ టి వి ఎస్, టి బి ఎస్ ఎఫ్. విద్యార్థి సంఘాల నాయకులు. బంజారాల ఆరాధ్య దైవం సంత్ శ్రీ సద్గురు సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి ఉత్సాహాల సందర్భంగా, గూడూరు మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ లో, ఈనెల 14వ తారీకు శుక్రవారం రోజున జరుగు సద్గురు సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి మహోత్సవం కార్యక్రమనికి విజయవంతం చేయాలని, గూడూరు ఉన్నతాధికారులకు ఆహ్వాన పత్రికను ఇచ్చారు.




ఈ సందర్భంగా ఎన్ టీవీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు బానోత్ రామన్న నాయక్, టీబీఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భూక్య సురేష్ నాయక్ లు మాట్లాడుతూ... గిరిజన లంబాడీ తండాలను చైతన్య పరచడంలో సద్గురు సేవాలాల్ మహారాజ్ కృషి మహోన్నతమైనదని, వారి అధ్యాత్మిక జీవన విధానం ఆచార కట్టుబాట్లు, భిన్నమైన పద్ధతులలో ఉండేవని, బంజారాల అచర కట్టుబాట్లను గౌరవించి, రాష్ట్ర ప్రభుత్వం గిరిజన బంజారాలను గుర్తించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో గిరిజన విద్యార్థి సంఘాల నాయకులు బానోత్ భాస్కర్ నాయక్, అజ్మీర సురేష్, భూక్య బన్సీలాల్, బానోత్ తరుణ్, దారావత్ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సారెస్పీ కెనాల్‌లో దూకి ఆత్మహత్య చేసుకున్న వృద్ధురాలు

ఎలిగేడు, ఫిబ్రవరి13, (తెలంగాణ పత్రిక)- ఎలిగేడు మండల్, సుల్తాన్ పూర్ గ్రామానికి చెందిన. పొన్నం కనుకమ్మ (78) ఆమెకు ఒక కొడుకు, ఇద్దరు కూతుర్లు సంతానం కాగా తన భర్త దాదాపు 30 సంవత్సరాల క్రితం పొన్నం కొమురయ్య చనిపోగా ముగ్గురు పిల్లలను పెంచి పెద్ద చేసి చదివించగా. దాదాపు మూడు సంవత్సరాల నుండి మతిస్థిమితం సరిగా లేక తనకు బ్రతకాలని లేదు చనిపోతా అని ఎవరిని కలిసిన చెప్పేది. అదే క్రమంలో ఈరోజు అనగా గురువారం రోజున మధ్యాహ్నం 12 గంటల సమయంలో సుల్తాన్ పూర్ గ్రామ శివారులోని ఎస్సారెస్పీ కెనాల్ వెంట అటు ఇటు తిరుగుతూ మతిస్థిమితం సరిగా లేక అట్టి కెనాల్ లో దూకగా పక్కన ఉన్న స్కూల్ పిఈటి టీచర్ మరియు అదే గ్రామానికి చెందిన కొండ తిరుపతి గౌడ్ అనువారు అతి కష్టం మీద



ఆమెను కాపాడి కొనఊపిరితో ఉన్న తనను ఇంటికి తీసుకెళ్లగా ఆమె కొద్దిసేపటికి చనిపోయిందని, మృతురాలి యొక్క కొడుకు అయినా పొన్నం మల్లయ్య ఇచ్చిన దరఖాస్తు మేరకు జూలపల్లి ఎస్సై సనత్ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టడం అయిందని తెలిపారు.

## మహంకాళి గూడెం లో తెలుగు బాప్టిస్ట్ చర్చ్ యొక్క సిల్వర్ జూబ్లీ ఘనంగా జరిగింది

పాలకీడు (సూర్యాపేట జిల్లా) తెలంగాణ పత్రిక ప్రతినిధి:- ఫిబ్రవరి 13పాలకీడు మండల కేంద్రం లోని మహంకాళి గూడెం లో తెలుగు బాప్టిస్ట్ చర్చ్ యొక్క సిల్వర్ జూబ్లీ ఘనంగా జరగడం జరిగింది.ఇట్టి చర్చ్ పండుగ సందర్భంగా చుట్టు పక్కల గ్రామాల ప్రజలు కులామతాలకు అతితంగా పండుగ లో పాల్గొనడం జరిగింది.చర్చి ప్రతిష్టదినోత్సవం సందర్భంగా స్థానిక పాస్టర్ డా : దేవపంగు సుధాకర్, పాస్టర్ అమ్మ కి శాలువాలతో, పూలదండలతో సన్మానం చెయ్యడం జరిగింది.అదేవిదంగా ఇట్టి పండుగ లో పాలకీడు మండలం తహసీల్దార్ కమలాకర్ పాస్టర్ సుధాకర్ దేవుని సేవలో 25 సంవత్సరములు పూర్తి అయిన సందర్భంగా, ఫిబ్రవరి 3వ తారీఖున కందుకూరు లో డాక్టరేట్ ప్రదానంచేసినందుకు గాను, సన్మాన కార్ర్యమంలో సంఘం వారితో కలిసి శాలువాతో సత్కరించటం జరిగింది.



## వివాహ కార్యక్రమం లో పాల్గొన్నా పొంగులేటి



భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి ఫిబ్రవరి 13 (తెలంగాణ పత్రిక) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం పరిధిలోని జగన్నాధపురంలో ఓ ప్రైవేట్ ఫంక్షన్ కు హాజరైన రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కి రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్ డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ములకలపల్లి మండల మాజీ జెడ్ పి టి సి, బత్తుల అంజి సోదరులు బత్తుల దుర్గారావు కుమార్తె వివాహం కార్యక్రమము కు పొంగులేటి హాజరయ్యారు.అనంతర%శీ% వధూవరులను అస్విర్ధించారు. ఈ సందర్భంగా,కొత్వాల,తోపాటు పాల్వంచ కాంగ్రెస్ నాయకులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. పాల్వంచ మాజీ జడ్పిటిసి యర్రంశెట్టి ముత్తయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న, కాంగ్రెస్ నాయకులు వై, వెంకటేశ్వర్లు, మహీపతి రామలింగం, దారా చిరంజీవి, వాసుమల్ల సుందర్ రావు, సందు ప్రభాకర్, కాపర్తి వెంకటాచారి, తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమ్మతల్లి గుడి వద్ద నిర్మించిన నూతన శివాలయంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పూజలు.

కొత్తగూడెం ఆర్ సి ఫిబ్రవరి 13 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండల పరిధిలోని,పెద్దమ్మతల్లి గుడి వద్ద నిర్మించిన నూతన శివాలయంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే నూతనంగా నిర్మించిన పంక్షన్ హాలుని సందర్శించి ఆయనకి శాలువా కప్పి అభినందించారు.



# మాత శిశు సంరక్షణ కేంద్రంలో రేడియాలజిస్ట్ ను వెంటనే నియమించాలి

### -వనపర్తి జిల్లా ఐద్వా కార్యదర్శి ఏ లక్ష్మి. -రెండో రోజులుగా కొనసాగుతున్న రిలే నిరాహార -దీక్షలకు మద్దతు తెలిపిన ప్రజాసంఘాల



తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా ప్రతినిధి ఎం.గోపాలకృష్ణ ఫిబ్రవరి 13: అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) వనపర్తి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మాత శిశు సంరక్షణ కేంద్రంలో గర్భిణీ స్త్రీలకు స్కానింగ్ చేయించుకోవడానికి రేడియాలజిస్ట్ లేకపోవడంతో ప్రైవేటు స్కానింగ్ సెంటర్ లకు పంపడం ద్వారా అధిక భారంతో ఆందోళన చెందుతున్న సందర్భంగా మహిళా సంఘం ఆధ్వర్యంలో నిన్నటి నుండి రిలే నిరాహార దీక్షలు నిర్వహించడం జరుగుతుంది. రెండు రోజు రిలే నిరాహార దీక్షలను ఉద్దేశించి ఐద్వా జిల్లా కార్యదర్శి ఏ లక్ష్మి, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు బాల్ రెడ్డి, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఎం రాజు, ఆశా వర్కర్ల యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సునీత, ఎస్ డబ్ల్యూ ఎఫ్ కార్యదర్శి కృష్ణయ్య, ఖాయిము, డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు మహేష్, మద్దిలేటి పాల్గొని మద్దతుగా మాట్లాడడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ హాస్పిటల్ లో గర్భిణీ స్త్రీలకు స్కానింగ్ సెంటర్లో రేడియాలజిస్ట్ లేకపోవడం వల్ల అట్టడుగు వర్గాలగ ఉన్న ఎస్సీ ఎస్టీ బీసీ అగ్రవర్ణాల్లో పేదలు చాలా ఇబ్బందులకు గురై ప్రైవేటు స్కానింగ్ లొ డబ్బులు పెట్టుకొని చూపించుకోవడానికి భారంగా ఇబ్బందులు గురవుతున్న పరిస్థితి ఉంది. కాబట్టి ప్రభుత్వం వెంటనే రేడియాలజిస్ట్ ను నియమించాలని, చిన్నపిల్లలకు స్కానింగ్ చేసే యంత్రాలు నియమించాలని, మాత శిశు సంరక్షణ కేంద్రంలో అవసరమైన డాక్టర్స్ సిబ్బందిని వెంటనే నియమించాలని వారు డిమాండ్ చేశారు. ఇంకా హాస్పిటల్ లో గర్భిణీ స్త్రీలకు చిన్న పిల్లలకు అన్ని వసతులు ఉండే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ సమస్యలు పరిష్కారం చేయకపోతే రానున్న రోజుల్లో ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా అధ్యక్షులు గద్వాల సాయి లీల, జిల్లా కోశాధికారి కవిత, జిల్లా ఉపాధ్యక్షురాలు ఉమా, శాంతమ్మ, రేణుక, జిల్లా నాయకురాలు పార్వతి, మనమ్మ ,పద్మ, రజితలిచెన్నమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# ప్రొసిడింగ్ ఆఫీసర్లకు శిక్షణ






(తెలంగాణ పత్రిక ప్రతినిధి సదాశివపేట ఫిబ్రవరి 13)రెండవ ఆర్డినరీ గ్రామపంచాయతీ ఎన్నికల శిక్షణ కార్యక్రమం సదాశివపేట మండలంలోని మద్దికుంట గ్రామం శివారులో ఓ ఫంక్షన్ హాల్ లో ఎంపీడీవో లక్ష్మి అధ్యక్షతన శిక్షణ కార్యక్రమం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా శిక్షణ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎంపీడీవో లక్ష్మి మాట్లాడుతూ ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించాలని, ఎలాంటి పొరపాట్లు లేకుండా విధులు నిర్వహించి, విధులలో అల సత్వం ప్రదర్శించకుండా, సమయ స్పూర్తితో వ్యవహరించి, ఎన్నికలు విజయవంతంగా నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ సంతోష్ కుమార్, ఎంఈఓ శంకర్, ఎమ్ ఎన్ ఓ సుధాకర్, మాస్టర్ ట్రైనర్ శ్రీకాంత్ జోషి, కిష్టయ్య, సాయిబాబా, సదాశివపేట మండలంలోని గ్రామపంచాయతీల కార్యదర్శులు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ మహిళా దినోత్సవం శాలువా పుష్పగుచ్చంతో ఘన సన్మానం

### -ఆదర్శ కమిటీ ఛైర్మన్ బి.వెంకటమ్మ -పాఠశాల భౌతికశాస్త్ర ఏకైక మహిళా ఉపాధ్యాయిని పి.రుద్రమదేవి



తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా ప్రతినిధి ఎం.గోపాలకృష్ణ ఫిబ్రవరి 13: జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చిట్యాల, వనపర్తి జిల్లాలో గజిటెడ్ ప్రధానోపాధ్యాయులు కె.గణేష్ కుమార్ అధ్యక్షతన, చెలిమి సంస్థ జిల్లా అధ్యక్షుడు ఆంగ్లోపాధ్యాయులు సిద్ధిరవి ఆధ్వర్యంలో జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించడం జరిగింది, ఈ సందర్భంగా ఉన్నత పాఠశాల అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ బి.వెంకటమ్మ పాఠశాల భౌతికశాస్త్ర,ఏకైక మహిళా ఉపాధ్యాయిని పి.రుద్రమదేవి శాలువా, పుష్పగుచ్ఛంతో ఘనంగా సన్మానించడం జరిగింది, ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధురాలు, కవయిత్రి భారత కోకిల సరోజినీ నాయుడు జన్మదిన సందర్భంగా మహిళా దినోత్సవం జరుగుతుందని ప్రసంగించారు, భారత కోకిల (నైటింగేల్ ఆఫ్ ఇండియా)గా ప్రసిద్ధి చెందిన వారు, కవయిత్రి. అఖిల భారత జాతీయ కాంగ్రెస్ మహాసభలకి తొలి మహిళా అధ్యక్షురాలు, ప్రేమ, మతం, శృంగారం, దేశభక్తి, విషాదం ఇతివృత్తాల ఆధారంగా అనేక కవితలు రాశారు. ఆమె స్వాతంత్ర్య సమరయోధురాలు, యునైటెడ్ ప్రావిన్సెస్, ప్రస్తుత ఉత్తరప్రదేశ్‌కు స్వతంత్ర భారతదేశపు తొలి మహిళా గవర్నరు, హైదరాబాద్ గౌరవ మహిళా చిహ్నం సరోజినీ నాయుడు, జన్మదిన జ్ఞాపకంతో పాటుగా జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా అందరికీ శుభాకాంక్షలు ! 1879 ఫిబ్రవరి 13న సరోజినీ నాయుడు పుట్టినరోజు సందర్భంగా జాతీయ మహిళా దినోత్సవాన్ని జరుపు కుంటాము. ఆమె ప్రతిభావంతులైన జాతీయ నాయకురాలు, స్వాతంత్ర్య సమరయోధురాలు మరియు ప్రముఖ కవయిత్రి. ఆమెను నైటింగేల్ ఆఫ్ ఇండియా భారత్ కోకిల అన్ని పిలిచేవారు. ఆమె జన్మదినోత్సవం భారతీయ మహిళలు జీవితంలోని ప్రతి రంగాలలో దేశానికి వారు చేసిన కృషిని స్మరించుకోవడానికి ఎంపిక చేయబడింది. భారతదేశంలో మహిళలు సాధించిన సాంస్కృతిక, సామాజిక, రాజకీయ ఆర్థిక విజయాలను గమనించడానికి మేము భారతదేశంలో జాతీయ మహిళా దినోత్సవాన్ని జరుపుకుంటాము అన్ని అన్నారు. ఈ కార్యక్రమానికి వ్యాఖ్యాత తెలుగు పండిత్ బి.గిరిరాజాచారి నిర్వహించారు, కార్యక్రమంలో పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు, ఉపాధ్యాయులు వెంకటేశ్వర గుప్త, సంజీవయ్య సార్, వరదాచారి, మహమ్మద్ షఫీ, పిడి శ్రీనివాసులు పాల్గొన్నారు.

# పెండింగ్ వేతనాలు తక్షణం చెల్లించాలి...

### -సీఐటీయూ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ఆందోళన.



రాజన్న సిరిసిల్ల బ్యూరో. ఫిబ్రవరి 13 (తెలంగాణ పత్రిక) జిల్లాలో గ్రామపంచాయతీలో పనిచేస్తున్న కార్మికుల పెండింగ్ వేతనాలు తక్షణం చెల్లించాలని కోరుతూ బుధవారం కలెక్టరేట్ ఎదుట ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు అన్నల్దాస్ గణేష్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని తప్పు పట్టారు. నాలుగు నెలలు కార్మికులకు వేతనాలు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందుల్లో ఉన్నారని అన్నారు. ప్రభుత్వం తక్షణమే పెండింగ్ వేతనాలు చెల్లించారని డిమాండ్ చేశారు. నిరసన కార్యక్రమంలో పలువురు గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ సిఐటియు నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

# కులగణన సక్రమంగా చేయడంలో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం టీజీఎస్సిసిడిసి సి మాజీ చెర్మెన్ వై నరోత్తం



జహీరాబాద్ తెలంగాణ పత్రిక ప్రతినిధి (ఫిబ్రవరి 13)2014లో బి ఆర్ ఎస్ ప్రభుత్వం సకల జనుల సర్వే జరిపితే బిసీల జనాభా 51%రాగా మొన్న కాంగ్రెస్ ప్రభుత్వం జరిపిన కులగణన సర్వేలో 46.25%వచ్చిందంటే ఈ కాంగ్రెస్ ప్రభుత్వం బిసిల జనాభాను తగ్గించి బీసీలను మనోవేదనకు గురిచేసింది,ఈ సర్వే మొత్తం తప్పుల తడక అని మతోసహా బీసీ సంఘాలన్నీ మొత్తుకున్నా కాంగ్రెస్ ప్రభుత్వం మొండిగా అసెంబ్లీలో ప్రవేశపెట్టడం జరిగింది కానీ ఈ సర్వేను తిరిగి రిసర్వే చేస్తామని ప్రభుత్వం చెప్పడం చూస్తుంటే కులగణన సర్వే మొత్తం తప్పుగా జరిగినట్లు ఒప్పుకోవడమే ఇప్పటికైనా కులగణన సరైన రీతిలో చేయాలని స్థానిక సంస్థల ఎన్నికలను సకాలంలో చేయాల్సి ఉండగా ఎదో రకంగా ముందుకు జరపడం చూస్తుంటే కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను .నెరవేర్చకపొగ బీసీల లెక్కలను తప్పుగా చూపడం వలన ప్రజావ్యతిరేకత చాలా ఉన్నదని దీని ప్రభావం స్థానికి ఎన్నికల్లో ఉంటుందని భయపడి ఎన్నికలకు వేళ్లడం లేదు.ఈ అసమర్థత కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక ఎన్నికలు జరపకపోవడం వల్ల ప్రజా ప్రతినిధులు లేక గ్రామాల్లో పాలన కుంటుపడ్డది గ్రామాలకు వచ్చే కేంద్ర నిధులు రాక గ్రామాల అభివృద్ధి జరగడం లేదు అవి సుమారు 1500 కోట్ల వరకు ఇప్పటికే నష్టపోయాం కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక ఎన్నికలను జరపకపోవడం అంటే ప్రజాస్వామ్యానికి తూట్లుపొడవడమే ప్రభుత్వం యొక్క బాధ్యతగా ఈ సర్వేను తొందరగా జరిపి బీసీలకు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు కల్పించి త్వరలో ఎన్నికలు జరపాలని డిమాండ్ ఈ కార్యక్రమంలో మాజీ %ఎజ్ాఌ% శికారి శ్రీనివాస్ నాయకులు జి.నర్సింలు శివకుమార్ మలశెట్టి యస్ శ్రీనివాస్ఖి విఠల్ తదితరులు ఉన్నారు

# ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడిగా గుండెల్లి కళ్యాణ్ కుమార్ నియామకం

### -రాష్ట్ర కమిటీకి కృతజ్ఞతలు - విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తా... కళ్యాణ్ కుమార్



గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 13భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ రాజన్న సిరిసిల్ల జిల్లా నూతన అధ్యక్షుడిగా గంభీరావుపేట మండలం నర్మాల గ్రామానికి చెందిన గుండెల్లి కళ్యాణ్ కుమార్ ఎన్నుకున్నట్లు ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు శనిగరపు రజనీకాంత్ పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు శనిగారపు రజినీకాంత్ మాట్లాడుతూ సిరిసిల్లలో జరిగిన జిల్లా విస్తృతస్థాయి సమావేశంలో నూతన జిల్లా అధ్యక్షుడిని ఎన్నుకున్నట్లు తెలిపారు. జిల్లాలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై రాజులేని పోరాటాలు నిర్వహించి సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అవలంబిస్తున్న విద్యావ్యతిరేక విధానాలపై పోరాటాలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ లను విడుదల చేయాలని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అమలు చేయాలని తెలిపారు అనంతరం నూతనంగా జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన గుండెల్లి కళ్యాణ్ కుమార్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో జిల్లా అధ్యక్షుడిగా ఎన్నుకున్నందుకు రాష్ట్ర కమిటీకి ధన్యవాదాలు తెలిపారు జిల్లాలో ఎస్ఎఫ్ఐ ని బలోపేతం చేసి విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై అనేక ఉద్యమాలు పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లారపు ప్రశాంత్, జిల్లా ఉపాధ్యక్షుడు జాలపల్లి మనోజ్ కుమార్, జిల్లా సహాయ కార్యదర్శి సంజన, జిల్లా కమిటీ సభ్యులు సాయి భరత్, శివ, మణిదీప్, దీపక్, రాబిన్సన్, అశ్విని, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పన్నెండు గంటలు పారాయణం చేసిన కల్యాణి



ఫిబ్రవరి 13 (తెలంగాణ పత్రిక) జగిత్యాల రూరల్జగిత్యాల రూరల్ మండలం పొలాసలోని 108 శ్రీ చక్ర సహిత లలితామాత దేవాలయంలో మాఘ పౌర్ణమి సందర్భంగా జగిత్యాల పట్టణానికి చెందిన ఉటూరి కళ్యాణి ఉదయం 8 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు ఆశేష భక్తుల సమక్షంలో లలితామాత సహస్ర నామ పారాయణం చేసి అందరితో శభాష్అనిపించుకుంది.కళ్యాణి 12 గంటల పాటు చేసిన సహస్ర నామ పారాయణం హాజరైన భక్తులను భక్తి పారవశ్యంలో ముంచారని కొనియాడారు.పొలాస ఆలయ పౌండరి ట్రస్ట్ చైర్మన్ చెల్లం స్వరూప సత్తయ్య అభినంధించి కళ్యానికి అమ్మవారి వస్త్రాలు సమర్పించి భవిష్యత్ లో మరింత ఉన్నతంగా అమ్మవారి సేవలో పునీతం కావాలని ఆశీర్వధించారు.కళ్యాణికి జగిత్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి తదితరులు అభినందనలు తెలిపారు.

# జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో నరేందర్ సార్‌కి వినతి పత్రం




ఫిబ్రవరి, 13గద్వాల్ తెలంగాణ పత్రికజోగులాంబ గద్వాల జిల్లా వ్యాప్తంగా మీసేవ సెంటర్లో అక్రమంగా వసూలు చేస్తున్న మీసేవ ఆపరేటర్ల పైన చర్యలు తీసుకోవాలని కోరారుజోగులాంబ గద్వాల జిల్లా వ్యాప్తంగా మీసేవ సెంటర్లో ప్రతిదానికి 100 నుంచి 200 వరకు అదనంగా వసూలు చేస్తున్నారు మీ సేవ సెంటర్ లపై చర్యలు తీసుకోవాలి అలాగే మీసేవ సెంటర్లు ధరల పట్టిక బోర్డు మీసేవ సెంటర్లో ఏమాత్రం ధరల బోర్డు కనిపించడం లేదని వాటి స్థానంలో కొత్త ధరల పట్టిక బోర్డును ఏర్పాటు చేసి అక్షరాలు పెద్దవిగా ఉండేటట్టు చూడాలనికోరారుఈడీఎం నామమాత్రంగా తనిఖీలు చేసి చూసి చూడనట్టుగా మీసేవ సెంటర్లను వదిలి వేస్తున్నారని మీసేవ సెంటర్లు ఆడింది ఆట పాడింది పాటగా గద్వాల్ జిల్లా వ్యాప్తంగా అధిక వసూళ్లకు పాల్పడుతున్న మీసేవ సెంటర్లను తనిఖీ చేసిమీసేవ నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని అలాగే మండల కేంద్రాలలో ధరణి రిజిస్ట్రేషన్లలో అధిక వసూళ్లకు పాల్పడుతున్న మీసేవ నిర్వాహకులు ఒక గుంట పొలం నుంచి ఒక ఎకరా వరకు ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు కాకుండా అధిక ధరలు వసూలు చేస్తున్నారని వాటి పైన కూడా సమగ్రమైన దర్యాప్తు చేయాలని కోరారుఅధిక వసూళు తీసుకుంటున్న మీ సేవ ఆపరేటర్లను ఐడి లను తొలగించాలని కోరారుకార్యక్రమంలో %ూణూఖ% జిల్లా అధ్యక్షులు హాలింపాష %జూ×మీ%న్యూ డెమోక్రసీ నాయకులు జమ్మిచేడు కార్తీక్ %చీూఖీ% అధికార ప్రతినిధి సుభాన్, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు బీరెల్లి దానయ్య, గంజిపేట కోళ్ల అంజి తదితరులు పాల్గొన్నారు

# చెరువు శిఖం భూమిని ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలి



ఉమ్మడి మెదక్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 13, (తెలంగాణ పత్రిక):చేర్యాల మండలంలోని కమలాయపల్లి గ్రామానికి చెందిన వగలరాయిని చెరువు శిఖం భూమిని తన సొంతానికి వాడుకుంటూ వ్యవసాయం చేస్తున్న చిట్యాల గ్రామానికి చెందిన వంకాయల కనకయ్యపై చర్యలు తీసుకోవాలని గొల్ల కురుమ కాపర్లు గురువారం చేర్యాల తహసిల్దార్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షాకాలంలో సైతం చెరువు నిండకుండా శిఖం భూమిని వాడుకుంటూ అనుభవిస్తున్నాడని అన్నారు. చెరువు శిఖంలో ఉన్న చెట్లను సైతం నరికివేసి వ్యవసాయం చేస్తున్నాడని, ఆ చెట్లు ఉండడం వల్ల తాము పెంచుకునే జీవాలకు ఆహారం దొరకకుండా చేస్తున్నాడని అలాంటి కనకయ్యపై చర్యలు తీసుకోవాలని వారు వినతిపత్రంలో పోరారు.

# రేబర్తి ఉన్నత పాఠశాలలో తెలంగాణ ఆంగ్ల దినోత్సవ వేడుకలు




ఉమ్మడి మెదక్ జిల్లా బ్యూరో (మద్దూర్), ఫిబ్రవరి 13,(తెలంగాణ పత్రిక):మద్దూర్ మండలం రేబర్తి ఉన్నత పాఠశాలలో తెలంగాణ ఆంగ్ల దినోత్సవాన్ని, రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం మేరకు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం ఉన్నత పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు బాకీ చంద్రభాను అధ్యక్షతన ఉపాధ్యాయుల సమక్షంలో ఆంగ్ల దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఆంగ్లంలో ఉపన్యాసం, వ్యాసరచన, క్విజ్ పోటీలను నిర్వహించడం జరిగింది. అదేవిధంగా ఇంగ్లీష్ కిట్టులను కూడా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయులు మాట్లాడుతూ సరోజినీ నాయుడు జన్మదిన సందర్భంగా ఆంగ్ల దిన వేడుకలు జరుపుకోవడం చాలా గొప్ప విషయం అని తెలిపారు. సరోజినీ నాయుడు ఆంగ్ల భాషకు అభివృద్ధి చెందే విధంగా తన యొక్క రచనలను కవితలను ఆంగ్లంలో రచించి భారత కవి కోకిలగా బిరుదును పొందారని తెలిపారు. విద్యార్థులందరూ కూడా ఆంగ్ల భాష యొక్క విలువను తెలుసుకుని అందరు కూడా ఆంగ్ల భాషలో ప్రావీణ్యులు కావాలని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో ఉపాధ్యాయులు సంపత్ కుమార్, చంద్రారెడ్డి, రవి, మల్లేశం ,నర్సింలు పాల్గొన్నారు. ప్రథమ స్థానం ద్వితీయ స్థానం పొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులను అందజేశారు వ్యాసరచన పోటీలో ప్రథమ స్థానం అక్షిత రెండవ స్థానం శ్రీవల్లి, ఉషశ్రీ మూడవ స్థానం వేణుగోపాల్ కైవసం చేసుకున్నారు. క్విజ్ పోటీలలో ప్రథమ స్థానం అక్షిత టీం, ద్వితీయ స్థానం పర్శరాములు టీం బహుమతులను గెలుపొందారు.

# చీకుర్తి లో ఘనంగా స్వయంపాలన దినోత్సవం



తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 13 న్యాల్ కల్ మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చీకుర్తి లో గురువారం విద్యార్థులు ఘనంగా స్వయంపాలన దినోత్సవం జరుపుకోవడం జరిగింది. పదవ తరగతి విద్యార్థులు ఉదయం నుంచి కింది తరగతులు అయినా 6 నుంచి 9 వరకు గల విద్యార్థులకు వివిధ సబ్జెక్టులను బోధించడం జరిగింది. తెలుగు ఉపాధ్యాయులుగా మీరాజాస్మిన్, శిల్ప, హిందీ ఉపాధ్యాయులుగా ఈ నందిని, ఇంగ్లీష్ ఉపాధ్యాయులుగా షాలోని, గణిత ఉపాధ్యాయులుగా పి నందిని, కాశీనాథ్, భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులుగా యాదవ్, జీవశాస్త్ర ఉపాధ్యాయులుగా మమత, సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులుగా సామెల్, వ్యవహరించి విద్యార్థులకు పాఠాలను బోధించడం జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా షాలోని ,ఎంఈఓ గా రోహిత్, డీఈవోగా అంబాజీ ,జిల్లా కలెక్టర్ గ విటల్ , పి ఈ టి గా ఇమ్మానియేల్ వ్యవహరించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థులు వారి బోధన అనుభవాలను మిగతా విద్యార్థులతో పంచుకున్నారు. సాంస్కృతిక కార్యక్రమం లో భాగంగా విద్యార్థులు తమ డాన్స్ లతో అలరించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రేష్మ యాస్మిన్, ఉపాధ్యాయులు స్వరూప రాణి, హంస ,రాజేశ్వరి, నీలకంఠయ్య, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# నూతనంగా నియమితులైన బెండాలపాడు కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ



చంద్రుగొండ మండలం తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 13. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గం చంద్రగొండ మండలం బెండాలపాడు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కారం చిట్టిబాబు,ఉపాధ్యక్షులు సపావత్ రాజేష్, ప్రధాన కార్యదర్శి గా ఓర్సు రామకృష్ణ ఎన్నికైనారు. వారిని అశ్వారావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ మరియు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దారం గోవింద్ రెడ్డి శాలువాతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భద్రాద్రి జిల్లా దిశా కమిటీ సభ్యులు బోర్ర సురేష్, రవి,బెండాలపాడు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారే కి బెండాలపాడు పంచాయతీకి 242 ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. ఎన్నిక కాబడిన సభ్యులు మండల నాయకత్వానికి , బెండాలపాడు కాంగ్రెస్ కార్యకర్తలకు ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.

# బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ క్యాలెండర్ ఆవిష్కరణ..



పాలకుర్తి ఫిబ్రవరి 13(తెలంగాణ పత్రిక):బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్స్ వర్కర్స్ యూనియన్ సిఐటియు డైరీ క్యాలెండర్ గురువారం పాలకుర్తి నియోజకవర్గం లో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు ఐలమ్మ కాంస విగ్రహం ఎదుట ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి చిట్యాల సోమన్న పాల్గొని మాట్లాడుతూ. బిల్డింగ్ కార్మికులు క్యాలెండర్ ను డైరీ ని తప్పకుండా వినియోగించుకోవాలని మన సంఘం క్యాలెండర్ మన ఇంట్లో ఉంచుకోవాలని అన్నారు.లేబర్ డిపార్ట్మెంట్ నుంచి వచ్చే సంక్షేమ పథకాలను వర్తింప చేసుకోవాలని చేసుకోవాలంటే ప్రతి కార్మికుడు లేబర్ కార్డును తీసుకోవాలని అన్నారు. మండల కేంద్రాల్లో ఉన్న బిల్డింగ్ కార్మికులందరినీ సిఐటియు జెండా కింద ఐక్యం చేసి వారి సమస్యలపై పోరాటం నిర్వహించాలని హక్కులను సాధించే విధంగా ప్రయత్నం కొనసాగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మంద సంపత్, కార్యదర్శి ఎడ్ల బిక్షపతి, ఉపాధ్యక్షులు మంద బాబు, గౌరవ అధ్యక్షులు చిక్కుడు మల్లయ్య, కార్యవర్గ సభ్యులు మునిగా అనిల్, గుగ్గిళ్ళ శ్రీనివాస్, నారబోయిన యాదగిరి, సాదుల ఎల్ల స్వామి, లింగస్వామి, గుండమల్లి చంద్రుడు, బెజ్జం నరసయ్య, గుగ్గిళ్ళ భాస్కర్, గుగ్గిళ్ళ నాగరాజు, మంద అశోక్, గుండె అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# కేజీబీవి విద్యార్థినికి ప్రధాని నరేంద్రమోడీ అభినందన లేఖ



కథలపూర్ తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 13జగిత్యాల జిల్లా కథలాపూర్ మండలంలోని కేజీబీవీ కథలాపూర్ విద్యాలయంలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని కైలాసకోటి మధు హాసినికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అభినందన లేఖ గురువారం పంపించారు గత ఏడాది ఆగస్టులో 16నుండి21 తేదీల్లో గుజరాత్ లోని వాచానగర్ విద్యాలయంలో కేంద్ర మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన '23వ ప్రేరణ మహోత్సవం' జాతీయ సదస్సుకు ఆమె హాజరైంది ప్రయోగాత్మక నైపుణ్యం అభివృద్ధి భారత నిర్మాణంలో మౌలిక సంతృప్తిపై చేపట్టిన సదస్సులో మధు హాసిని ఉత్తమ ప్రదర్శన కనబరిచింది గైడు టీచర్ సిహెచ్ అనిత విద్యాలయం స్పెషల్ ఆఫీసర్ లవణ్య ఉపాధ్యాయులు విద్యార్థినిని అభినందించారు

# గ్రామపంచాయతీ ఎన్నికలకు సంబంధించిన ఆర్వో ,ఏఆర్ఓల శిక్షణ కార్యక్రమం



ఫిబ్రవరి 13 (తెలంగాణ పత్రిక) జగిత్యాలపట్టణంగ్రామపంచాయతీ ఎన్నికలకు సంబంధించిన ఆర్వో మరియు ఏఆర్వోల ఎన్నికల శిక్షణా కార్యక్రమం ఎస్ కే ఎన్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈరోజు జరిగింది. ఇట్టి శిక్షణా కార్యక్రమం ఉదయం మధ్యాహ్నం రెండు సెషన్స్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమం జిల్లా పంచాయతీ నోడల్ అధికారి ఆధ్వర్యంలో జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య పరిశీలకులుగా కలెక్టర్ అడిషనల్ కలెక్టర్ హాజరు అయినారు.

# రిజర్వేషన్లను మతంతో ముడి పెట్టవద్దు

## -ఎమ్మెల్సీ జీవన్ ప్రభుత్వ విప్ లక్ష్మణ్



ఫిబ్రవరి 13 (తెలంగాణ పత్రిక) జగిత్యాల పట్టణంజగిత్యాలలో మీడియా సమావేశం ఏర్పాటు చేసిన విప్ ఎమ్మెల్సీ మాట్లాడుతూ కులగణనలో వివరాలు ఇవ్వని వారికి మరో అవకాశాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం కల్పిస్తుందని ప్రభుత్వ రిజర్వేషన్లు మతంతో ముడిపెడుతున్న కేంద్రమంత్రి బండి సంజయ్ మతవిద్వేషాలు రెచ్చగొట్టేలా మాట్లాడకుండా బిసిలకు 42 శాతం కల్పించడానికి చిత్తశుద్ధితో కృషి చేయాలన్నారు.కాంగ్రెస్ పార్టీ బిసిలకు ఇచ్చిన హామీ మేరకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయడానికి కులగణన సర్వే చేశామన్నారు.ప్రభుత్వం చేసిన సర్వేలో 3.1 శాతం మంది పాల్గొనక వారి వివరాలు ఇవ్వలేదని, వారి వివరాలు నమోదు చేయడానికిసీఎం రేవంత్ రెడ్డి మరో అవకాశం కల్పించాలని నిర్ణయం తీసుకోవడం హర్షణీయం అన్నారు.

# సేవాలాల్ జయంతి వేడుకను విజయవంతం చేయాలి

## -ఆర్డీవో డిఎస్ వెంకన్న




పాలకుర్తి ఫిబ్రవరి 13(తెలంగాణ పత్రిక):గిరిజనుల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి వేడుకలను విజయవంతం చేయాలని స్టేషన్ ఘన్పూర్ ఆర్డీవో డిఎస్ వెంకన్న అధికారులను, గిరిజన నాయకులను ఆదేశించారు. గురువారం మండల కేంద్రంలో గల తహసిల్దార్ కార్యాలయంలో సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని పురస్కరించుకొని ఈనెల 15న ఉదయం 9 గంటలకు జరిగే జయంతి వేడుకల సందర్భంగా అధికారులు, ఉత్సాహ కమిటీ సభ్యులు, గిరిజన నాయకులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆర్డీవో వెంకన్న మాట్లాడుతూ సంత్ సేవాలాల్ మహారాజ్ గిరిజనుల ఆరాధ్య దైవం అన్నారు. రాజకీయాలకు అతీతంగా జయంతి వేడుకలను నిర్వహించు కోవాలని సూచించారు. జయంతి వేడుకల సందర్భంగా ఎలాంటి లోపాలు జరగకుండా చూసుకోవాలని సూచించారు. జయంతి వేడుకల వద్ద రాజకీయ పార్టీల రంగులతో ఫ్లెక్సీలను ఏర్పాటు చేయరాదని ఆదేశించారు. రాజకీయ పార్టీల నాయకుల ఫోటోలతో ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తే వెంటనే తొలగిస్తామని స్పష్టం చేశారు. సేవాలాల్ జయంతి వేడుకలను ఈనెల 15న సేవాలాల్ నిర్మాణ మందిరం వద్ద భోగ్ బండారో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నా మని తెలిపారు. ప్రశాంతమైన వాతావరణంలో ఐక్యమత్యంగా గిరిజనుల సేవాలాల్ జయంతి ఉత్సవాలను జరుపుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్లు పొట్టబత్తుల శ్రీనివాస్, చంద్రమోహన్, శ్రీనివాస్, డిప్యూటీ తహసిల్దార్ వేణుగోపాల్ రెడ్డి, ఆర్ ఐ రాకేష్ పాల్గొన్నారు.

# పేద విద్యార్థులకు సైకిల్స్ పంపిణీ

## -కాకులమర్రి లక్ష్మణ్ బాబు, కాకులమర్రి ప్రదీప్ రావు ప్రవీణ్ రావు ల ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు సైకిల్స్ పంపిణీ.




ఏటూరునాగారం ఫిబ్రవరి13 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:రోటరీ క్లబ్ హనుమకొండ అయిన మెంబర్స్ అయినా ప్రెసిడెంట్ ప్రభాకర్ రెడ్డి, కాకులమర్రి లక్ష్మణ్ బాబు, కాకులమర్రి ప్రదీప్ రావు .కాకులమర్రి ప్రవీణ్ రావు ల ఆధ్వర్యంలో 1) కట్ల భార్గవి,2)ఎర్రల అలేఖ్య, 3) కొమరె శెట్టి పూర్ణ సాయి, 4) ఎండి సుహాన, 5) రామదాసు నాగలక్ష్మి,6) లొట్టపెట్టల జ్ఞానలహరి ,పేద విద్యార్థులకు సైకిల్ పంపిణీ చేయడం జరిగింది.అనంతరం వాళ్లు మాట్లాడుతూ కనీసం స్కూలుకు వెళ్లాలంటే రెండు మూడు కిలోమీటర్ల దూరం ప్రయాణం చేయడానికి ఇబ్బందిగా వారి తల్లిదండ్రులకు పని వదిలిపెట్టుకొని స్కూలుకు పంపించడం జరుగుతుంది అందుకు విద్యార్థులు వారి సతాగా సైకిల్ తొక్కుకుంటూ స్కూలుకు వెళ్లి మంచిగా చదువుకోవాలాని మీకు సైకిల్ ఇస్తున్నామని వారు మాట్లాడడం జరిగింది. ఇంకా మా సాయి శక్తుల ఇంకా సైకిల్ తీసుకొచ్చి పేద విద్యార్థులకు ఇచ్చే విధంగా చేస్తామని వారు మాట్లాడడం జరిగింది.ఈ కార్యక్రమంలో పోరిక గోవింద నాయక్ ,గడదాసు కుమార్,ఎండి ఖాజా పాషా,తాడూరి రఘు,కుమ్మరి చంద్రబాబు,జాడి బోజరావు,కవిరి చిన్నికృష్ణ,గండేపేల్లి నర్సయ్య,కన్నెబోయిన రాజు యాదవ్,చిప్ప నాగరాజు, దేపాక శ్రీరాములు,గద్దల శ్రీరాములు,ఖలీల్,ముస్తఫా, సారయ్య,అంజన్ రావు, తదితరులు పాల్గొనడం జరిగింది.

# అగ్ని ప్రమాద బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

## -శ్రీ రామకృష్ణ సేవ ట్రస్ట్ చైర్మన్ నాగ రమేష్

మంగపేట, ఫిబ్రవరి,13 (తెలంగాణ పత్రిక)ములుగు జిల్లా మంగపేట మండలం తిమ్మంపేట గ్రామం లో ఇటీవల నిరుపేద రాలైన గాంధర్ల సమ్మక్క కు చెందిన గడ్డి ఇల్లు ప్రమాదవశాత్తు కాలిపోవడం జరిగింది. విషయం తెలుసుకున్న శ్రీ రామకృష్ణ సేవా ట్రస్టు చైర్మన్ నాగ రమేష్ గురువారం రోజునా వారింటికి వెళ్లి వారిని పరామర్శించి ధైర్యం చెప్పి 25 కేజీల బియ్యం, 3000 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. తదుపరి అదేగ్రామానికి చెందిన అనంతుల రవి మాతృమూర్తి అనంతుల వనమాల ఇటీవల అనారోగ్యంతో మృతిచెందరు వారి కుటుంబాన్ని పరామర్శించారు . అదే గ్రామానికి చెందిన వలబోజు నరసింహ చారి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యుల్ని కలసి దశదిన కర్మల నిమిత్తం 25 కేజీల బియ్యం 1500 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు . ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు బాడిష నవీన్, మునిగెల మహేష్,మండల సంతోష్ గ్రామస్తులు యగ్గడి అర్జున్, పూసల నరసింహారావు, జాడి రాంబాబు,జీముడ నాగేష్, దుర్గం నరసింహ రావు, దీగొండ బాబు, పూజారి సతీష్, దుర్గం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# బాధితులకు ఎల్ ఓసి అందించిన కాంగ్రెస్ నాయకులు



ఊరుకొండ ఫిబ్రవరి 13 (తెలంగాణ పత్రిక)నాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ మండలంలోని ఊరుకొండపేట గ్రామానికి చెందిన చింతల విజయలక్ష్మి అనారోగ్యంతో బాధపడుతూ నిమ్స్ లో చికిత్స పొందుతున్నారు. ఇట్టి విషయం జడ్చర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి దృష్టికి తీసుకువెల్లగా ఆయన వెంటనే స్పందించి 15 రోజుల క్రితం రూ.2.50 లక్షలు, గురువారం రోజు రూ.2.50 లక్షలు మొత్తం రూ.5 లక్షల ఎల్ ఓసి ని స్థానిక నాయకులు కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి అబ్దుల్ సమి,ఎన్ఎస్ యుఐ మండల అధ్యక్షుడు కైసర్, నాయకులు వహీద్, మనోహర్ రెడ్డి, చాంద్ పాషా, మ్యాకల శ్రీనివాసులు, డా.రాజేష్, బూర్గుపల్లి రవీందర్ సాగర్ తదితరులు ఉన్నారు.

# జెడ్ పి హెచ్ ఎస్ బాలుర ఉన్నత ల పాఠశాలలో ఘనంగా ఆంగ్లభాషా దినోత్సవం

ధర్మసాగర్ ఫిబ్రవరి 13 (తెలంగాణ పత్రిక): ప్రఖ్యాత భారతీయ కవియత్రి మహిళా సాధికారత కృషి వరు రాలు స్వాతంత్ర సమరయోధురాలు భారత కవి కోకిల దివంగత సరోజినీ నాయుడు జనన వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ తెలంగాణ ఆంగ్ల భాష ఉపాధ్యాయ సంఘం సంయుక్త ఆధ్వర్యంలో గురువారం ధర్మసాగర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఆంగ్లభాషా దినోత్సవాన్ని పాఠశాల ఇన్చార్జి ధర్మ ప్రకాష్ అధ్యక్షతన నిర్వహించారు. ఆంగ్లభాషా ప్రాముఖ్యతను అభ్యాసాన్ని ప్రోత్సహించడం విద్యార్థులలో భాషా నైపుణ్యాలు సృజనాత్మకత పెంపొందించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం కాబట్టి విద్యార్థులకు సరోజినీ నాయుడు కు చెందిన ఆంగ్ల కవిత్వం స్వాతంత్ర సమరంలో ఆమె పాత్ర ఆమె చేసిన రచనలపై విద్యార్థులకు వ్యాసరచన వక్తృత్వం పోస్టర్ డిజైన్ స్లోగన్ రైటింగ్ కవితల పోటీలు ఆంగ్ల కథా రచన లాంటి ప్రతిభాపాటవ పోటీలు నిర్వహించారు ఈ సందర్భంగా జరిగిన ముగింపు సమావేశంలో ధర్మ ప్రకాష్ మాట్లాడుతూ భారతీయ సాహిత్యం ఆంగ్ల భాషకు సరోజిని నాయుడు చేసిన అమూల్యమైన కృషికి నేడు జరుగుతున్న వేడుకలు ఆమె వారసత్వానికి మనం ఇచ్చే నివాళి అని అన్నారు

# రాజకీయ పార్టీల చూపు ఎమ్మెల్సీ ఎన్నికల వైపు

### -ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీకి బీఆర్ఎస్ దూరం..!
### -బిఆర్ఎస్ క్యాడర్‌లో అసంతృప్తి..!







ఉమ్మడి మెదక్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 13, (తెలంగాణ పత్రిక): తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో ప్రస్తుతం ఎమ్మెల్సీ ఎన్నికలు హాట్ టాపిక్‌గా మారాయి. ఈసారి ఒక గ్రాడ్యుయేట్, రెండు టీచర్స్ ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు జరుగుతున్నాయి. అధికార కాంగ్రెస్, బీజేపీ సహా అన్ని ప్రధాన పార్టీలు తమ అభ్యర్థులను బరిలోకి దింపగా స్వతంత్ర అభ్యర్థులు సైతం గెలుపు తమదేనాన్ని ధీమా వ్యక్తం చేస్తూ ముందుకు సాగుతున్నారు. ప్రధాన ప్రతిపక్షమైన భారత రాష్ట్ర సమితి మాత్రం పోటీకి దూరంగా ఉండటం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. బిఆర్ఎస్ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు తరచూ కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పిస్తూ, రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజల్లో అబాసు పాలైందని అంటున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యాలను ఎత్తిచూపుతూ, హామీలు నెరవేర్చలేకపోయిందని మండిపడుతున్నారు. ఈ నేపథ్యంలోనే ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పోటీ చేయకపోవడం బిఆర్ఎస్ క్యాడర్‌ను, రాజకీయ విశ్లేషకులను ఆశ్చర్యానికి గురిచేస్తోంది. ఎన్నికలపై తీవ్ర విమర్శలు చేసే గులాబీ నేతలు, ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవడం లేదని, ఎమ్మెల్సీ పోటీకి దూరం ఎందుకు అనే విమర్శలు వస్తున్నాయి. బిఆర్ఎస్ క్యాడర్‌లో అసంతృప్తి..!కేసీఆర్ ఇటీవల పార్టీ కార్యకర్తలకు బూస్ట్ ఇచ్చేలా "మేము బరిలోకి దిగితే గెలుపు మనదే" అనే ధీమా వ్యక్తం చేశారు. తాను రాజకీయంగా దూకుడుగా వ్యవహరిస్తే ఎదుర్కోలేరన్న సంకేతాలు ఇచ్చారు. అయితే, ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయకపోవడం పార్టీ కార్యకర్తల్లో మిశ్రమ స్పందన వ్యక్తం అవుతుంది. "ఎన్నికల కోసం సిద్ధంగా ఉండండి" అని క్యాడర్‌ను ఉత్సాహపరుస్తూనే, ఇప్పుడు ఎమ్మెల్సీ రేసులోకి అభ్యర్థులను దించకపోవడం ఏమిటని కార్యకర్తలు ప్రశ్నిస్తున్నారు. ఉత్తర తెలంగాణలో బీఆర్ఎస్ బలం..!తెలంగాణ రాష్ట్రంలో ఉత్తర తెలంగాణ ప్రాంతం బిఆర్ఎస్‌కు కంచుకోటగా మారిన ప్రాంతం. అక్కడ గులాబీ పార్టీకి ఇప్పటికీ ప్రభావం ఉంది. అయితే, ఈ సారి ఎమ్మెల్సీ పోటీలో దిగకపోవడంపై బిఆర్ఎస్ శ్రేణుల్లో, ప్రజల్లో అనేక అనుమానాలకు తావిస్తోంది. ప్రభుత్వంపై వ్యతిరేకత ఉన్న ఈ సమయంలో, బిఆర్ఎస్ ఎన్నికల బరిలోకి దిగకుండా ఎందుకు వెనుకడుగు వేసిందన్న విమర్శలు పలువురు నుండి వినిపిస్తున్నాయి. బిఆర్ఎస్ పోటీ చేయకపోవడానికి అనేక కారణాలు ఉండవచ్చని విశ్లేషకులు చెబుతున్నారు. వచ్చే సాధారణ ఎన్నికల దృష్ట్యా ఇప్పట్లో ఇలాంటి ఎన్నికలపై ఫోకస్ పెట్టకూడదనేది బిఆర్ఎస్ వ్యూహం కావచ్చని కూడా కొందరు పేర్కొంటున్నారు. అభ్యర్థుల ఎంపిక, ప్రచారం నిర్వహించేందుకు తగిన సమయం లేకపోవడంతో కూడా ఇలాంటి నిర్ణయానికి రావచ్చని విస్తృతంగా చర్చ నడుస్తోంది. ఎమ్మెల్సీ పోటీలో ఓటమి పాలైతే, వచ్చే ఎన్నికలపై నెగెటివ్ ఇంపాక్ట్ పడొచ్చనే ఆలోచనతోనే ఎమ్మెల్సీ పోటీలో బిఆర్ఎస్ దూరంగా ఉండొచ్చనే అభిప్రాయాన్ని పలువురు వ్యక్తం చేస్తున్నారు. బిఆర్ఎస్ వర్గాలు ఈ సమయంలో మౌనంగా ఉన్నప్పటికీ, రాజకీయంగా ఈ అంశం కీలక పరిణామంగా మారింది. "ఎవడు కొడితే దిమ్మతిరిగి మైండ్ బ్లాక్ అవుతుందో" అంటూ దూకుడుగా వ్యాఖ్యలు చేసిన కేసీఆర్, ఇప్పుడు ఈ ఎన్నికల్లో ఎందుకు తన దూకుడును తగ్గించుకున్నారు అనేది పెద్ద ప్రశ్నగా మారింది. బిఆర్ఎస్ ఈ వ్యూహం వెనుక అసలు ప్లాన్ ఏమిటనేది మరికొన్ని రోజులు ఆగితేనే అందరికి స్పష్టం అమవుతుంది.

## వినియోగంలోకి వచ్చిన పబ్లిక్ టాయిలెట్స్



### - అధికారులకు కాంట్రాక్టర్ కు కృతజ్ఞతలు
### - గ్రామ పురోహితులు రాచర్ల పార్థసారథి శర్మ (రాజు పంతులు)

గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 13రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట పట్టణ గ్రామపంచాయతీ ఆవరణలో నిర్మించిన పబ్లిక్ టాయిలెట్స్ ను నేడు వాడకంలోకి తీసుకొచ్చారు నిర్మించి ప్రారంభోత్సవం జరిగి రెండు సంవత్సరాలు దాటిన వినియోగంలోకి రాకపోవడంతో ప్రజలు ఇబ్బందులకు గురయ్యారు ఇక్కడ తహసిల్దార్ మండల పరిషత్ గ్రామపంచాయతీ తో పాటు ప్రవేటు వ్యాపార సంస్థలు కలిగి ఉండడంతో మండలంలోని వివిధ పనుల నిమిత్తం వచ్చే చుట్టుపక్కల గ్రామాల తోపాటు స్థానికులకు పబ్లిక్ టాయిలెట్స్ వినియోగంలోకి లేకపోవడంతో ఇబ్బంది గా ఉండేది గురువారం రోజున గ్రామ పురోహితులు రాచర్ల పార్థసారథి శర్మ రాజు పంతులు అధికారులను కలిసి పబ్లిక్ టాయిలెట్స్ వినియోగం కోసం వినతి పత్రం అందించగా తక్షణమే స్పందించిన అధికారులు పబ్లిక్ టాయిలెట్స్ ను వినియోగం లోకి తీసుకొచ్చారు వినతి పత్రం అందించగానే స్పందించిన అధికారులకు పబ్లిక్ టాయిలెట్స్ నిర్మించిన కాంట్రాక్టర్ కు సంబంధించిన డబ్బులు రాకున్నా ప్రజల అవసరాల దృశ్య వినియోగంలోకి తీసుకురావడానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి రాచర్ల పార్థసారశర్మ రాజు పంతులు కృతజ్ఞతలు తెలిపారు పబ్లిక్ టాయిలెట్స్ వినియోగంలోకి తీసుకురావడానికి కృషి చేసిన రాచర్ల పార్థసారథి శర్మ రాజు పంతులను స్థానికులతో పాటు చుట్టుపక్కల గ్రామ ప్రజలు అభినందిస్తున్నారు

# భక్తులతో కిటకిటలాడుతున్న వనదేవతల గద్దెల ప్రాంతాలు.

### -ఇప్పటికే 5 లక్షలకు పైగా మంది భక్తులు అమ్మవార్లను దర్శించుకున్నట్లు అధికారుల అంచనా.





ఏటూరునాగారం(మేడారం) ఫిబ్రవరి13 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:మినీ మేడారం జాతర సందర్భంగా జిల్లాలో జరుగుతున్న సమ్మక్క సారలమ్మ వన దేవతల గద్దెల ప్రాంతాలు భక్తులతో కిటికీటిలాడుతున్నాయి. గతంలో ఎన్నడు లేని విధంగా భక్తులను గద్దెల ప్రాంతాలపైకి దేవాదాయ శాఖ అధికారులు అనుమతి ఇస్తుండడంతో భక్తుల సంతోషానికి అవధులు లేకుండా పోతున్నాయి. ప్రభుత్వ సూచనలతో జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్ ముందస్తు ప్రణాళికతో వివిధ శాఖల అధికారులకు సూచనలు చేయడంతో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తడం లేదు. ఈ నెల 12 నుండి మినీ మేడారం జాతర ను పురస్కరించుకొని మేడారం, ఐలాపూర్, కొండాయి, మల్యాల ప్రాంతాలలోని వనదేవతల గద్దెల ప్రాంతాలలో భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయడంతో జాతరలో సమస్యలు లేకుండా కొనసాగుతున్నాయి. మేడారం గ్రామంలోని గద్దెల ప్రాంతంలో భక్తులు వడదెబ్బకు గురి కాకుండా చలువ పందిర్లు ఏర్పాటు చేయడంతో పాటు గద్దెల పరిసర ప్రాంతాలలో ప్రత్యేక మ్యాట్లను ఏర్పాటు చేశారు. జంపన్న వాగులో నీటి ప్రవాహం లేకున్నప్పటికీ భక్తులు పుణ్యా స్నానాలు ఆచరించడానికి ప్రత్యేక నల్లాలు ఏర్పాటు చేయడంతో పుణ్యస్నాలను ఆచరిస్తున్నారు. మహిళలు బట్టలు మార్చుకోవడానికి ప్రత్యేక గదులను ఏర్పాటు చేయడం జరిగింది. మేడారం గ్రామానికి నాలుగు దిక్కుల దాదాపు మూడు కిలోమీటర్ల వరకు నిత్యం పారిశుద్ధ్య పనులు చేపడుతున్నడంతో ఎలాంటి దుర్వాసన వెదజల్లడం లేదు. జిల్లా పోలీసు యంత్రాంగం ప్రత్యేకంగా వెయ్యి మంది సిబ్బందిని నియమించి ట్రాఫిక్ జామ్ కాకుండా చర్యలు తీసుకున్నడంతోపాటు గద్దెల ప్రాంతాలలో తొక్కిసిసలాట జరగకుండా భక్తులకు సూచనలు చేస్తున్నారు. ఈ నెల 12 న ప్రారంభమైన మినీ మేడారం జాతరలు ఈనెల 15 తో ముగాయానున్నాయి. పలు ప్రాంతాలలో జరుగుచున్న మినీ మేడారం జాతర సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా ఏర్పాట్లు చేయాలని ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతేక నిధుల కేటాంపు చేశారు. మేడారం గ్రామంలో దాదాపు 5 కోట్ల 30 లక్షల రూపాయలతో పలు రకాల పనులు చేపట్టగా, ఐలాపూర్, కొండాయి, మల్యాల గ్రామాలలో లక్షల రూపాయలతో పనులను చేపట్టారు. రాష్ట్ర ప్రభుత్వం మినీ మేడారం జాతర్లకు నిధులు కేటాయించడంతో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. జిల్లా యంత్రాంగాన్ని అప్రమత్తం చేస్తూ, నిధులతో చేపట్టాల్సిన పనులను పలు శాఖల అధికారులతో సమావేశాలు నిర్వహించి అంచనాలను తయారుచేసి పూర్తిస్థాయిలో పనులను పూర్తి చేయించారు.

## ముసాయిదా జాబితాపై అభ్యంతరాలుంటే తెలియజేయాలి...



### - రాజకీయ పార్టీలను కోరిన అదనపు కలెక్టర్ అంకిత్

నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి13:- జిల్లా పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా రూపొందించిన పోలింగ్ స్టేషన్ల ముసాయిదా జాబితాను పరిశీలించి, ఏవైనా మార్పులు, చేర్పులు అవసరం ఉంటే సూచనలు చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అంకిత్ రాజకీయ పార్టీలను కోరారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని వీ.సీ హాల్ లో గురువారం ఆయన గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం అయ్యారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు కలెక్టర్ పర్యవేక్షణలో జిల్లా పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గాల ముసాయిదా పోలింగ్ కేంద్రాల జాబితాను రూపొందించడం జరిగిందన్నారు.ఈ నెల 11 వ తేదీన జిల్లాలోని 31 మండలాలు, వాటి పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీలలో ముసాయిదా జాబితాను ప్రకటించామని గుర్తు చేశారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను అనుసరిస్తూ పోలింగ్ కేంద్రాల ముసాయిదా జాబితాను రూపొందించామని వివరించారు.31 మండలాల పరిధిలో 307 ఎం.పీ.టీ.సీ స్థానాలు ఉన్నాయని, 851770 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. ఈ మేరకు మొత్తం 1564 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వీటిలో 400 లోపు ఓటర్లు కలిగిన పోలింగ్ కేంద్రాలు 122 ఉండగా, 500 లోపు ఓటర్లతో కూడిన పోలింగ్ కేంద్రాలు 362 ఉన్నాయని, 750 వరకు ఓటర్లు కలిగిన పోలింగ్ కేంద్రాలు 1080 ఉన్నాయని వివరించారు.కొత్తగా ఏర్పాటైన మండలాలను కలుపుకుని మొత్తం 31 మండలాలకు గాను ఒక్కో మండలం వారీగా ఎన్ని ఎంపీటీసీ స్థానాలు, ఎంత మంది ఓటర్లు ఉన్నారు, అందుకు అనుగుణంగా ఎన్ని పోలింగ్ కేంద్రాలను గుర్తించడం జరిగిందనే వివరాలను అదనపు కలెక్టర్ రాజకీయ పార్టీల ప్రతినిధులకు తెలియజేశారు.ముసాయిదా జాబితాపై ఏవైనా అభ్యంతరాలు ఉన్నట్లయితే తెలియజేయాలని కోరారు. పోలింగ్ కేంద్రాల జాబితాపై అభ్యంతరాలు స్వీకరించేందుకు గాను అన్ని మండల పరిషత్ కార్యాలయాల్లోనూ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎంపీడీఓలు గురువారం సమావేశాలు నిర్వహించారని అదనపు కలెక్టర్ తెలిపారు.ఏవైనా అభ్యంతరాలు వచ్చిన పక్షంలో వాటిని పరిష్కరించి, పోలింగ్ కేంద్రాల తుది జాబితాను ప్రకటించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి సాయాగౌడ్, డిప్యూటీ సీ.ఈ.ఓ సాయన్న, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# పత్తి కొనుగోలులో ప్రభుత్వం పూర్తిగా విఫలం

### -ఆందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్





తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 13 రాయికోడ్ మండల పత్తి కొనుగోలులో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆందోల్ మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ విమర్శించారు. ఆందోల్ నియోజకవర్గం లోని వివిధ మిల్లులలో గత కొన్ని రోజులుగా పత్తి కొనుగోలు ఆగిపోవడం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన అన్నారు. రాయికోడ్ లోని పత్తి మిల్లు వద్ద కొన్ని రోజులుగా వేచిచూస్తున్న రైతులను కలిసి వారి సమస్యలను అడిగితెలుసుకున్నారు. ప్రభుత్వ తీరు పట్ల క్రాంతి కిరణ్ తీవ్ర ఆక్షేపన వ్యక్తం చేశారు. అనేక మంది రైతులు దాదాపు 100 లారీలు పత్తినింపుకుని మిల్లు వద్దకు వస్తే వాటిని కొనుగోలు చేసేవారు లేక మిల్లు ముందే వేచి ఉన్నాయని ఆయన అన్నారు. సాంకేతిక సమస్యను సాకుగా చూపి రైతులను సతాయించడం కరెక్ట్ కాదని ఆయన అన్నారు .సాంకేతిక సమస్యలు తలెత్తితే వాటిని వెంటనే పరిష్కరించి కొనుగోలను మొదలుపెట్టాలి లేదంటే మాన్యువల్ గా అయిన కొనుగోలు చేసి రైతులకు ఇబ్బందులకు కలగకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉన్నదని ఆయన అన్నారు. గత ఏడు రోజులుగా అనేకమంది రైతులు రాత్రింబవళ్లు నడిరోడ్డు మీదే పడుకుంటూ ఇక్కడే తింటూ కాలం గడుపుతుంటే అధికారులు కనీసం పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. దాదాపు 7 రోజులుగా లారీకి 14000 కిరాయి ,అట్లాగే డ్రైవర్కు రోజుకు బత్తా కలిపి ప్రభుత్వం ,అధికారుల నిర్లక్ష్యం వల్ల ఒక్కోపత్తి రైతుకు 20వేల నష్టం వాటిల్లుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. జరుగుతున్న ఆలస్యం గురించి అధికారులకు తెలిపినప్పటికీ రేపు మాపు అంటూ దాటవేస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు . అధికారులు రమ్మంటేనే మేము పత్తి తీసుకు వచ్చామని తీసుకొచ్చాక కొనుగోలు ఆపేశారని రైతులు ఆవేదనంగా ఉన్నారని ఆయన అన్నారు. ఇప్పటికైనా అధికారులు ప్రభుత్వం స్పందించి సాంకేతిక సమస్యలు పక్కనపెట్టి ప్రత్యామ్నాయ పద్ధతిలో పత్తి కొనుగోలు చేయాలని క్రాంతి కిరణ్ డిమాండ్ చేశారు.రెండు రోజుల్లోగా సమస్య పరిష్కారం కాకపోతే రైతుల తరఫున తీవ్రస్థాయిలో ఉద్యమిస్తామని ఆయన హెచ్చరించారు .ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు రాయికోడ్ మండల అధ్యక్షుడు విటల్, తుకారం, మండల యూత్ అధ్యక్షుడు అంజి , వీరభద్ర టెంపుల్ మాజీ చైర్మన్ సంగమేశ్వర పాటిల్ , వరం మాజీ చైర్మన్ వీర రెడ్డి , అధ్యక్షుడు అంజి పిప్పడు పల్లి మాజీ సర్పంచ్ అనిల్, అల్లాపురం మాజీ సర్పంచ్ ప్రవీణ్ కుమార్, ఇటుకేపల్లి మాజీ సర్పంచ్ కృష్ణారెడ్డి ఔరంగనగర్ గ్రామ మాజీ సర్పంచ్ దండు నాగర్జున , శంకర్ మండల్ కోఆప్షన్ ఆబిద్ ధర్మాపూర్ గ్రామ పార్టీ అధ్యక్షులు హనుమంతరావు పటేల్ రాయికోడ్ గ్రామ అధ్యక్షుడు మల్లేష్ రాములు, తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు బసవరాజు పటేల్ మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ శివరాజ్ సీనియర్ నాయకులు ఇస్మాయిల్ పటేల్ అన్ని గ్రామాల రైతులు పాల్గొనడం జరిగింది.

# లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల సమన్వయ సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్



ఫిబ్రవరి 13 (తెలంగాణ పత్రిక) జగిత్యాల పట్టణంమార్చి 10 వ తేదీ నుంచి 12 రోజుల పాటు నిర్వహించే బ్రహ్మోత్సవాలను ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ సూచించారు. రవాణాశాఖ తరపున భక్తుల సౌకర్యార్థం వివిధ ప్రాంతాల నుండి ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయాలని జగిత్యాల డిపో మేనేజర్ ను కలెక్టర్ ఆదేశించారు.ఎండ వేడిమి కారణంగా భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా చలువ పందిరి చలివేంద్రాలను ఏర్పాటు చేయాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు . బ్రహ్మోత్సవాలకు కేటాయించిన సంబంధిత డిపార్ట్మెంట్ అధికారులందరూ సమన్వయంతో పనిచేసి ఎలాంటి ఆటంకాలు తలెత్తకుండా చూసుకోవాలని ఆదేశించారు పోలీసు శాఖ ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాట్లను పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. భక్తులకు 12 రోజుల పాటు ఉచిత అన్నప్రసాద వితరణకు ఏర్పాట్లు చేస్తున్నామని ఈ వో శ్రీనివాస్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, డి.ఎస్.పి రఘు చందర్, ఈవో శ్రీనివాస్, జగిత్యాల ఆర్డీవో మధుసూదన్,మున్సిపల్ కమిషనర్, ఎమ్మార్వో, ఎంపీడీవో సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా ప్రారంభమైన శ్రీ కోటి బిల్వ లింగేశ్వర మఠం వార్షికోత్సవ వేడుకలు...




(తెలంగాణ పత్రిక ప్రతినిధి సదాశివపేట ఫిబ్రవరి 13)సదాశివపేట మండలం తంగడపల్లి లో శ్రీ కోటి బిల్వ లింగేశ్వర మఠం, శ్రీ గురు గంగాధర మహాస్వామి ఆశ్రమం గంగమయ్య గుట్ట 29వ వార్షికోత్సవాన్ని పురస్కరించు కొని మొదటి రోజు షటస్థల బ్రహ్మ 108 శ్రీశ్రీశ్రీ శివయోగి శివచార్య మహాస్వామి వారి కరకమలములచే ప్రథమముగా గోపూజ, ధజారోహణము,యాగశాల ప్రవేశము, అఖండ దీపారాధన, ఆవాహికమంటపారాధన, అగ్ని ప్రతిష్ట నిర్వహించారు. పూజ గురువర్యులు లోక కళ్యాణం కోసం, భక్తులందరూ కూడా సస్యశ్యామలమైనటువంటి పంటలతో ,ప్రజలంతా ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆలయ ప్రాంగణంలో ఏడు రోజులపాటు చండీ హవనం నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు.సాయంకాలం దేవి భాగవత పురాణము తదితర ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో అర్చకులు జంగం మహేష్ స్వామి, మడివాలయ స్వామి,విజయ స్వామి, ఓంకార్ స్వామి, బన్నయ్య స్వామి, దంపతులు భక్తులు పాల్గొన్నారు.

## కథలాపూర్‌లో ఘనంగా ఇంగ్లీష్ భాషా దినోత్సవం

కథలాపూర్ తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 13 కథలాపూర్ మండల కేంద్రంలోని జడ్పీ హైస్కూల్లో గురువారం ఇంగ్లీష్ భాష దినోత్సవం ఘనంగా నిర్వహించారు ఆంగ్ల రచయిత్రి స్వతంత్ర సమరయోధురాలు సరోజినీ నాయుడు జయంతి రోజున ఇంగ్లీష్ భాష దినోత్సవన్ని ఏటా నిర్వహిస్తున్నట్లు ఉపాధ్యాయులు తెలిపారు ఈ సందర్భంగా సరోజినీ నాయుడు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు ఆంగ్ల భాష ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు టీచర్లు ఏడుకొండలు, నవీన్ లు పాల్గొన్నారు




## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్

తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 13 రాయికోడ్ మండల కేంద్రంలో వీరభద్రేశ్వర ఆలయ ఫంక్షన్ హస్నాబాద్ గ్రామ మాజీ సర్పంచ్ హనుమంతు బామ్మర్ది మోహన్ వివాహ వేడు కలకు అందోల్ మాజీ ఎమ్మెల్యే గ్రామంలో గురువారం హాజరై నూతన వధూవ రులను ఆశీర్వదించి శుభాకాం క్షలు తెలిపారు. ఈ వేడుకలలో మండల పార్టీ అధ్యక్షులు చేవెళ్ల విట్టాల్ వర్మ వైస్ చైర్మన్ తుకారాం మాజీ మండల యూత్ ప్రెసిడెంట్ ప్రెసిడెంట్ కాశీ బసవరాజ్ పటేల్ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు తదితరులు



## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి

గజ్వేల్ టౌన్ ఫిబ్రవరి 13, (తెలంగాణ పత్రిక): గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మునిసిపాలిటీ పరిధిలోని ఏడవ వార్డు బీజేపీ బూత్ కమిటీ సభ్యులు కాళ్లసాయి కుమార్ సోదరుని వివాహానికి గురువారం గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే, సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు తూముకుంట నర్సారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా నర్సారెడ్డి నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు అందజేశారు. నర్సారెడ్డి వెంట గజ్వేల్ వ్యవసాయ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ గాడి పల్లి భాస్కర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు నక్క రాములు గౌడ్, గుంటుకు శ్రీనివాస్ సమీర్ తదితరులు ఉన్నారు.



## ప్రాథమిక ఉపాధ్యాయుల ప్లకార్డులతో నిరసన ప్రదర్శన

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి( తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి 13 రాజపేట మండలంలోని రఘునాథ్ పురం జడ్పీ పాఠశాలలో గురువారం నిర్వహించిన కాంప్లెక్స్ సమావేశంలో ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు ప్లకార్డుల ద్వారా తమ నిరసన వ్యక్తం చేశారు.ప్రభుత్వం ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని,తరగతికి ఒక్క ఉపాధ్యాయుని చొప్పున నియమించాలని, పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని,సిడబ్ల్యుఎస్ఎన్ టీచర్స్ కు పరికరాలు సమకూర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎల్.వంశిధర్, నమిల భరత్ కుమార్,ఝాన్సీ రాణి,సంధ్యారాణి,ధనలక్ష్మి, స్వరూప,వెంకటయ్య, నర్సిరెడ్డి, శ్రావణి, అమృత తదితరులు పాల్గొన్నారు.

## బంటి కుటుంబాన్ని కలిసి భరోసా కల్పించాలి.!

### - జిల్లా కలెక్టర్, ఎస్పిలకు హైకోర్టు ఆదేశం.
### - హైకోర్డు న్యాయవాదిని అభినందించిన డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి శంకర్

సిద్దిపేట, ఫిబ్రవరి13తెలంగాణ పత్రిక):కుల దురహంకార హత్యకు గురైన మాల బంటి కుటుంబాన్ని కలువాలని సూర్యాపేట జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీలను గురువారం హైకోర్టు ఆదేశింది. ఈసందర్భంగా డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ మాట్లాడుతూ హత్యగావించబడిన మాల బంటి అలియాస్ కృష్ణ భార్య బార్గవి కుటుంబ సభ్యులు హైకోర్టును ఆశ్రయించారని తెలిపారు. బాధితుల తరపున హైకోర్టు న్యాయవాది ఎద్దు దివాకర్ వాదిస్తూ బంటి హత్య జరిగి దాదాపు ఇరవై రోజులు అవుతున్నా.. బాధిత కుటుంబాన్ని ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం ప్రకారం జిల్లా కలెక్టర్, ఎస్పీలు పరామర్శించి భరోసా కల్పించలేదని, అట్రాసిటీ చట్టం ప్రకారం మూడు వారాలలో కుటుంబాన్ని కలిసి వారికి భరోసా కల్పించాలని కోర్టులోబలమైన వాదనలు వినిపించారని చెప్పారు. హత్య జరిగిన తర్వాత దివాకర్ అధ్వర్యంలో నిజ నిర్ధారణ చేసి బాధితులను పరామర్శించి ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించే వరకు బాధితుల పక్షాన నిలిచిన న్యాయవాది దివాకర్ ను హైకోర్టు ఆవరణలో అభినందించినట్టు పి.శంకర్ తెలిపారు.



## యాదాద్రి చల్లూరు సమ్మక్క సారలమ్మ వద్ద మొక్కులు చెల్లించుకున్న భక్తజనులు

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి 13 రాజాపేట మండలం యాదాద్రి చల్లూరు సమ్మక్క సారలమ్మవన దేవతలకు గురువారం మినీ జాతర సందర్భంగా రెండో రోజు సమ్మక్క దేవతకు ప్రత్యేక పూజలు చేశారు.భక్తులు అధిక సంఖ్యలో వచ్చి మొక్కులు చెల్లించుకున్నారు.పరిసర 12 గ్రామాలకు చెందిన భక్తులు యాదగిరిగుట్ట శ్రీ స్వామివారి దర్శనానికి వచ్చిన భక్తజనులు అధిక సంఖ్యలో చల్లూరు జాతరకు వచ్చి అమ్మవార్ల దర్శనం చేసుకున్నారు.కొబ్బరికాయలు బంగారం సమర్పణ వడి బియ్యం సమర్పణ కోడిమొక్కులు చెల్లించుకున్నారు.అంతకు ముందు రోజు గ్రామంలోని శివాలయం,బొడ్రాయి,గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.శివాలయం నుంచి డప్పు చప్పులతో జన సందోహం తో జలకడవాలతో శివసత్తుల పూనకాలతో ప్రదర్శనగా వెళ్లి సమ్మక్క సారలమ్మ వనదేవతలకు పూజలు నిర్వహించారు.మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని వనదేవతలకు ఒడిబియాలు గాజులు పసుపు కుంకుమ బెల్లం సమర్పించుకొని మొక్కులు చెల్లించుకున్నారు.గ్రామస్తులు వనదేవతలకు ఎదుర్కోలు నిర్వహించి పాడిపంటలు పుష్కలంగా పండి చల్లంగా దీవించు తల్లి అని వేడుకున్నారు అనంతరం అన్నదానం నిర్వహించారు.అదే విధంగా చిన్న మేడారంలో సైతం పూజలు నిర్వహించారు.బొడ్రాయి వద్ద కొబ్బరికాయలు కొట్టి పూజలు నిర్వహించారు.గద్దెలను శుద్ధిచేసి పచ్చని తోరణాలు పూలమాలలతో అలంకరించగా పూజారులు



ఉచింతల భూపాల్,ఉచింతల ఉపేందర్ లు అమ్మవార్లకు పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జాతర నిర్వాహకులు వంచ వీరారెడ్డి స్నేహలత దంపతులు,భీమగాని బాలనరసయ్య,గణపురం శ్రీకాంత్,బింగి కరుణాకర్, మునిగడప కనకయ్య,బడే ఎల్లయ్య, గణపురం మార్కండేయులు,గునుగుల గోవర్ధన్, దిడిగ రమేష్, మాటూరి శ్రీనివాసులు,ఆర్కాల జనార్ధన్ రెడ్డి, ఆర్కాల తిరుపతిరెడ్డి ఇతర నిర్వాహకులు భక్తులు చల్లూరు గ్రామ ప్రజలు ప్రముఖులు పాల్గొన్నారు.సమ్మక సారక్క గద్దల వద్ద విద్యుత్ దీపాలతో అలంకరించారు.మండలంలోని చిన్న మేడారం వద్ద కూడా మండమెలిగే పూజలు జరిగాయి.

## రఘునాథపురంలో వ్యక్తి ఆత్మహత్య..

### - ఫిట్స్ ఆర్థిక ఇబ్బందులే కారణం

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి 13 రాజపేట మండలం రఘునాథపురం గ్రామానికి చెందిన బిట్ల పవన్(25) అనే వ్యక్తి గురువారం ఉదయం ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుని తండ్రి బిట్ల రమేష్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన ప్రకారం పోలీసులు వివరాలు తెలిపారు.బిట్ల రమేష్ పెద్ద కుమారుడు బిట్ల పవన్ ఇంట్లో ఎవరూ లేని సమయంలో గదిలోని ఫ్యానుకు లుంగీ తో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. పవన్ కు ఫిట్స్ ఉన్న కారణంతో పాటు కుటుంబం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నందువల్ల ఆత్మహత్య చేసుకున్నాడని చెప్పారు.బిట్ల రమేష్ పద్మ దంపతులకు పవన్ పెద్ద కుమారుడు కాగా చిన్న కుమారుడు నిఖిల్ ఉన్నారు.బిట్ల రమేష్ చిరు హోటల్ వ్యాపారంతో జీవనం కొనసాగిస్తున్నాడు.శవాన్ని పోస్టుమార్టం



నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి పంపి కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## నూతన ఎంపీడీఓనీ సన్మానించిన గ్రామపంచాయతీ వర్కర్స్

కుకునూరుపల్లి, ఫిబ్రవరి 13,(తెలంగాణ పత్రిక): గజ్వేల్ నియోజకవర్గం కుకునూరుపల్లి మండల నూతన ఎంపీడీఓ రాంప్రసాద్ ను గురువారం గ్రామ పంచాయతీ వర్కర్స్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా పంచాయతీ వర్కర్స్ మాట్లాడుతూ తమకు ఎల్లప్పుడు సహకారం అందిస్తానని ఆయన హామీ ఇచ్చారని తెలిపారన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బోగి సాయికుమార్ తో పాటు నవీన్, రవి, సురేందర్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



## దండేపల్లి మండలంలోని బందుకు పిలుపునిస్తున్న జై భీమ్ సైనిక్ దళ అధ్యక్షుడు పర్శ మోహన్దాస్

తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 13 దండేపల్లి దండేపల్లి మండలంలోని బందుకు పిలుపునిస్తున్న %హాఎ% వర్గీకరణ పునాపరిచించాలని రేపు మాల సంఘాల రాష్ట్ర జేఏసీ పిలుపు ఇవ్వడం జరిగింది. కావునా రేపు దండేపల్లి మండలం కేంద్రంలో గల వ్యాపార సంఘాలు, విద్య సంస్థలు బందుకు సహకరించాలని కోరుతున్నట్లు జై భీమ్ సైనిక్ దళ్ అధ్యక్షులు పర్శ మోహన్ దాస్ పిలుపునిచ్చారు,,,



## బాలికలు మానసిక ధైర్యంతో ముందుకెళ్లాలి

కథలాపూర్ తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 13 బాలికలు సెల్ ఫోన్ కు బానిసలు కాకుండా ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని మానసిక ధైర్యంతో ముందుకెళ్లాలని జిల్లా బాలల పరిరక్షణ కమిటీ కోఆర్డినేటర్ సురేష్, సూపర్వైజర్ సూచించారు. గురువారం కథలాపూర్ మండల కేంద్రంలోని జడ్పీ హైస్కూల్లో బేటి బచావో బేటి పడావో కార్యక్రమం 10 ఏళ్లు పూర్తయినందుకు బాలికలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు సొంతగా ఉపాధి ,ఉద్యోగాలు వచ్చాకే బాలికలు పెళ్లి చేసుకోవాలి అన్నారు




## వివాహ వేడుకలు పాల్గొన్న జహీరాబాద్ మండల బిఆర్ఎస్ అధ్యక్షులు తట్టు నారాయణ

జహీరాబాద్ తెలంగాణ పత్రిక ప్రతినిధి(ఫిబ్రవరి 13)జహీరాబాద్ నియోజకవర్గంలోని శేఖపూర్ తాండ లో జరిగిన తాజా మాజీ సర్పంచ్ లాలిబాయినాగు చౌహాన్ గారి కూతురి వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన జహీరాబాద్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణశేఖపూర్ తాజా మాజీ సర్పంచ్ చిన్నా రెడ్డి హుగ్గేల్లి తాజా మాజీ ఎంపీటీసీ రాములు నాయకులు దత్తు రెడ్డి పిజి శంకర్ తదితరులు పాల్గొన్నారు





## నూతనంగా ఏర్పాటు చెస్తున్న మాత శిశుసంరక్షణ వైద్య ఆరోగ్య ఆసుపత్రిని సందర్శించిన తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్ గిరిధర్ రెడ్డీ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డా సిద్దం ఉజ్వల్ రెడ్డి

జహీరాబాద్ తెలంగాణ పత్రిక ప్రతినిధి, (ఫిబ్రవరి13): జహీరాబాద్ పట్టణంలోని నూతనంగా ఏర్పాటు చేస్తున్న మాతశిశువుసంరక్షణ వైద్య ఆరోగ్యప్రభుత్వ ఆసుపత్రిని తెలంగాణ రాష్ట్రసెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్‌గిరిధర్ రెడ్డికాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డా సిద్దం ఉజ్వల్‌రెడ్డిస్థానిక ఆసుపత్రి సూపరింటెండెంట్ డా।శ్రీధర్ గారుడా కిరణ్మాయితోకలిసిసందర్శించడం జరిగింది. ఆసుపత్రిలో 50 పడకల సిజేరియన్‌పోస్ట్‌సర్జికల్ వార్డు కావాలని డా।శ్రీధర్ డాకిరణ్మాయి కోరగా స్పందించి వారు మాట్లాడుతూ జిల్లా మంత్రి వర్యులు,వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వర్యులు దామోదర రాజనర్సింహ దృష్టికి తీసుకెళ్లి వారికృషి తో తొందరలోనే జహీరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో 50పడకల సిజేరియన్ పోస్ట్ సర్జికల్ వార్డు చేయిస్తామన్నారు ఈకార్యక్రమంలో జహీరాబాద్ కోహీర్ మండ లాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పినర్సింహారెడ్డి రాంలింగా రెడ్డి మరియు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మరియు యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# బతుకు వేటలో ఛిద్రమై...

## గల్ఫ్ ఏజెంట్ "మోసం"తో ఆశలు ఆవిరై..

మొదటి పేజీ తరువాయి

**రాజన్న సిరిసిల్ల బ్యూరో. ఫిబ్రవరి 13 (తెలంగాణ పత్రిక)**

**గీత వృత్తిలో జీవనం సాగిస్తూ తెరువు కష్టమైన పరిస్థితి. కష్టాలకు ముగింపు దొరుకుతుందని నమ్మ బలికిన గల్ఫ్ ఏజెంట్. ఏజెంట్ చేసిన మోసం యువకుడి జీవితాన్ని చిన్న భిన్నం చేసింది. కానరాని దేశం లో నిండు జీవితాన్ని నాశనం చేసిన పరిస్థితుల్లో మృత్యు అంచుల దాకా వెళ్లి.. కుటుంబ సభ్యులు అప్పులు చేసి పంపించిన డబ్బులతో స్వదేశానికి తిరిగి వచ్చిన బాధితుడు కన్నీటి వేదన...**

**తెలంగాణ పత్రికతో బాధితుడు తెలిపిన వివరాలో....**



వివరాలు తెలుపుతున్న బాధితుడు...

రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండలం తాడూరు గ్రామానికి చెందిన పొన్నం రాములు గీత వృత్తి చేస్తూ జీవనం సాగిస్తున్నారు. నిరుపేద గీత కుటుంబానికి రాములుకు గీత వృత్తే ఆధారం. రాములుకు భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. రాములకు సిరిసిల్ల జిల్లా కేంద్రానికి చెందిన మార్గం శ్రీనివాస్ అనే గల్ఫ్ ఏజెంట్తో పరిచయం ఏర్పడింది. పరిచ యంకాస్త పెరిగి గల్ఫ్ దేశానికి వెళ్తే ఆదాయం బాగా ఉంటుందని రాములుతో పూర్తిగా న మ్మాడు పలికాడు. కంపెనీ సకల సౌక ర్యాలు కల్పిస్తుందని నమ్మబ లికి రష్యా దేశానికి పంపించాడు. ఇక్క డ చెప్పిన విషయాలు వేరు అక్కడ ఉన్నపరిస్థితులు వేరుగా ఉండడంతో రా ములు అయోమయంలో పడ్డాడు కనీ సం తాగునీటి వసతి కూడా లేని పరిస్థి తులు రాములను కలవర గురిచేసాయి. డంపు యార్డులో పనిచేయడం వల్ల ఆ రోగ్యం పూర్తిగా క్షనించి పోయింది. ప రిస్థితులు పూర్తిగా చేజారి పోవడంతో రాములు కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. కుటుంబ సభ్యులుఉన్న అప్పులకు తోడు తిరిగి అప్పులు చేసి స్వదేశానికి రప్పించారు. కుటుంబం ఆర్థికంగా పూర్తిగా చితికిపోయింది. గల్ఫ్ ఆశలుకుటుంబం చిన్నబిన్నాం చేశాయి.ఏజెంట్ల పట్ల అప్రమంతంగా ఉండాలంటూ ప్రభుత్వం వైపు నుండి ఎన్ని ప్రచారాలు చేస్తున్న గల్ఫ్ ఏజెంట్లు మోసానికి అమాయ కులు తమ జీవితాలను బలి చేసుకుంటూనే ఉన్నారు.

### డబ్బులు తిరిగి ఇప్పించాలి

– పొన్నం రాములు, బాధితుడు

రెండు లక్షలు అప్పులు చేసి ఏజెంట్ చేతుల పోసిన. చెప్పిన పనికి అక్కడ చూపించిన పనికి పొంతనలేదు. రెండు లక్షల 30 వేల వరకు ఖర్చు అయ్యాయి. తీవ్రంగా నష్టపోయిన తనకు డబ్బులు తిరిగి ఇప్పించి ఆదుకోవాలి.



పిల్లలతో బాధితుడు.

## భీమన్న యూత్ ఆధ్వర్యంలో
# సాంస్కృతిక కార్యక్రమాలు






**జగిత్యాల ఫిబ్రవరి 13(తెలంగాణ ప్రతిక జిల్లా ప్రతినిధి):** రాయికల్ పట్టణంలోని భీమన్న జాతర సందర్భంగా భీమన్న యూత్ ఆధ్వర్యంలో సాంస్కృతి కార్యక్రమా అలరించాయి. ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ వల్లకొండ మహేష్ తురగ శ్రీధర్,మాజీ సర్పంచ్ మచ్చ నారాయణ, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మ్యకల రమేష్ ,ప్రెస్ క్లబ్ జాయింట్ యాక్షన్ కమిటీ ఉపాధ్యక్షులు చింతకుంట సాయికుమార్‌లు మాట్లాడుతూ భీమన్న యూత్ చేపట్టిన సేవలను ప్రత్యేకంగా అభినందిం చారు. అనంతరం వివిధ పాఠశాల విద్యార్థులు వివిధ వేషధారణ లో జానపద సినిమా పాఠశాలకు నిర్వహించిన నృత్యాలు చూసిన ఆహుతులు మంత్ర ముగ్ధులు అయ్యారు.

ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ సభ్యులు సంయుక్త కార్యదర్శి గంగాధరి సురేష్, సీనియర్ జర్నలిస్టు వాసం లింబద్రి,భీమన్న యూత్ అధ్యక్షులు పల్లికొండ సుధాకర్,ఉపాధ్యక్షులు ద్యావల్ల గంగాధర్, యూత్ సభ్యులు కునరపు భూమెన్,దేవుని నర్సయ్య,ఆర్మూరు శేఖర్,కల్లెడ అశోక్ దేవుని చిన్న రాజం తదితరులు పాల్గొన్నారు.

## పిల్లల్ని వీడని...
# ఫీజుల పీడ..!?

### డీఈవో చెబితే ఫీజు చెల్లింపు కోసం వెసులుబాటా..?




మొదటి పేజీ తరువాయి

**సిద్దిపేట జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 13 (తెలంగాణ పత్రిక):** **సిద్దిపేట జిల్లాలో ప్రైవేట్ పాఠశాల ఆగడాలకు అడ్డు అదుపు లేకుండా పోతుంది. పాఠశాల నిర్వహణకు కావలసిన కనీస నియమ నిబంధన లు పాటించని నిర్వాహకులు... ఫీజుల విషయంలో మాత్రం ఏ మాత్రం తగ్గేది లేదన్నట్టు అందిన కాడికి దోచుకునే ప్రయత్నాలు చేస్తున్నారు. ఫీజులు చెల్లించకుండా స్కూల్లో కూర్చునే పరిస్థితులు లేకుండా పోయా యి. ఒక్కరోజు లేటైనా ఓర్చుకోలేని యాజమాన్యం ఏకంగా నాలుగవ తరగతి చదువుతున్న ఓ విద్యార్థిని ఉద్దంత ఫీజు కట్టనందుకు తరగతి గది నుండి పంపి బయట నిలబెట్టి తడాఖా చూపించారు. స్కూల్ ఫీజులు చెల్లించేది పిల్లలు కాదు కదా... పిల్లల్ని ఫీజుల కోసం ఎందుకు వేధిస్తున్నట్టు... తల్లిదండ్రులకు చెప్పితే వారే ఫీజులు చెల్లిస్తారు కదా... ఇలాంటి పరిస్థితుల్లో పిల్లల్ని తరగతి గదిలో నుండి బయటకు పంపి ఫీజు కోసం నిలబెట్టడం ఏంటీ..?**

సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం తిమ్మాపూర్ గ్రామానికి చెందిన అరవింద్ రెడ్డి తన కుమారుడు సిద్దిపేట పట్టణంలోని మెరీడియన్ హైస్కూల్లో నాలుగో తరగతి చదువుతున్నాడు. తన కుమారుడు చదువుతున్న పాఠశాలలో ఫీజులన్నీ చెల్లించాం కానీ... ఇంకా 10వేలు ఫీజు చెల్లించేది ఉందని ఇటీవల క్లాస్ టీచర్ ఫోన్ ద్వారా అడిగారు. కొంత సమయం కావాలి బకాయి ఫీజులు చెల్లిస్తామని తెలిపారు. కానీ గురువారం రోజున తన కుమారుడిని తరగతి గదినుంచి బయటకుపంపి నిలబెట్టారని తెలుసుకుని పాఠశాల ప్రిన్సిపాల్‌కి ఫోన్ ద్వారా మాట్లాడగా... డీఈవో చెబితే ఫీజు చెల్లి విషయంలో వెసులుబా టు ఇస్తామని చెప్పడం ఆంతర్యం ఏంటనేదే ప్రశ్నగా మిగిలింది.

సదరు విద్యార్థితండ్రిమాట్లాడుతూ తాను ప్రైవేటు పాఠశాలలపైకోర్టులో పిటిషన్ దాఖలు చేస్తానని... విద్యాహక్కు చట్టంపై సమాచారం అడిగినందుకే తన కుమారుడిని ఇలా ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. డీఈవో చెబితే ఫీజుచెల్లింపు కోసం వెసులుబాటు ఇస్తా మని చెప్పడంతో డీఈవో కు ప్రైవేట్ పాఠశాలలకు ఉన్న అంతర్గత ఒప్పందాల ఏంటీ అనేది ఆలోచించాల్సిందే మరి. ఫీజుల వసూళ్లకు ఉన్న నియమ నిబంధనలు పాఠశాల నిర్వహణకు వర్తించవా..? దీనిపై జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ చూపి చర్యలు తీసుకోవాల్సిందే మరీ.. విద్యా కమిషన్ దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# పాఠశాలల్లో భారీగా పడిపోతున్న నమోదు!?

కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ ఇటీవలనే జిల్లాలవారీగా విద్యా సంబంధమైన సమాచారాన్ని విడుదల చేసింది. దాంతోపాటే 2023లో–24లో మొత్తం విద్యార్థుల నమోదు డేటా కూడా వుంది. విద్యారంగంలో ఏదో గొప్ప అభివృద్ధి వచ్చేసినట్టుగా ప్రభుత్వం చెప్పుకుంటున్న గొప్పల పస ఏమిటో ఈ సమాచారం తేల్చివేసింది. అంతకు ముందుతో పోలిస్తే 2023–24లో మొత్తం విద్యార్థుల నమోదు కోటికి పైగా తగ్గిపోయినట్టు చెబుతున్నది. 2023–24లో మొత్తం విద్యార్థుల నమోదు 24.8 కోట్లుగా వుంది. అంతకు ముందు ఏడాదితో పోలిస్తే ఇది 37 లక్షల మంది విద్యార్థులు తక్కువగా నమోదయ్యారు. అయితే 2018–19లో సూళ్లలో నమోదు 26.02 కోట్లుగా వుంది. తర్వాతి ఏడాది అంటే 2019–20లో ఇది 1.6శాతం పెరిగి, 26.45 కోట్లకు చేరుకుంది. అంటే 42 లక్షల కంటే ఎక్కువ మంది అదనంగా చేరారన్నమాట. వెనక్కుపోతే 2012–13లో కూడా 26.3 కోట్ల నమోదు వుంది. 2012–24 మధ్య దేశ జనాభా పెరుగుదలను కూడా లెక్కలోకి తీసుకుంటే ఈ తగ్గుదల మరింత కొట్టవచ్చినట్టు కనిపిస్తుంది. 2023–24లో మొత్తం విద్యార్థుల నమోదు 24.8 కోట్లుగా వుంది. అంతకు ముందు ఏడాదితో పోలిస్తే ఇది 37 లక్షల మంది విద్యార్థులు తక్కువగా నమోదు కావడాన్ని ఈ నివేదిక విశ్లేషించింది. 21 లక్షల మంది పురుష విద్యార్థులు తక్కువగా నమోదు కాగా%ొ% సంఖ్య 16 లక్షల మంది విద్యార్థినులు విద్యా రంగాన్ని వదలివెళ్లిపోయినట్టు చెబుతున్నది. నమోదు సంఖ్యను లెక్కగట్టడంలో గతంకన్నా మెరుగైన పద్ధతులు తీసుకువచ్చినట్టు మంత్రిత్వశాఖ చెబుతున్నది. బహుశా అంతకు ముందు సంవత్సరాలతో పోలిస్తే సంఖ్యలు తగ్గిపోవడానికి ఇది కారణమై వుండొచ్చునంటున్నది. అయితే ఈ తగ్గుదల ఆందోళనకరమైందనీ ఈ సమస్యను వీలైనంత త్వరగా పరిష్కరించే చర్యలు తీసుకోవాలని ఆ శాఖే చెబుతున్నది.

నూతన విధానంతో పెద్ద ఎత్తున స్కూళ్ల మూత: బీహార్ ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర వంటి బిజెపి పాలిత రాష్ట్రాలలో ఈ తగ్గుదల అత్యధికంగా వుందని గమనించడం చాలా ముఖ్యం. 2018–19లో బీహార్‌లో 2.49 కోట్లమంది విద్యార్థులు నమోదుకాగా ఇప్పుడు 2.13 కోట్లకు తగ్గిపోయారు (అంటే 35.65 లక్షల కంటే ఎక్కువగా తగ్గారు). ఉత్తర ప్రదేశ్‌లో 2018–19లో నమోదు 4.44 కోట్లు కాగా తాజా నివేదికలో ఈసారి 28.26 లక్షల మంది తగ్గి ఇప్పుడు 4.16 కోట్లకు చేరుకున్నారు. మహారాష్ట్రలో గతంలో 2.32 కోట్ల మంది నమోదైతే తాజా నివేదికలో ఆ సంఖ్య 2.13 కోట్లకు పడిపోయింది. ఈ నివేదిక విడుదల తర్వాత ఈ తగ్గుదలకు కారణాలేమిటనే దానిపై వేర్వేరు నిపుణులు వేర్వేరు కారణాలు ముందుకు తెస్తున్నారు. విద్యా విధానంలో మార్పులు, ఆర్థిక కడగండ్ల పెరుగుదల, స్కాలర్‌షిప్ మొత్తాలు సకాలంలో విడుదల చేయకపోవడమో ఎగవేయడమో ముఖ్య కారణాలుగా వస్తున్నాయి. బిజెపి ప్రభుత్వం మూడేళ్ల కిందట ప్రవేశపెట్టిన నూతన విద్యావిధానం ప్రైవేటు విద్యకే పెద్ద పీట వేసింది. హర్యానా వంటి బిజెపి పాలిత రాష్ట్రాలు ప్రైవేటు స్కూళ్లలో చేరిన విద్యార్థులకు సబ్సిడీలిచ్చి ప్రభుత్వ స్కూళ్లలో ఫీజులు పెంచాయి. బిజెపి పాలిత రాష్ట్రాలలో అత్యధిక భాగం (కాంగ్రెస్, బిజెపి రెండింటి సర్కార్లు నడిచిన రాజస్థాన్ వంటి రాష్ట్రాలతో సహా) ప్రభుత్వ స్కూళ్లను భారీ ఎత్తున మూసివేయడం లేదా కలిపేయడం జరిగింది. అంటే పిల్లలు మరీ ముఖ్యంగా పేద కుటుంబాలకూ దళితులకూ సంబంధించిన పిల్లలు వెళ్లవలసిన స్కూళ్లు దూరమై పోయాయి. ఎంత దూరమంటే వారు వెళ్లడమే మానుకునేంత. ఇక బాలికల విషయంలో అంత దూరం ప్రయాణించడంలో భద్రతా సమస్యలు మరింత నిరుత్సాహ పరుస్తున్నాయి.

2018–19 మధ్య 50 వేలకు పైగా ప్రభుత్వ పాఠశాలలు మూత పడ్డాయని యు.డి.ఐ.ఎస్.సి (యుడైస్) 2022 నివేదిక పేర్కొంటున్నది. 2024లో యు.పి ప్రభుత్వం 27 వేల పాఠశాలలు మూసివేసింది. ప్రత్యేకించి బీహార్, మహారాష్ట్రలో ప్రైవేటు స్కూళ్లు ఉధృతంగా ప్రారంభమవుతున్నాయి. ఈ రెండు రాష్ట్రాల్లో విద్యార్థుల నమోదు తగ్గడం, ఉత్తరప్రదేశ్‌లో స్కూళ్ల మూతలు చూస్తుంటే కేవలం ప్రైవేటు స్కూళ్లలో నమోదు పెరగడం ఒక్కటే సమస్యను పరిష్కరించలేదని అర్థమవుతుంది.

కేరళలో మెరుగైన ఫలితాలు: విద్యార్థుల నమోదు పెంచడానికే గాక వారు కొనసాగేలా చూడాలన్నా ఉచిత ప్రభుత్వ విద్య అందించడం ఏకైక మార్గమని కేరళ అనుభవం మనకు నొక్కి చెబుతుంది. విద్య నాణ్యత పెంచేందుకూ అదే మార్గం. 2021–22లో కేరళలో స్థూల నమోదు నిష్పత్తి (జి.ఇ.ఆర్) 41.3 శాతంగా వుంది. జాతీయ సగటు 28.4 శాతం కన్నా ఇది చాలా ఎక్కువ. ఒక నిర్దిష్ట వయో బృందంలో ఉన్నత విద్యా భాగస్వామ్యం ఏ స్థాయిలో వుందో తెలుసుకోవడానికి జి.ఇ.ఆర్ కీలక సూచిక. తాజాగా 2023–24 నివేదికలో కూడా కేరళ నమోదు సంఖ్యలు ఎంతో ప్రోత్సాహకరంగా వున్నాయి. ఈ రాష్ట్రంలో బాలికల చేరిక అబ్బాయిలను మించి వుండటం నిజంగా ప్రశంసనీయమైన విషయం. విద్యారంగంపై ప్రభుత్వ వ్యయం, ప్రభుత్వ పాఠశాలల్లో వసతుల మెరుగుదల కోసం ప్రభుత్వం పెట్టే ఖర్చు, ఉపకార వేతనాలు సకాలంలో చెల్లించడం, స్కూళ్లలో ఆరోగ్యవంతమైన సుహృద్భావ పూర్వకమైన వాతావరణం కోసం కేటాయింపు ఇవన్నీ విద్యార్థుల నమోదు పెరగడానికి, నిలబడటానికి దోహదం చేస్తున్నాయి.

కనీస సదుపాయాల లేమి: యుడైస్ తాజా నివేదిక వెల్లడించే అంశాలు విద్యార్థుల సమస్యల కోణం నుంచి కూడా చూడాలి. ప్రత్యేకించి పేదలు సామాజికంగా అణగారిన వర్గాల పిల్లలు అనేక రాష్ట్రాల్లో ఎదుర్కొంటున్న పరిస్థితిని పరిశీలించాలి. చాలా స్కూళ్లలో అమ్మాయిలకు ప్రత్యేకంగా మరుగుదొడ్లు కూడా లేవని ఈ నివేదిక చెబుతున్నది. ఉన్నవాటిలో చాలా చోట్ల తలుపులు లేవు. చాలా బళ్లలో మంచినీటి సదుపాయం లేదు. అనేక స్కూళ్ల భవనాలు శిథిలావస్థలో వున్నాయి. తరగతి గదుల్లోకి వేటలుతురే రాదు. కుర్చీలు, టేబుళ్లు కూడా వుండవు. అనేక రాష్ట్రాల్లో ఉపాధ్యాయులు, ప్రిన్సిపాళ్లు, ఉద్యోగులు పిల్లలపై అత్యాచారాలకు, లైంగిక హింసకు పాల్పడిన ఘటనలు జరిగాయి. దేశంలో అత్యధిక చోట్ల స్కూళ్లలో కుల వివక్ష సంఘటనలు లెక్కలేనన్ని జరిగాయి. విద్యారంగంలో విచారకరమైన ఈ పరిస్థితికి ఇవన్నీ కారణాలే.

ఏకోపాధ్యాయులు, పారా టీచర్లు: చాలా రాష్ట్రాల్లో ప్రస్ఫుటంగా కనిపించే పెద్ద లోపం ఏకోపాధ్యాయ పాఠశాలలు పెద్ద సంఖ్యలో వుండటం. ఉదాహరణకు ఒకే టీచరు నాలుగు నుంచి ఆరు క్లాసులు ఇంకా ఎనిమిది క్లాసులు కూడా చూసుకునే పరిస్థితి వుంది. ప్రభుత్వ నివేదికల ప్రకారం 2023–24లో భారత దేశంలో ఏకోపాధ్యాయ పాఠశాలలు 1,10,971 వున్నాయి. ఇలాంటి పాఠశాలల్లో 89 శాతం గ్రామీణ ప్రాంతాల్లోనే వున్నాయి. అరుణాచల్ ప్రదేశ్, గోవా, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, జార?ండ్, ఉత్తరాఖండ్, మధ్యప్రదేశ్, రాజస్థాన్‌లలో ఏకోపాధ్యాయ పాఠశాలలు ఎక్కువగా వున్నాయి. హిమాచల్ ప్రదేశ్‌లో ఏకోపాధ్యాయ పాఠశాలలు అధికంగా వుండగా కేరళలో కూడా కొన్ని వున్నాయి. కాని వాటిలో విద్యార్థుల సంఖ్య చాలా తక్కువ.

Editor, Printer,Publisher and Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No. 8-82/11/1,Auto Nagar, Village: Bommakal, Mdl and District: Karimnagar - 505001, Telangana State. Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdl and Dist : Karimnagar - 505001,Telangana State. Editor : B.VENKATESHAM, Cell : 8941110143

# అసత్య ప్రచారాలు చేయడం తగదు

## -టిఆర్ఎస్ నాయకులకు టిపిసిసి సంయుక్త కార్యదర్శి సూచన



నంగునూరు, ఫిబ్రవరి 13 (తెలంగాణ పత్రిక):బీఆర్ఎస్ పార్టీ ప్రజల్లో ఉనికి కొల్పోంతుందనే భయంతో ఆ పార్టీ నాయకులు అసత్య ప్రచారాలకు పాల్పడుతున్నారని టిపిసిసి సంయుక్త కార్యదర్శి దేవులపల్లి యాదగిరి ఆరోపించారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం నాగరాజుపల్లిలో గురువారం కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. పైలెట్ ప్రాజెక్ట్ గా ఎంపిక చేసిన గ్రామాలలో అర్హులైన ప్రతి ఒక్కరికీ రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల మంజూరు పథకాలను పూర్తి స్థాయిలో అమలు చేయడం జరిగిందని అన్నారు. గ్రామాల్లో బీఆర్ఎస్ కార్యకర్తలు చేస్తున్న తప్పుడు ప్రచారాలను ఎవరు నమ్మవద్దని దేవులపల్లి యాదగిరి కోరారు.

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడాన్ని బిఆర్ఎస్ నాయకులు జీర్ణించుకోవడం లేదన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఉనికిని కొల్పోంతుందనే భయంతో తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం నాగరాజుపల్లి గ్రామంలో అధికారులచే అర్హులను గుర్తించి నాలుగు పథకాలను జనవరి 26న ప్రారంభించిందన్నారు. అర్హులైన వారికి నాలుగు పథకాలకు చెందిన ప్రొసీడింగ్స్ ను అధికారుల చేతుల మీదుగా పంపిణీ చేసి, పథకాలను 100 శాతం అమలు పర్చడం జరిగిందని పేర్కొన్నారు.

అయినప్పటికీ కొందరు కావాలని బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అసత్య ప్రచారాలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు చేస్తున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్ కార్యకర్తలు కావాలని సోషల్ మీడియా ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వంపై అసత్య ప్రచారాలు చేయడం సరైన విధానం కాదన్నారు. ప్రజలకు కాంగ్రెస్ పథకాలను పూర్తి స్థాయిలో అందించే విధంగా బీఆర్ఎస్ నాయకులు చూడాలే తప్ప ఇలాంటి తప్పుడు ప్రచారాలకు పాల్పడవద్దని సూచించారు. ఇప్పటికైనా బీఆర్ఎస్ నాయకులు తప్పుడు ప్రచారాలను మానుకోవాలని హెచ్చరించారు. బీఆర్ఎస్ చేస్తున్న తప్పుడు ప్రచారాలను ప్రజలు తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు ఎనగందుల యాదగిరి, చెలికాని యాదగిరి, నాగరాజు, శ్రీనివాస్, మహిపాల్ రెడ్డి, చేర్యాల బాలయ్య, లింగం, శ్రీనివాస్, రాజు, బాలయ్య, సాయిలు, భాస్కర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలను వెంటనే అమలు చేయాలి...

## రాష్ట్ర కార్యదర్శి గణపతి రెడ్డి -రాష్ట్ర మహిళా కన్వీనర్ పొట్ట యాదమ్మ

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి 13మండలంలోని గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలను వెంటనే అమలు చేయాలని ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి గణపతి రెడ్డి రాష్ట్ర మహిళా కన్వీనర్ పొట్ట యాదమ్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గురువారం రోజున కొలంపాక గ్రామంలో గ్రామ పంచాయతీ కార్మికులను సమస్యలను తెలుసుకొని వారు మాట్లాడుతూ గత మూడు నాలుగు నెలలకు సంబంధించిన పెండింగ్ వేతనాలను వెంటనే ఇవ్వాలని అన్నారు.అదేవిధంగా ప్రతి దసరా పండుగకు సబ్బులు డ్రెస్సులు చెప్పులు మొదలగు వాటిని కూడా ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని వారు అన్నారు.మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని పనిచేస్తున్న సమయంలో ట్రాక్టర్ మీది నుండి పడి మరణించిన కార్మికులకు 10 లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.అనివార్య కారణాల వల్ల మరణించిన కార్మికునికి పది లక్షల రూపాయలు వారి కుటుంబానికి పని కల్పించాలని ఆక్సిడెంట్



అయి కాళ్లు చేతులు విరిగి న కార్మికులకు 5 లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియా ఇస్తూ ఇన్సూరెన్స్ కల్పించాలని వారు డిమాండ్ చేస్తూ ప్రభుత్వాన్ని వారు కోరారు.గ్రామపంచాయతీ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బిక్షపతి సిఐటియు జిల్లా నాయకులు రమేష్ గ్రామపంచాయతీ కార్మికులు నాగరాజు శ్రీకాంత్ ప్రమీల సురేష్ నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# రైస్ మిల్ యజమానులకు హమాలీ కార్మికులకు మధ్య కుదిరిన కూలీరెట్ల ఒప్పందం



నర్సంపేట ఫిబ్రవరి 13 (తెలంగాణ పత్రిక) డిసెంబర్ 21-2024తో గతంలో యజమానులతో చేసుకున్న హమాలీ కూలీరెట్ల ఒప్పందం ముగిసినందున నూతన ఒప్పందం చేసుకొనుటకు యజమానులకు డిమాండ్ నోటీస్ అఖిలపక్ష కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఇవ్వటం జరిగినది. స్పం దించిన యాజమాన్యాలు గత మూడు దఫాలుగా చర్చలు జరిగినవి, కానీ విఫలం అయినవి. చివరికి గురువారం రోజు రైస్ మిల్లర్ అసోసియేషన్ అధ్యక్షులు గంధం నరేందర్ ప్రధాన కార్యదర్శి సింగిరికొండ మాధవ శంకర్ గారల ఆధ్వర్యంలో అఖిలపక్ష కార్మిక సంఘాల నాయకుల సమక్షంలో మరోసారి చర్చలు జరిగిఒక ఒప్పందానికి, అంగీకారానికి రావడం జరిగింది. గతంలో యజమానులు అన్ని రకాల పనులకు ఇచ్చిన పాత రేట్లపై 12 శాతం పెంచి ఇచ్చే విధంగా ఒప్పందం జరిగినది. అలాగే ఇట్టి ఒప్పందం డిసెంబర్ 21-2026 వరకు వర్తించును. ఈ చర్చలలో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ నర్సంపేట డివిజన్ అధ్యక్షులు గంధం నరేందర్, ప్రధాన కార్యదర్శి సింగిరికొండ మాధవ శంకర్, హమాలీ కార్మిక సంఘాల నాయకులు మోడెమ్ మల్లేశం, కొల్లూరి లక్ష్మీనారాయణ, ఘుంపెల్లి మునీశ్వర్, చింతం యాకన్న బొల్లి శ్రీనివాస్, సిరిపెల్లి పోషాలు, గాదం రవి, గడ్డం శ్రీనివాస్, బాస రాజేందర్, మంద మల్లయ్య, గొర్రె ప్రశాంత్, రవి, జనార్ధన్, సదయ్య, రాజు, శ్రీనివాస్, దేవన్న, లచ్చిబాబు, రవికుమార్, ఈర్ల రాజు, ఐలయ్య, చంద్రమౌళి, దయాకర్ తదితరులు పాల్గొన్నారు. విప్లవాభి వందనాలతో.... కామ్రేడ్ మోడెం మల్లేశం ఏఐఎఫ్ టి యు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు.

# పఠనా నైపుణ్యాలు పెంపొందించాలి

మహబూబ్‌నగర్ : విద్యార్థుల్లో పఠన నైపుణ్యాలు పెంపొందించాలని కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. పట్టణంలోని పాలకొండ మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆరో తరగతి విద్యార్థులతో ఇంగ్లిష్, తెలుగు పాఠ్యంశాలు చదివించి వారి నైపుణ్యాలు పరీక్షించారు. విద్యార్థులకు చదవడం, రాయడం నేర్పించాని ఉపాధ్యాయులకు సూచించారు. పాఠశాలలో కిచెన్ షెడ్‌కు సంబం?ధించి అంచనాలు రూపొందించాలన్నారు. అంతకుముందు పూర్వ ప్రాథమిక పాఠశాల అంగన్‌వాడీలను తనిఖీ చేశారు. అంగన్‌వాడీలో చిన్నారుల బరువులు పరిశీలించారు. ఓ పిల్లాడి బరువు తక్కువగా ఉండటం గమనించారు. పిల్లలకు, గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారం అందించాలని, బరువు, ఎత్తు పర్యవేక్షణ చేయాన్నారు. డీఈవో ప్రవీణ్‌కుమార్, సీఎంవో బైకాని బాలుయాదవ్ ఉన్నారు. ఆసుపత్రి పరిసరాలతో పాటు లోపల భాగాన్ని కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలని కలెక్టర్ విజయందిర బోయి వైద్యులు, మునిసిపల్ కమిషనర్ నూరుల్ నజీబ్‌కు సూచించారు. గురువారం భూత్పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో ప్రసూతి, జనరల్ వార్డును



ఆమె పరిశీలించారు. ప్రసూతి వార్డులో అపరిశుభ్రంగా ఉందని, వెంటనే శుభ్రం చేయాలని డాక్టర్ అబ్దుల్ రభ్‌కు సూచించారు. అదే విధంగా ఆసుపత్రి బయట పరిసరాలు అపరిశుభ్రంగా ఉండడంతో దాన్ని కూడా వెంటనే శుభ్రం చేయాలని మునిసిపల్ కమిషనర్‌ను ఆదేశించారు. వైద్యం బాగా చేస్తున్నారా? మందులు ఇస్తున్నారా? వైద్యులు సమయానికి ఆసుపత్రికి వస్తున్నారా? అని రోగులను అడిగి తెలుసుకున్నారు. యూనాని వైద్యుడు జహీరొద్దీన్, ఎంపీడీవో ప్రభాకర్ చారి, ఎంపీవో శ్రీదేవి పాల్గొన్నారు.

# సామాజిక తనిఖీలకే పరిమితం

నాగర్‌కర్నూల్, : ఉపాధి హామీ పథకంలో మాన్యువల్ పద్ధతి ద్వారా జరిగిన చెల్లింపుల్లో రూ.లక్షల అవినీతి జరిగింది. ఉమ్మడి జిల్లాలో 2023-24 సంవత్స రంలో చేపట్టిన సోషల్ ఆడిట్‌లో ఈ విష యం బయటపడింది. అధికారుల ఉదాసీనత కారణంగా సొమ్ము రికవరీ కావడం లేదు. ఉమ్మడి జిల్లాలో నాగర్‌కర్నూల్, వనపర్తి, మహ బూబ్‌నగర్, నారాయణపేట, గద్వాల జిల్లాలు ఉండగా అంతటా ఈ ప్రహసనం కొనసాగిం ది. సామాజిక తనిఖీల పేరిట గ్రామాల్లో వి చారణ చేస్తున్నప్పటికీ రికవరీని ఏమాత్రం పట్టించుకోకపోవడంపై డీఆర్‌డీఏ అధికారులపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. నాగర్‌కర్నూల్ జిల్లాలో 1,81,586 జాబ్‌కార్డులు ఉండగా, వారికి 32,42,427పని దినాలను కల్పించారు. ఉపాధి హామీ పథకంలో భాగంగా 3,623 ప నులు చేపట్టారు. సామాజిక తనిఖీలో రూ. 9,31,885 గోల్‌మాల్ అయ్యాయని నిర్ధారిం చినా రికవరీకి మాత్రం అధికారులు సాహసిం చడం లేదు. కేవలం షోకాజ్ నోటీసులు జారీ చేసి వదిలేస్తున్నారు. నారాయణపేట జిల్లాలో కూడా ఇదే పరిస్థితి నెలకొంది. జిల్లాలో దాదాపు రూ.16లక్షల అవినీతి చోటు చేసుకున్నట్లు సామాజిక తనిఖీలో తేలిన అధికారికమైన ఒ త్తిళ్లతో ఆఫీసర్లు రికవరీ చేయడానికి సాహ సించడం లేదు. వనపర్తిలో దాదాపు రూ.8లక్ష ల అందిన కాడికి దోచుకున్నారు. ఇం దులో అధికారుల ప్రమేయం కూడా ఉంది. ఉపాధి హామీ పథకంలో అక్రమాలు చో టు చేసుకున్నప్పుడల్లా క్రిమినల్ కేసులు న మోదు చేస్తున్నామని అధికారులు చెబు తున్నారు. కానీ నామమాత్రంగా పోలీసుల కు ఫిర్యాదు చేసి ఆ తర్వాత పట్టించుకోవ డం లేదు. లింగాల మండలంలో ఉపాధి హామీ పథకంలో అక్రమాలు జరిగాయని సిబ్బందిపై కేసులు నమోదు చేసినా ఇప్ప టి వరకు రికవరీ చేయకపోవడం గమనా ర్హం. నాగర్‌కర్నూల్, తాడూరుతోపాటు మ రో పది మండలాల్లో రెగ్యులర్‌గా ఉపాధి హామీలో అక్రమాలు జరుగుతున్న అధికా రులు నోరు మెదపకపోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

# బదిలీపై వెళ్తున్న కార్యదర్శి సౌమ్యను ఘనంగా సన్మానించిన మాజీ ఉప సర్పంచ్ మల్లెల లావణ్య కృష్ణ

రాజేంద్రనగర్ ప్రతినిధి, ఫిబ్రవరి 13, తెలంగాణ పత్రిక.ఉద్యోగమే పరమవదిగా ప్రజలే దేవుళ్ళుగా గ్రామపంచాయతీ ఏర్పాటు నుంచి నేటి వరకు ఎలాంటి కష్టనష్టాలు వచ్చిన గ్రామాన్ని సుందరీకరించడమే ప్రథమ కర్తవ్యంగా ఉద్యోగ బాధ్యతలు చేపట్టడం జరిగిందని పుటవాని గూడ గ్రామ కార్యదర్శి సౌమ్య సూచించారు.గురువారం కేశంపేట మండలం పుట్టవాని గూడ గ్రామ కార్యదర్శి సౌమ్య ఫారుక్ నగర్ మండలం కిషన్ నగర్ కు ఉద్యోగరీత్యా బదిలీ అయిన దాన్ని పురస్కరించుకొని పుటవాని గూడ గ్రామ మాజీ ఉప సర్పంచ్ మల్లెల లావణ్య కృష్ణ ఆధ్వర్యంలో సన్మానించడం జరిగిందని పుటవాని గూడ గ్రామ కాంగ్రెస్ పార్టీ హౌస్ సొసైటీ చైర్మన్ కాట్రావత్ భాస్కర్ నాయక్ తెలిపారు.ఈ సందర్భంగా గ్రామ కార్యదర్శి సౌమ్య మాట్లాడుతూ..గ్రామానికి నూతనంగా విచ్చేస్తున్న కార్యదర్శికి గ్రామములో ప్రజలందరూ సహకరించి తమ సమస్యలకు పరిష్కార మార్గం దిశగా ప్రతి ఒక్కరు సహాయ సహకారాలు అందించాలని ఆమె కోరారు.గ్రామంలో నా వంతు సహాయ సహకారాలు గ్రామ ప్రజలకు



అందించడంలో పూర్తి మద్దతును ఇచ్చినందుకు గ్రామ ప్రజలకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి ఉపాధ్యాయురాలు సువర్ణ,కేశంపేట్ నరసింహ మాదిగ,పెద్దిని కృష్ణ,జంగా ప్రవీణ్ కుమార్,కేశంపేట్ వెంకటయ్య,గోవు రాజు,పెద్దిని శారదమ్మ,తోకల బాలయ్య,సత్యమ్మ,పాపిరెడ్డిగూడెం జ్యోతి,బాలమణి తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ విలువలను కోల్పోయిన పాలక పార్టీలు త్యాగాల పునాదులపైనే కష్టజీవుల రాజ్యం

## ఈనెల 14 నుంచి 21 వరకు అమరజీవి తాండ్ర కుమార్ మూడో వర్ధంతి వారోత్సవాలు- ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్

నర్సంపేట ఫిబ్రవరి 13 (తెలంగాణ పత్రిక) ఎన్నికల హామీలను విస్మరించి ప్రజలను మభ్యపెట్టి తప్పుదోవ పట్టించి స్వార్థపూరిత విధానాలతో అధికారమే పరమావధిగా రాజకీయ విలువలను కోల్పోయి పాలక పార్టీలు ప్రజలను కష్టాలపాలు చేస్తున్నాయని ఈ క్రమంలో త్యాగాల పునాదులపై కష్టజీవుల రాజ్యాన్ని స్థాపించేందుకు ఎర్రజెండా కార్యకర్తలు కృషి చేయాలని ఎం సి పి ఐ (యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ పిలు పునిచ్చారు. ఎం సి పి ఐ (యు) ఎస్ఆర్ఆర్ తోట ఏరియా ముఖ్య కార్యకర్తల సమావేశం కామ్రేడ్ ఎగ్గెని మల్లికార్జున్ అధ్యక్షతన స్థానిక పరపతి సంఘం లో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన పెద్దారపు రమేష్ మాట్లాడుతూ దేశంలో కార్పోరేట్ శక్తుల ఆస్తులు లక్షల కోట్ల రూపాయలు పెరుగుతుండగా శ్రమజీవుల నిత్యవసరాలు మాత్రం తీరటం లేదని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు లక్షల కోట్ల బడ్జెట్ లు ప్రవేశపెట్టిన సగటు మనిషికి ఎలాంటి ప్రయోజనం చేకూరడం లేదని బడ బాబులకు మాత్రం సబ్సిడీలు రాయితీలు మాఫీలు చేస్తున్నారని కష్టానికి తగిన ప్రతిఫలం కనీస అవసరాల ఏర్పాటు అందరి ద్రాక్ష గానే మిగిలిందని ఈ క్రమంలో వామపక్ష కమ్యూనిస్టు పార్టీలు ప్రజలకు అండగా పోరాటాలు చేసినప్పటికీ పార్లమెంటరీ రంగంలో ఓట్లు సీట్లు రాకపోవడంతో బలహీన పడ్డట్లు దోపిడి పాలకవర్గాలు తప్పుడు ప్రచారాన్ని నిర్వహిస్తున్నాయని కానీ కమ్యూనిస్టులు ఓట్లు సీట్లు అధికారం లక్ష్యంగా కాకుండా ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు సాగుతాయని ఆ దిశలో ఎంసీపీఐయు త్యాగాల పునాదులపై అమరుల ఆశయాలను పునికి పుచ్చుకొని విలువలతో కూడిన రాజకీయాలను ప్రజా పోరాటాలను నిర్వహిస్తుందని అన్నారు. వరంగల్ నగర సమస్యలపై పార్టీ



కార్యకర్తలు ప్రజలను సమీకరించి ఎక్కడికి అక్కడ ఉద్యమించాలని పిలుపునిచ్చారు. అలాగే పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా పనిచేస్తూ అమరుడైన కామ్రేడ్ తాండ్ర కుమార్ మూడవ వర్ధంతి సందర్భంగా ఈనెల 14 నుంచి 21 వరకు భూమి-ఇండ్లు-ఇళ్ల స్థలాలు-ప్రభుత్వ విధానాలు-మన కర్తవ్యం అనే అంశంపై సదస్సులు సెమినార్లు రౌండ్ సమావేశాలు నిర్వహించాలని కోరారు. అనంతరం కామ్రేడ్ తాండ్ర కుమార్ మూడో వర్ధంతి ప్రచార కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి నర్ర ప్రతాప్ నగర కార్యదర్శి సుంచు జగదీశ్వర్ ఎస్ ఆర్ ఆర్ తోట ఏరియా కార్యదర్శి ఐతం నాగేష్ నాయకులు కొమ్ముని రాజేందర్ శీను దొంత మార్కండేయ మాలి ప్రభాకర్ అప్పన్నపూర నరసయ్య రాయినేని ఐలయ్య జటబోయిన నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# స్కూల్ ఆటో బోల్తా ఇద్దరు విద్యార్థులకు గాయాలు.....

నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి13:- స్కూల్ నుంచి ఇంటికి వెళ్తున్న విద్యార్థుల ఆటోలో బోల్తా పడింది. ఈ ఘటన నగరంలోని సుభాష్ నగర్ లో జరిగింది.వివరాల్లోకి వెళ్ళితే..నగరంలోని ఎస్ఎఫ్ఎస్ స్కూల్ లో ఆరవ తరగతి చదువుతున్న షేక్ హైమద్, వినిత్ నంద లతో పాటు మరి కొందరు విద్యార్థులు స్కూల్ నుంచి ఇంటికి వెళ్ళే క్రమంలో ఒక్కసారిగా ఆటో బోల్తా పడింది.దీంతో షేక్ హైమద్, వినిత్ నంద లకు గాయాలయ్యాయి.స్థానికుల గమనించి హుటాహుటిన నిజామాబాద్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స అందిస్తున్నారు. గత కొన్ని నెలలుగా ఆటోవాలాలు తమ ఇష్టారాజ్యంగా చిన్నారుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని పలువురు స్థానికులు వాపోయారు. ఇలాంటి సంఘటనలు మళ్లీ జరగకుండా ఆర్టిఏ అధికారులు, ట్రాఫిక్ పోలీసులు, జిల్లా కలెక్టర్, జిల్లా విద్యాశాఖ అధికారులు కఠినమైన చర్యలు తీసుకోవాలని కోరారు.



# నిబంధనలకు విరుద్ధంగా ఇటుక బట్టీల వ్యాపారం

ముధోల్, : నిర్మల్ జిల్లా ముధోల్ మండలంలో నిబంధనలకు విరుద్ధంగా ఇటుక బట్టీల వ్యాపారం జోరుగా కొనసాగుతోంది. ఎండాకాలం సమీపించడంతో ఇప్పటి నుండే ఇటుకల వ్యాపారం మొదలైంది. ఇతర రాష్ట్రాల నుండి కూలీలను తీసుకువచ్చి, కనీస నిబంధనలు పాటించకుండా యథేచ్ఛగా వ్యాపారం కొనసాగించడం పలు సమస్యలకు దారితీస్తోంది. కనీసం అధికారులు అక్రమ ఇటుక బట్టీల వైపు కన్నెత్తి చూడకపోవడం పలు అనుమానాలకు దారితీస్తోంది. వేసవికాలంలో ఇళ్ళ నిర్మాణాలు ఎక్కువ జరగడంతో, గ్రామీణ ప్రాంతాల్లో ఇళ్ల నిర్మాణాలకు ఇటుకలను వాడుతున్నారు. దీంతో వీటికి మంచి గిరాకీ వుంది. ఈ నేపథ్యంలో మండలంలో బైంసా - నిజామాబాద్ జాతీయ రహదారి వెంట భారీస్థాయిలో ఇటుక బట్టీలు పుట్టగొడుగుల్లా పుట్టుకొచ్చాయి. పచ్చని పంట పొలాల మధ్య ఇలా ఇటుక బట్టీలు తయారు చేయడం వల్ల పక్కనే ఉన్న పంటలకు నష్టం వాటిల్లుతోందని పలువురు రైతులు వాపోతున్నారు. రోడ్డు పక్కనే బట్టీలకు నిప్పు పెట్టడంతో రోడ్డు మొత్తం పొగతో నిండుతోంది. దీంతో ఆ దారిలో వచ్చి వెళ్లే ప్రయాణికులకు పలు సమస్యలు తలెత్తుతున్నాయని, పలు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని ప్రయాణికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరారు. ముధోల్ మండలంలోని న్యూముద్గల్ గ్రామంలో ప్రాథమిక పాఠశాల పక్కనే ఓ యజమాని ఇటుక బట్టీలు నిబంధనలకు విరుద్ధంగా తయారు చేయడంతో పాఠశాల కిటికీల్లో నుండి పొగ, దుమ్ము, దూళితో నానారకాలుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఓ పక్క విద్యార్థుల తల్లిదండ్రులు సమస్యలు ఎదుర్కొంటున్నారు. మరో పక్క నివాస గృహాలు పక్కనే ఇటుక బట్టీలు తయారు చేయడం వల్ల దుమ్ము, దూళి, పొగ, వాసన లాంటివి ప్రత్యక్షంగా పరిసర గ్రామాలను చుట్టుముట్టుతున్నాయి. దుస్తులు ఉతికి బయట ఆరేసుకోవడానికి వీల్లేని పరిస్థితి ఏర్పడిందని, ఇటుక బట్టీలు కాల్చేటప్పుడు వచ్చే వాసన భరించలేని దుస్థితి నెలకొందని కొంత మంది గృహిణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తమ భవనం కూడా నలుపు రంగులోకి మారిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. %ఎలాంటి పన్ను కట్టని వ్యాపారులు ఏటా రూ.కోట్లలో వ్యాపారం జరుగుతున్నా వీటి నిర్వాహకులు గ్రామ పంచాయతీలకు ఎలాంటి పన్నులు చెల్లించడం లేదు. వ్యాపారంలో 2శాతం పన్ను చెల్లించాలని



నిబంధనలున్నా బట్టీల వ్యాపారులు పట్టించుకోవడం లేదు. తరోడా, చించాల, సరస్వతి నగర్, పిప్రి, ముద్గల్ గ్రామాల్లో ఇటుకబట్టి కేంద్రాలు ఏర్పాటు చేశారు. ప్రతి బట్టీలోనూ దాదాపు లక్ష నుంచి పది లక్షల వరకు ఇటుకలు కాల్చి ఒక్కొక్కటి రూ.8ల చొప్పున మార్కెట్లో విక్రయిస్తుంటారు. ఒక యాజమాని కనీసం ప్రతి వేసవిలో 5లక్షల నుంచి 10 లక్షల వరకు ఇటుకలు విక్రయిస్తారు. వీటి ద్వారా సుమారు రెండు కోట్ల రూపాయలు వరకు వ్యాపార లావాదేవీలు జరుగుతుంటాయి. కానీ పంచాయతీలకు ఎలాంటి పన్నులు చెల్లించడం లేదు. విక్రయ సమయంలో ఎలాంటి రసీదులు ఇవ్వడం లేదు. దీంతో వాణిజ్య పన్నుల శాఖకు చెల్లించాల్సిన రెండు శాతం పన్నులు చెల్లించడం లేదు. పంచాయతీ రాజ్ యాక్టు ప్రకారం గ్రామంలో జరిగే విక్రయాల్లో 2శాతం పంచాయతీ ఖాతాల్లో ఖచ్చితంగా జమ చేయాల్సి ఉంటుంది. కానీ వ్యాపారికి నేరుగా కొనుగోలు దారులు డబ్బులు చెల్లించడంతో పంచాయతీ ఆదాయానికి గండి పడుతోంది. పచ్చని పొలాల్లో ఇటుకబట్టీల వ్యాపారం భూ పరిరక్షణ చట్టం ప్రకారం వ్యవసాయానికి పనికి రాని భూముల్లోనే ఇటుక బట్టీలు నిర్వహించాలి. కానీ గ్రామీణ ప్రాంతాల్లో నిబంధనలకు విరుద్ధంగా పచ్చని పంట భూముల్లో ఇటుక బట్టీలు ఏర్పాటు చేస్తున్నారు.

## అయోధ్య రామయ్య దర్శనం చేసుకున్న కవ్వ గూడ గ్రామస్తులు



రాజేంద్రనగర్ ప్రతినిధి, ఫిబ్రవరి 13,తెలంగాణ పత్రిక..రాజేంద్ర నగర్ నియోజకవర్గంలోని శంషాబాద్ మండలం కవ్వగూడ మాజీ ఎంపీటీసీ రోడ్డ నాగేష్ అయోధ్యలోని రామయ్య దివ్య దర్శనం చేసుకున్నారు. దర్శనం చేసుకున్న గ్రామం లో ఉన్న ప్రతి కుట్టుబ%శీ% సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నారు రైతులకు పంటలు బాగా పండాలని కోరుకున్నారు. రెండవ సారి అయోధ్య దివ్య దర్శనం చేసుకున్న నాగేష్ మరియు వారి మిత్ర బృందం తో మొదటిసారి 1992 లో వెళ్లిన నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు.అయోధ్య రామయ్య దర్శనం చేసుకున్న వారిలో కవ్వ గూడ మాజీ ఉపసర్పంచ్ కృష్ణ, యదయ్య, నరసింహ, అమర్,గణేష్, బాలరాజు, మాణిక్ రావు, ఈశ్వరయ్య, బాలరాజ్, పవన్ పాల్గొన్నారు......

## పలు అభివృద్ధికార్యక్రమాలకు శంకుస్థాపనలు చేసిన ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డి



పెబ్బేరు ఫిబ్రవరి 13( తెలంగాణ పత్రిక)గ్రామాల సర్వతోముఖభివృద్దె కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యం అని ఉమ్మడి పెబ్బేరు మండల పరిధిలో గురువారం రోజు వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి, గ్రామాలల్లో ఎస్సీ సబ్ ప్లాన్ ద్వారా విడుదల అయినా సిసి రోడ్లు, కళ్యాణ్ లక్ష్మి చెక్కులు, సీఎంఆర్ఎఫ్ చెక్కులు, అదేవిధంగా అంగన్వాడి భవనా లకు, హైమాక్స్ లైట్లు పిటి రోడ్ల భూమిపుజాలు చేసి పలు అభివృద్ధి పనులకు, శంకుస్థాపనలు చేసారు. వారితోపాటు మహిళలు, ప్రజలు సంతోషం వ్యక్తపరిచారు. పెబ్బేరు పట్టణ, ఉమ్మడి మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొని విజయవంతం చేశారు

## మేఘనా.!శతమానంభవతి.. ఎమ్మెల్యే దంపతుల ఆశీస్సులు.



(తెలంగాణ పత్రిక) నెల్లికుదురు ఫిబ్రవరి 13: మండలంలోని మునిగల వీడు గ్రామానికి చెందిన కాంగ్రెస్ యువజన విభాగం డివిజన్ నేత తుప్ప తురి రాజు యాదవ్ సోదరుడు వీరస్వామి-మమత దంపతుల కూతురు చిన్నారి మేఘన చీరకట్టు వేడుకకు ఎమ్మెల్యే మురళి నాయక్-ఉమ దంపతులు హాజరయ్యారు. శతమానం భవతి అంటూ ఆశీర్వదించారు.కాంగ్రెస్ నాయకులు యాదవ రెడ్డి ప్రభాకర్ గౌడ్ లక్ష్మారెడ్డి బాలాజీ రంజిత్ రెడ్డి వెంకటేష్ తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఉచితంగా కంటి అద్దాలు పంపిణీ




పెబ్బేరు ఫిబ్రవరి13 ( తెలంగాణ పత్రిక)పెబ్బేరు తెలంగాణ మోడల్ స్కూల్ విద్యార్థులకు గురువారం రాష్ట్రీయ బాల స్వస్తియ వైద్యులు శ్వేతా, సునీల్ ఆధ్వర్యంలో కంటి అద్దాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పెబ్బేరు, శ్రీరంగాపూర్ ఉమ్మడి మండలలోని విద్యార్థులు కంటి పరీక్షలు నిర్వహించగా, కంటి సమస్యలు ఉన్న విద్యార్థులకు గుర్తించి మొదటి విడత గా 55మంది విద్యార్థులకు అద్దాలు పంపిణీ చేశామన్నారు

## సక్రమంగా రాణి మిషన్ భగీరథ నీరు

(తెలంగాణ పత్రిక రేగోడు.ఫిబ్రవరి 13 )మండల కేంద్రంమైన రేగోడు లో మిషన్ భగీరథ నీళ్లు రెండు రోజుల నుండి సక్రమంగా రాకపోవడంతో ప్రస్తుతం ప్రభుత్వం కారణంగానే నీలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని రేగోడు గ్రామ ప్రజలు వాపోతున్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం మారిపోవడంతో ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ఆయంలో తాగునీటి కోసం ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అధికారులల అధికారుల అలసత్వము ప్రభుత్వం నిర్లక్ష్యమో కానీ తాగు నీటి కోసం నాన్న ఇబ్బందులు రేగోడు ప్రజలు ఎదుర్కొంటున్నారు. అధికారులు అల సత్వమో మిషన్ భాగీరథ సిబ్బంది కారణం వల్ల ప్రస్తుతం ఉన్న పార్టీకి నష్టం వాటిలుతుంది. ఏది ఏమైనప్పటికీ మిషన్ భగీరథ నీళ్లను సక్రమంగా అందించాలని రేగోడు గ్రామ ప్రజలు కోరుతున్నారు. ఈ విషయంపై తెలంగాణ పత్రిక విలేఖరి రేగోడు గ్రామ కార్యదర్శి అరుణ్ కుమార్ కు వివరణ కోరగా లైన్ మెన్కు చెప్పి మిషన్ భగీరథ నీళ్ల సక్రమంగా వచ్చేటట్టు చూస్తానని వివరణ ఇచ్చారు.



# ఖాతాదారులకు సైబర్ క్రైమ్ షాక్..!

### - విదేశాల నుంచి హవాలా డబ్బు వచ్చిందని అనుమానంతో ఖాతాలు ఫ్రీజ్
### - జిల్లా వ్యాప్తంగా రోజుకు పదుల సంఖ్యలో అకౌంట్ ఫ్రీజ్ కేసులు నమోదు

నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి13:- స్వంత ఊరిలో పని దొరకక పుట్ట కూటి కోసం సప్త సముద్రాలు దాటి విదేశాలలో పని చేస్తున్న ప్రవాస భారతీయుల అక్కడి తిప్పలు అక్కడ వేరు ఉన్నప్పటికీ సాధక బాధకలు భరిస్తూ పని చేస్తే వచ్చిన జీతాన్నీ కుటుంబ సభ్యుల కు పంపిన తర్వాత అకౌంట్లో జమ అయినా సరైన ఆధారాలు లేకుంటే ఖాతాలు స్తంభించే పరిస్థితి నెలకొంది. వారి కుటుంబ సభ్యుల బ్యాంక్ ఖాతాల్లో ఆ మొత్తాలు జమ కాగానే సైబర్ క్రైమ్ విభాగం రంగంలో దిగి సరైన ఆధారాలు లేకుండా డబ్బు లావాదేవీ జరిగిందని అనుమానిస్తూనే విచారణ ప్రారంభమయ్యేలోపే అకౌంట్లను ఫ్రీజ్ చేస్తుంది. నిజామా బాద్‌లో ఇటీవలి కాలంలో జరుగుతున్న సంఘటనలు ఖాతాదా రులను ఆందోళనకు గురిచేస్తున్నాయి. గంగామణి అనే మహిళకు ఆమె భర్త దుబాయ్ నుంచి డబ్బు పంపిన డబ్బులు ఖాతా లో జమ అయినట్టు టింగ్ టింగ్ మెసేజ్ రాగానే సంతోషించి మరుసటి రోజు బ్యాంక్లో నగదు తీసుకోవడానికి వెళ్ళిన ఆమెకి ఖాతా నిలిపివేయబడింది అనే సమాధానం లభించడంతో ఆమె కళ్లు చెమ్మగిల్లాయి. "నా భర్త కష్టపడితే మా కుటుంబం బతుకుతుందనుకుంటే ఇదెక్కడి న్యాయం ? అని కన్నీళ్లు పెట్టుకుంది.

**ఎందుకు ఫ్రీజ్ అయ్యింది?**

దుబాయ్లోని ఒక ప్రైవేట్ కంపెనీలో పనిచేస్తున్న గంగామణి భర్త తన స్నేహితుడికి కొంత డబ్బు అప్పుగా ఇచ్చాడు. గంగామణి భర్త తన స్నేహితుడికి అప్పుగా ఇచ్చిన డబ్బును తిరిగి అందుకునే సమయంలో స్నేహితుడు ప్రత్యక్షంగా పంపించకుండా ఇండియాలో ఉన్న మరో మద్దతుదారుడి ఖాతా ద్వారా ఆమె ఖాతాలోకి జమ చేయించాడు. ఇది హవాలా లావాదేవీ అని అనుమానం కలగడంతో సైబర్ క్రైమ్ పోలీసులు బ్యాంకుకు సమాచారం ఇచ్చి ఖాతా ఫ్రీజ్ చేయించింది.తను అమాయకురాలు ఎలాంటి తప్పు చేయలేదు కానీ ఎవరో చేసిన తప్పుకు నా ఖాతా ఆపేయడం ఏంటి ? అని ఆలోచిస్తూ ఆమె మానసిక శిక్ష గురి అయింది.

సైబర్ క్రైమ్ కార్యాలయానికి క్యూ..

నిజామాబాద్ సైబర్ క్రైమ్ విభాగంలో ప్రతిరోజూ చాలా మంది తమ ఖాతాల గురించి విచారించేందుకు వెళుతున్నారు. అకస్మాత్తుగా ఖాతా ఫ్రీజ్ కావడంతో ప్రజలు సైబర్ క్రైమ్ కార్యాలయనికి వెళ్లి తమ అకౌంట్ స్టేటస్ చెక్ చేయించుకోవాల్సిన పరిస్థితి వచ్చింది. హవాలా డబ్బు: గల్ఫ్ నుంచి భారీగా నగదు ప్రవాహం.. గల్ఫ్ దేశాల నుంచి హవాలా మార్గంలో భారీగా నగదు నిజామాబాద్ జిల్లాలో ప్రవహిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. ఈ నిధులు అక్రమ వ్యాపారాలకుజి ముడిపడి ఉన్నాయని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. విశ్వసనీయ సమాచారం మేరకు నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల్లో హవాలా ద్వారా డబ్బు లావాదేవీలు కొనసాగుతున్నాయనీ ముఖ్యంగా గల్ఫ్ దేశాల్లో పనిచేసే కార్మికులు అక్కడి మనీ ఎక్స్చేంజ్ లకు వెళ్లి పంపే బదులు తమ క్యాంప్ ల వద్ద ఉండే హవాలా ఏజెంట్‌ల ద్వారా పెద్ద మొత్తంలో డబ్బు పంపుతున్నారని ప్రభుత్వం పసిగట్టి హవాలా ను పూర్తి గా నిర్మూలించడానికి సైబర్ క్రైమ్ విభాగం ద్వారా కేసులు నమోదు చేయిస్తున్నారు. అధికారులు హవాలా ముఠాల పనితీరును గమనించి నిఘా పెంచారు. ముఖ్యంగా గల్ఫ్ నుంచివచ్చే నగదు చలామణిపై కఠిన నియంత్రణ విధించాలని ఆర్థిక నేర విభాగం ఆలోచిస్తోంది. ప్రవాసీయులారా జాగ్రత్త




సుమ.. ప్రస్తుతం విదేశాల్లో పని చేసే వేలాది మంది ప్రవాస భారతీయులు (ఎన్ఆర్ఐ) తమ సంపాదనను కుటుంబ సభ్యులకు పంపించేటప్పుడు సరైన మార్గాలను పాటించకపోతే వారి కుటుంబాలు ఆర్థిక ఇబ్బందుల్లో పడే అవకాశం ఉంది. ప్రస్తుతం విదేశాల్లో పని చేసే వేలాది మంది భారతీ యులు "సులభమైన మార్గాల" పేరుతో నకిలీ ఏజెంట్ల ద్వారా డబ్బును పంపిస్తుండటంతో కుటుంబాలు ఆర్థిక ఇబ్బందుల్లో పడే ప్రమాదం పెరిగింది. ప్రభుత్వ అనుమతితో ఉన్న విదేశీ ఎక్స్ఛేంజ్ సేవలను వినియోగించుకోవాలి బ్యాంక్ మేనేజర్ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, నందిపేట్. మా బ్రాంచ్ లోనే రోజుకు చాలా ఖాతాలు ఫ్రీజ్ అవుతున్నాయి. ఎక్కువగా విదేశాల నుంచి మూడో వ్యక్తుల ద్వారా డబ్బు రాగానే సైబర్ క్రైమ్ విభాగం అనుమానాస్పదంగా గుర్తించి దర్యాప్తుకు ప్రారంభించి మొదటి క్షణం బ్యాంకు ఖాతాను ఫ్రీజ్ చేస్తుంది. ప్రజలు డబ్బు పంపేటప్పుడు ప్రభుత్వ అనుమతితో ఉన్న విదేశీ ఎక్స్ఛేంజ్ సేవలను మాత్రమే ఉపయోగించాలి. లేకపోతే వారి ఖాతా బ్లాక్ అయ్యే ప్రమాదం ఉంది.

# ప్రతిపాదనలు ఘనం.. ప్రగతి గగనం!

పెద్దపల్లి:పెద్దపల్లి పట్టణంలో పలు అభివృద్ధి పనులు నిధుల కొరతతో నిలిచిపోయాయి. బంధంపల్లిలో వైకుంఠధామం నిర్మాణం అర్ధంతరంగా నిలిచిపోగా, నిట్టూరు రోడ్డులోని మరో వైకుంఠధామానికి రూ.కోటి నిధులు విడుదలైనప్పటికీ పనులు మొదలు కాలేదు. రూ.2.75 కోట్లతో చేపట్టిన సమీకృత మార్కెట్ సముదాయ నిర్మాణం కూడా అసంపూర్తిగా నిలిచింది. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో టీయూఎఫ్ఐడీసీ నిధులతో చేపట్టిన పనులు నిధుల కొరతతో రద్దయ్యాయి. అసలే నిధుల కొరత వెంటాడుతుండగా పురపాలిక భవనానికి సామర్థ్యానికి మించి నిధులు వెచ్చించడం గుదిబండగా మారింది. 2013లో రూ.2 కోట్ల అంచనాతో భూమిపూజ నిర్వహించారు. అనంతరం 2017లో అంచనా వ్యయం పెంచి రూ.3.50 కోట్లతో మరోసారి శంకుస్థాపన చేశారు. రెండు సార్లు ఇద్దరు మంత్రుల చేతుల మీదుగా శిలాఫలకాలు ఆవిష్కరించారు. నిర్మాణానికి కేవలం రూ.21 లక్షలు మాత్రమే విడుదల కాగా వ్యయం రూ.5 కోట్లకు పెరిగింది. గుత్తేదార్లకు రూ.2 కోట్ల వరకు చెల్లించాల్సి ఉండగా మిగతా సొమ్మును సాధారణ, ఎల్ఆర్ఎస్ నిధుల నుంచి వెచ్చించారు. సుల్తానాబాద్ పురపాలక సంఘానికి వివిధ పన్నుల ద్వారా ఏటా దాదాపు రూ.92.15 లక్షల ఆదాయం సమకూరుతోంది. బడ్జెట్ ప్రతిపాదనల మేరకు ప్రభుత్వ గ్రాంట్ల ద్వారా రూ.5 కోట్ల టీయూఎఫ్ఐడీసీ నిధులు, పట్టణ ప్రగతి కింద రూ.19.30 లక్షలు, అమృత్ రూ.18.40 కోట్లు, ఎస్డీఎఫ్ రూ.10 లక్షలు రావాల్సి ఉంది. నిధులు మంజూరు కాక పట్టణ ప్రగతి, ఎస్డీఎఫ్ పనులు నిలిచిపోయాయి. చేసిన పనులకు సంబంధించి గుత్తేదార్లకు రూ.77.36 లక్షలు చెల్లించాల్సి ఉంది.



రామగుండం నగరపాలక ప్రాంతంలో పలు అభివృద్ధి పనులకు ప్రభుత్వ నిధులు విడుదల కాకపోవడంతో అర్ధంతరంగా నిలిచిపోయాయి.

ఇందులో రెండు సమీకృత మార్కెట్ భవనాలు, సామాజిక భవనాలు, అంబేడ్కర్ విజ్ఞాన కేంద్రం, బహుళ ప్రయోజనకర భవనం తదితర నిర్మాణాలున్నాయి. ఒక్కొక్క భవనానికి రూ.కోటి నుంచి రూ.8 కోట్ల వరకు మంజూరు చేశారు. రూ.కోటికి పైగా వెచ్చించి పనులు చేసినా బిల్లులు రాకపోవడంతో గుత్తేదార్లు పనులు వదిలేశారు. నగరపాలిక నిధులతో చేపట్టిన పనులకు కూడా బిల్లులు రావడం లేదు. నగరంలో దాదాపు రూ.8 కోట్ల వరకు బకాయిలున్నాయి. వివిధ రకాల పన్నులతో వచ్చే సాధారణ ఆదాయం ఒప్పంద కార్మికుల వేతనాలు, నగరపాలిక నిర్వహణకే సరిపోతోంది. ఇప్పటికే పనులు నిలిచిపోగా కొత్తగా అభివృద్ధి పనులను ప్రకటిస్తూ, ప్రారంభించడం గమనార్హం.

# మానసిక ఒత్తిడితోనే అధిక వ్యాధులు



కరీంనగర్ :ఉరుకులు పరుగుల జీవితంలో శారీరక శ్రమ కంటే మానసిక ఒత్తిడితోనే ఎక్కువ రోగాలు వచ్చే అవకాశం ఉందని.. ఒత్తిడిని తగ్గించుకునేందుకు ప్రతి రోజు అరగంట వ్యాయామం చేయడం ఆరోగ్యానికి మేలని వైద్యులు సూచిస్తున్నారు. ప్రముఖ గైనకాలజిస్టు ఎడవెల్లి శైలజ, ఫిజీషియన్ విజయ్‌మోహన్‌రెడ్డి, గుండె వైద్య నిపుణులు దినకర్, న్యూరో సర్జన్ వెంకటేశ్‌లు పాల్గొని ఆరోగ్యపరమైన జాగ్రత్తలను సూచించారు. మారుతున్న జీవనశైలిలో దీర్ఘకాలిక వ్యాధులు వస్తున్నాయి. సమయానికి మందులు వాడి నియంత్రణలో ఉంచుకోవాలి. లేదంటే కిడ్నీ, గుండెలపై ప్రభావం పడుతుంది. అధిక సమయం కూర్చోకుండా ప్రతి గంటకు 5 నిమిషాలు లేచి నడవాలి. ఉదయం వ్యాయామం ఎంతో ఉపయోగపడుతుంది. ప్రభుత్వ ఆసుపత్రుల్లోనూ బీపీ, మధుమేహం ఔషధాలిస్తున్నారు. జనరిక్ మందులూ వాడొచ్చు. గతంలో నాడీ పట్టి మందులు రాసేవారు. ప్రస్తుతం స్పష్టత కోసం పరీక్షల అనంతరం మందులు రాస్తున్నాం. కొన్ని ప్రధాన శస్త్రచికిత్సలకు రెండో వైద్యుడి అభిప్రాయం తీసుకుంటే మంచిది. గతంతో పోలిస్తే ఇప్పుడు మహిళల్లో అనారోగ్య సమస్యలు అధికంగా వస్తున్నాయి. ప్రధానంగా మూడు రకాల సమస్యలతో ఇబ్బంది పడుతున్నారు. ఒక్కటి యుక్త వయసులో ఇబ్బందులు, రెండోది పాలిసిస్టిక్ ఓవేరియన్ డిసీజ్ (పీసీవోడీ, అండాశయ వ్యాధి), మూడోది రుతుక్రమ సమస్యలు. రుతుక్రమం గతంలో 13, 14, 15 ఏళ్లకు మొదలయ్యేది. ప్రస్తుతం మారిన ఆహార అలవాట్లతో అంతకు ముందే వస్తోంది. రుతుక్రమం సమయంలో ఆందోళన చెందొద్దు. ఏదైనా ఇబ్బంది అనిపిస్తే వైద్యులను సంప్రదించాలి. అధిక రక్తస్రావం కారణంగా.. రక్తహీనత సమస్య పెరుగుతుంది. పీసీవోడీతో ముఖంపై మొటిమలు ఏర్పడటం, జుట్టు రాలిపోవడం, స్థూలకాయం సమస్యలు వస్తున్నాయి. గర్భిణులు కార్బొహైడ్రేట్స్ తక్కువగా ఉండి, ప్రొటీన్లు ఎక్కువగా ఉండే ఆహారం తీసుకోవాలి.

# కొండంత అక్రమం.. గోరంత స్వాధీనం!



కొత్తగూడెం:ఉన్నతాధికారుల పర్యవేక్షణ కొరవడటంతో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులు పక్కదారి పడుతున్నాయి. ఏడాది పాటు జరిగిన పనులకు సంబంధించి నిర్వహించే సామాజిక తనిఖీలు తూతూమంత్రంగా సాగుతున్నాయి. తనిఖీ బృందాలు రూ.లక్షల్లో అవినీతి జరిగిందని నివేదికలు రూపొందిస్తుంటే.. వాటిపై చర్యలు తీసుకోవాల్సిన అధికారులు.. అవినీతి సొమ్ము రికవరీలో తీవ్ర నిర్లక్ష్యం చూపుతూ అక్రమార్కులపై ఉదాసీనత ప్రదర్శిస్తున్నారు. సామాజిక తనిఖీలు చేపట్టడంలోనూ అవినీతిపరులకు పరోక్షంగా సహకరిస్తున్నారనే ఆరోపణలున్నాయి. కొండను తవ్వి ఎలుకను పట్టిన చందంగా.. సామాజిక తనిఖీల్లో వెలికితీసే అక్రమాల విలువ కంటే సమావేశాలు, క్షేత్రస్థాయి పర్యటనలకే ఎక్కువ ఖర్చవుతోందనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఏడాదిలో జరిగిన ఉపాధి పనులపై గ్రామాల వారీగా సమావేశాలు ఏర్పాటుచేసి అక్రమాలను వెలికితీస్తారు. ఒక్కో మండలంలో ఎంతమొత్తం పక్కదారి పట్టిందో తనిఖీ బృందాలు ప్రాథమిక నివేదిక రూపొందిస్తాయి. కొన్ని మండలాల్లో ప్రాథమికంగా రూ.లక్షల్లో అవినీతి జరిగిందని గుర్తించినా రికవరీ విషయానికి వచ్చే సరికి రూ.వేలల్లో ఉండటం గమనార్హం. ఉన్నతాధికారుల పునఃపరిశీలన పంచాయతీల్లో ఉపాధి, అటవీ, పంచాయతీరాజ్‌శాఖల్లో జరిగిన అవకతవకలకు సంబంధించి సిబ్బందికి రూ.1,39,000 జరిమానా విధించటంతో పాటు రూ.10,36,271 రికవరీ చేయాలని డీఆర్డీఓ శిరీష ఆదేశించారు. ఎక్కువగా డబుల్ జాబ్‌కార్డులు, బినామీ, విశ్రాంత ఉద్యోగుల పేర్లపై మస్టర్లు వేసి సొమ్ము కాజేసినట్లు గుర్తించారు. విలువ కంటే సమావేశాలు, క్షేత్రస్థాయి పర్యటనలకే ఎక్కువ ఖర్చవుతోందనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఏడాదిలో జరిగిన ఉపాధి పనులపై గ్రామాల వారీగా సమావేశాలు ఏర్పాటుచేసి అక్రమాలను వెలికితీస్తారు. ఉపాధి హామీ పథకంలో లేబర్ పేమెంట్స్, మెటీరియల్ పేమెంట్స్ అనే రెండు రకాల నిధులుంటాయి. మెటీరియల్(కట్టడాలు, నిర్మాణాలు) కొలతల ప్రకారం ఉంటాయి.

## ఆర్థిక సాయం అందజేత.

గుండాల, తెలంగాణ పత్రిక: గుండాల మండల పరిధిలోని మాసాన్ పల్లి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అనారోగ్యంతో బాధపడుతుండగా ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ సహకారంతో స్థానిక నాయకులు 5000/-రూ. లను ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మద్దుల బాల్ రెడ్డి, ఎలిపెద్ది వెంకట్ రెడ్డి, అట్ల రంజిత్ రెడ్డి, చంద్రగిరి యాదగిరి, మెండెగుజ్జుల నరేష్, సోమయ్య, నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పాలసీ హెూల్డర్ కి ఐదు లక్షల రూపాయలు చెక్కు అందజేత. స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ సౌజన్యంతో.



తెలంగాణ పత్రిక వలిగొండ మండలం. ఫిబ్రవరి 13.యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని గోకారం గ్రామానికి చెందిన,గుండు ఆంజనేయులు స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ సంస్థ లో, చెరుకు మహేష్ గౌడు ఏజెంట్ ద్వారా, పాలసీ తీసుకున్నారు..గుండు ఆంజనేయులుకు హెల్త్ ప్రాబ్లం వలన పెరాలసిస్ వచ్చింది ఆయన కుటుంబానికి భరోసాగా స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ కంపెనీ వారు 5 లక్షల రూపాయలు చెక్కును గుండు ఆంజనేయులు నివాసముంటున్న చౌటుప్పల్ కు వెళ్లి ఇన్సూరెన్స్ చెక్కును వనస్థలిపురం బ్రాంచ్ మేనే జర్ గంగిరెడ్డి సమక్షంలో బాధితునికి అందజేసినారు. గుండు ఆంజనేయులు మాట్లాడుతూ ఇన్సూరెన్స్ కంపెనీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపినారు.

## ప్రమాదవశాత్తు కాలుజారి యువకుడు మృతి



పోతంగల్ తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 13: ప్రమాదవశాత్తు వ్యవసాయ భూమిలో కాలుజారి యువకుడు మృతి చెందిన ఘటన మండలంలోని హెగ్డోలి గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సోన్ కాంబ్లే రమేష్ (35) ఉదయం ఇంటినుండి వ్యవసాయ భూమిలో మందు చల్లడానికి వెళ్లాడు. తిరిగీ రాకపోయే సరికి వ్యవసాయ భూమికి వెళ్లి చూడగా బురదలో కురుకపై అప్పటికే మృతీ చెంది ఉన్నాడు. మందు బస్తా ఎత్తుకొని వ్యవసాయ ఒడ్డుపై నడుచుకుంటూ వెళ్లగా ప్రమాదవశాత్తు కాలుజారి పడి మృతి చెందినట్లు మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సందీప్ తెలిపారు.

# కొనుగోలు కేంద్రాల్లో దళారుల రాజ్యం!

కరీంనగర్: కరీంనగర్ ఉమ్మడి జిల్లా రైతులు తమ ధాన్యం విక్రయించుకునేందుకు మునుపెన్నడూ లేని పరిస్థితిని ఎదుర్కొంటున్నారు. వానకాలం సీజన్‌లో ఇప్పటికీ పూర్తి స్థాయిలో కొనుగోళ్లు ప్రారంభించకపోవడంతో రైతులు దిక్కుతోచని పరిస్థితుల్లో పడగా, దీనిని ఆసరా చేసుకుంటున్న దళారులు ఏకంగా ప్రభుత్వం గుర్తించిన కొనుగోలు కేంద్రాల్లోనే అడ్డా వేస్తున్నారు. క్వింటాల్‌కు రూ.1,800నుంచి రూ.1,850 చెల్లించి కొనుగోలు చేస్తూ, మిల్లర్లకు విక్రయించుకుంటున్నారు. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధర లభించక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా అనేక కేంద్రాల్లో ఇవే పరిస్థితులు నెలకొన్నాయి. నిజానికి ఈ ఏడాది కేంద్ర ప్రభుత్వం కనీస మద్దతు ధర క్వింటాలు ఏ గ్రేడు ధాన్యానికి రూ.2,320, సాధారణ రకానికి రూ.2,300 ప్రకటించింది. దళారులు చెల్లించే ధరకు కనీస మద్దతు ధరకు ఒక్క క్వింటాలుపై రూ.500 వ్యత్యాసం కనిపిస్తోంది.